ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 325, పేజీలు : 10+4 వెల : 6.50


రెజ్లింగ్ సమాఖ్య కొత్త కమిటీ రద్దు 5లో

ఉగ్ర కాల్పుల్లో విశ్రాంత పోలీసు అధికారి మృతి

# ప్రణాళికబద్ధంగా ప్రజా సంక్షేమం



ఆదివారం సింహాద్రిపురంలో ఎంపిడిఒ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సిఎం వైఎస్ జగన్


## ప్రజల సంపూర్ణ సహకారంతోనే ప్రభుత్వ ఆశయాల అమలు

## పులివెందుల, సింహాద్రిపురం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సిఎం జగన్

## ప్రజల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న సిఎం

**పులివెందుల, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ప్రజల సంపూర్ణ సహకారంతోనే ప్రభుత్వ ఆశయాల ఆచరణకు సాధ్యమవుతోందని రాష్ట్ర వ్యాప్తంగా అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా అభివృద్ధిని చేస్తున్నామని ఒక ప్రణాళిక ప్రకారమే ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకువెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం ఇడుపులపాయలోని ఎస్టేట్‌లో పులివెందుల మండల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాలారోజుల తరువాత మీతో కలవడం, ఆత్మీయులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్నివర్గాల ప్రజల సమ్మతి, సహకారంతో ముందుకు తీసుకువెళ్తున్నానని, అందుకు ప్రజలందరు సహకరించడం సంతృప్తికరంగా ఉందన్నారు.

ఎక్కడా వివక్షతకు తావివ్వకుండా పరిపాలన పారదర్శకంగాచేస్తూ ప్రజావ్యవస్థ పటిష్టంగా సాగించడమే ప్రభుత్వ సిద్ధాంతంఅన్నారు. ప్రజల అవసరాలను తీర్చే పథకాలతో ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని రెట్టింపు చేసేలా భవిష్యత్తులో సుపరిపాలన కొనసాగిస్తామన్నారు. జిల్లా కలెక్టరు విజయరామ రాజు పులివెందుల మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి పిబిసి, సిబిఆర్ మైక్రో ఇరిగేషన్‌ల ద్వారా 14వేల ఎకరాలకు పైగా వ్యవసాయ ఉద్యాన పంటల సాగులోకి తీసుకురావడం జరిగిందని సిఎంకు వివరించారు. అనంతరం పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలో రూ.44.40కోట్లతో మంజూరైన అభివృద్ధి పనులలో రూ.31.08కోట్లతో పనులు పూర్తి చేశామని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. నాడు-నేడు, వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో రూ.135.49కోట్లు అభివృద్ధి పనులు మంజూరు కాగా, ఇప్పటికే రూ.58.85కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మిగిలిన పనులు కూడా వేగవంతంగా పురోగతిలో ఉన్నాయని, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిఎంకు క్లుప్తంగా వివరించారు. అనంతరం పులివెందుల రూరల్ మండలానికి చెందిన పలువురు నాయకులు పులివెందుల ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రాలు అందించారు. వీటిని పరిశీలించిన ముఖ్యమంత్రి ఈ పనుల ≫2



# కోవిడ్‌పై హై అలర్ట్

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం కావాలి

## మాస్క్‌లు, శానిటైజేషన్‌పై ప్రజలకు మార్గదర్శనం చేయాలి: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కోవిడ్ కొత్త వేరియంట్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య,ఆరోగ్యరంగంలో పాటు అన్ని విభాగాల అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.వైద్య,ఆరోగ్య సిబ్బంది అత్యంత బాధ్యతయుతంగా ప్రతి వ్యక్తిని పరిశీలించాలన్నారు.కోవిడ్‌కు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చినా, సమాచారం వచ్చినా ఆరోగ్య సిబ్బంది వెంటనే వైద్య సహాయక చర్యలు చేపట్టాలన్నారు.మాస్క్‌లు ధరించడం, శానిటేషన్ అంశాలపై మార్గదర్శనం చేయాలన్నారు. విధిగా ఈ అంశాల్లో పౌరులను బాధ్యత వ్యవహరించే ప్రయత్నం చేయాలన్నారు.గతంలో కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొన్నట్లే ఇప్పుడు వ్యవహరించాలన్నారు.ఆస్పత్రుల్లో ప్రత్యేక విభాగాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వైద్యసహాయక చర్యలకు అవసరమైన మందులు అందు బాటులో ఉండాలన్నారు. ఆక్సిజన్ నిల్వలు చూసుకో ≫2

# నాయకుడికి ప్రజల్లో విశ్వసనీయత ఉండాలి

## జగన్ సినిమా అయిపోయింది..

## పలువురు నేతలు టిడిపిలో చేరిక

## ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులా?: మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రాష్ట్రంలో రాజకీయ వలసలు ప్రారంభమయ్యాయి... ఇక జగన్ సినిమా అయిపోయింది ..' అంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు.. 3నెలల్లో ఇంటికి పోతూ, ఇపుడు విశాఖ పోతాను అని అంటున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో పెదకూరపాడు, తణుకు, అమలాపురం,గజపతి నగరం నియోజకవర్గాలకు సంబంధించి పలువురు నేతలు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు.. ఈ ందర్భంగా వారికి చంద్రబాబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అసంతరం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాకు అడ్డేలేకుండా పోయిందని విమర్శించారు. కృష్ణా నదికి అడ్డుగా కట్టవేసి ఇసుకను దోచేశారని అన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే రెండు జల్లాల్లో ఇసుక మాఫియాకు ≫2



ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు



# 'బిసిలకు విజయవాడ పార్లమెంటు సీటివ్వాలి'

**విజయవాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** విజయవాడ ఎంపి సీట్‌ను బిసిలకే ఇవ్వాలంటూ ఎపి బిసి సంఘం డిమాండ్ చేసింది. సంఘం నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన మైలవరంలో బిసి ఐక్యతార్యాలిలో సంఘ అధ్యక్షుడు డా ఎన్ మారేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బిసిలకే విజయవాడ ఎంపి సీటివ్వాలనే డిమాండ్‌తో ఎంపి సీట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐక్యతార్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. 16లక్షల మంది విజయవాడ జనాభాలో 8లక్షల మేర వున్న బిసిలకు 1952 నుండి జరిగిన 17 ఎన్నికల్లో ఇప్పటివరకు సీట్ కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు ఎస్సీ రిజర్వుడు కాగా మిగిలిన 5లో ఒక్క బిసికూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని జిల్లా ≫2

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

## రాష్ట్రంలో 70 ఆక్వాహబ్‌లు, 14వేల స్టోర్స్ ఏర్పాటు

## తద్వారా 40వేల మందికి ప్రత్యక్ష ఉపాధి

## రైతులకు అదనపు ఆదాయమే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేదిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను చేపట్టింది.ఆక్వారంగాల్లో రాష్ట్ర ఆర్థికంగా పరిపుష్టమయ్యే రీతిలో ఈ ప్రణాళిక సిద్ధమగుతుంది. ఆక్వారంగంపై సిఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులనుంచి కీలక సమాచారాన్ని తీసుకుంటూ,పలు మార్గదర్శకాలను జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలోనే వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడంతో పాటుగా, మంచి గిట్టుబాటు ధరలు అందేవిధంగా అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు తద్వారా రైతులకు అదనపు ఆదాయాలు లభించాలన్నారు. ఆక్వారంగానికి సాయం చేస్తుందన్నారు.బోర్లు కింద వరిని సాగుచేసే చోట చిరుధాన్యాలతో పాటుగా, ఇతర ప్రత్యామ్నాయ పంటలను వేసేందుకు ప్రోత్సహం ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో 8 ఫిషింగ్ హార్బర్లు, 5 ఫిష్ ల్యాండ్ సెంటర్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఫిషింగ్ హార్బర్లు, 1 ఫిష్ ల్యాండ్ సెంటర్‌లో పనులు ప్రారంభమయ్యాయన్న అధికారులు మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారంభించాలని సిఎం ఆదేశించారు.

వచ్చే ఏడాది జూన్-జూలై నాటికి నాలుగు హార్బర్లు ప్రారంభిస్తామన్నారు,రైతులకు పంటలకు మంచి ధర రప్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. రైతులకు ధరల విషయంలో ఎక్కడ నిరాశ జనక పరిస్థితులు ఉన్నా అధికారయంత్రాంగం కచ్చితంగా మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలు దూకుడుగా ఉండాలన్నారు.మనం మంచి ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను అందుబాటులో తెచ్చామన్నారు. ఈ వ్యవస్థకు దేశ వాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యతఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతులకు మంచి ధరలకు లభిస్తున్నాయన్నారు. బయట మార్కెట్లో డీలరు అమ్మే ధరల కన్నా తక్కువ రేట్లకే లభిస్తున్నాయన్నారు. రేట్లలో మోసం లేదన్నారు. క్వాలిటీలో మోసం ఉండదన్నారు. దేశంలో పరిస్థితులు ఎలా ≫2



# టిక్కెట్ ఉంటుందా! ఊడుతుందా?

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శాసనసభ్యుల నుంచి మంత్రులు వరకు హైటెన్షన్ కొనసాగుతుంది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు వస్తుందా? లేదా! అనే కలవరం ప్రతి ఒక్కరిలో ఉంది.అధికారి పార్టీ వచ్చే ఎన్నికల్లో అత్యధిక అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు సాధించే దిశలో అడుగులు వేస్తోంది. గత వారం,పది రోజులుగా సిఎం జగన్ ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఎలను పిలిపించి, వారికి టిక్కెట్టు ఇచ్చేది లేనిది స్పష్టం చేస్తున్నారు.కొందరిని ఎన్నికల నాటికి పనితీరు మార్చుకుని ముందుకు అడుగులు వేయాలని ఆదేశిస్తున్నారు.ఈ పరిణామానికి ముందే సిఎం జగన్ మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీల నియోజకవర్గాలను మార్పు చేసారు.పలువురు నియోజకవర్గాల ఇన్‌చార్జీలు,ఎంఎల్‌ఏ విషయంలో సిఎం ఇదే విధంగా నిర్ణయం తీసుకున్నారు.ఏకంగా 11 మందిలో ఆయన ఇంత సీరియస్ యాక్షన్‌ను తీసుకోవడంతో వైఎస్సార్సీనేతలను టికెట్ భయం వెంటాడుతోంది. ఆయా నియోజకవర్గాల నుంచి సిఎం జగన్ ఆయన పార్టీ అనుకూల సర్వేసంస్థలు, ఇంటిజెన్స్,కౌంటరు ఇంటిలిజెన్స్‌ల ద్వారా ప్రత్యేక బృందంతో సర్వేలు నిర్వహించి,ఆ నివేదికల ఆధారంగా స్పందిస్తున్నారన్నది సమాచారం.ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రజావ్యతిరేకత స్పష్టంగా గమనించిన సిఎం జగన్ పలువురికి టికెట్లు ఇవ్వకపోవచ్చని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ముగ్గురు మంత్రులను నియోజకవర్గాలు మార్చగా, మరికొందరిని వేరే నియోజకవర్గాలకు పంపుతారని కీలక సమాచారం. కొంతమందికి టిక్కెట్టు కూడా ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ప్రభుత్వ విధానాలు, పరిపాలనా అమలుకు రాష్ట్ర మంత్రివర్గమే బాధ్యత తీసుకుంటుంది. 2019లో వైసీపీ తరపున 151 మంది శాసనసభ్యులు గెలిచారు. రెండు దఫాలుగా కేబినెట్ కూర్పు జరిగింది.

## వైఎస్సార్సీ ప్రజాప్రతినిధుల్లో హైటెన్షన్

## 5 నుంచి 11 మందికే సీట్లలో మార్పులు!

తొలి దఫా మంత్రి వర్గంలోని వారిలో కొందరు మాజీలయ్యారు. మాజీలూ, ప్రస్తుత మంత్రుల్లో కొందరికి టికెట్ ఇవ్వకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది, మరికొందరిని ఇతర నియోజకవర్గాలకు పంపుతారని తెలుస్తోంది.

ఇప్పటికే మంత్రులు మేరుగ నాగర్జున, విడుదల రజని, అదిమూలపు సురేశ్‌లకు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలను మార్చేశారు. అలాగే మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గుమ్మనూరు జయరాం, ఉషశ్రీచరణ్, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్, అంబటి రాంబాబు,రోజా, తానేటి వనిత స్థానాలనూ మార్చే యోచనలో ఉన్నారని వైసీపీ ముఖ్యనేతలు చెబుతున్నారు. మాజీ మంత్రులు పలువురిని పక్కకు పెట్టే ప్రయత్నం జరుగుతున్నట్టు సమాచారం.ఇదే సందర్భంలో ఆయన 35 నుంచి 52 మంది వరకు ఎంఎల్ఎలకు స్థానం కల్పించడం,టిక్కెట్టు నిలిపివేయడం జరుగుతుందని ఇప్పటికే విపక్షాలు ప్రచారం ప్రారంభించాయి.అయితే సీఎం జగన్ మాత్రం 5 నుంచి 11 మందికి మాత్రమే వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వరంటున్నారు.వారికి మరో ప్రత్యామ్నయం చూపిస్తారంటున్నారు.



ఆదివారం వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మేలుకొలుపు మాసపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

# వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

## - మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

## రూ.5 లక్షల వరకు నష్టపోయిన వస్తువు మీద చేసే ఫిర్యాదులు ఉచితం

## పాఠశాలలు, కళాశాలల్లో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు

## ఫిర్యాదుల కోసం1967 టోల్ ఫ్రీ నంబర్

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం 2023 (ఇతివృత్తం:- ఈ-కామర్స్ మరియు డిజిటల్ వరనతక శకంలో వినియోగదారుల రక్షణ) సందర్భంగా ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు కల్పిస్తున్న హక్కులు రక్షణ గురించి శాఖలు, సంఘాల ద్వారా అందిస్తున్న సేవల గూర్చి వివరించారు. ప్రతి ఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడేనని, నాణ్యమైన సరైన పరిమాణంలో సరసమైన ధరలకు వస్తువులు పొందే హక్కు వినియోగ దారునికి ఉందన్నారు. వినియోగదా ≫2

వేదికపైనే గుండెపోటుతో కుప్పకూలిన ఐఐటి ప్రొఫెసర్ 5లో

దేశంలో కరోనా తాజా కేసులు-656 మరొకరు మృతి

# నైపుణ్యంతోనే కలల కొలువులు

## ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్ రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకి కావాల్సింది నిరుద్యోగ భృతికాదు వారి అర్హత తగ్గ ఉద్యోగం కావాలనే విషయాన్ని గట్టిగా నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ దిశగా వారికి ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాను భాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో నైపుణ్య శిక్షణలో ఎన్నో సవాళ్ళ, ఆటంకాలు వచ్చినప్పటికి వాటన్నింటిని ఎదుర్కొని ఉన్నతాధికారుల సహకారంతో డిపార్డుమెంట్‌ని ప్రథమ స్థానంలో నిలిపాము. ఈ నేపథ్యంలోనే ఇటీవల విశాఖలో శిక్షణ పొంది బహుళ జాతీయకంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించి మా డిపార్ట్‌మెంట్ ద్వారా శిక్షణతో ఉద్యోగాలు ఎలా పొందారో ఎఎ మల్టీ నేషనల్ కంపెనీల్లో స్థిరపడ్డారో వారి మాటల్లో తీసుకున్నామని వివరించారు.వాస్తవానికి స్కిల్ అనేది ఒక వ్యక్తిలో దాగిఉన్న టాలెంట్ బయటికి వస్తే తప్ప తాన ప్రావీణ్యం మనకు ఎవరికి తెలియదు. అలాంటి ప్రక్రియకు మెరుగులు దిద్ది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై దృష్టి పెట్టి లక్షల మంది ఉద్యోగాలు పొందేలా చేయాలని మాకు చెప్పేవారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ ≫6



ఆదివారం సింహాద్రిపురంలో పోలీసు స్టేషన్ ప్రారంభించిన అనంతరం అధికారులతో సిఎం జగన్

# ప్రణాళికబద్ధంగా ప్రజా సంక్షేమం

≫ న్నింటినీ కూడా త్వరితగతిన ప్రణాళికలలో చేర్చుతామని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో మండలంలోని సమస్యలన్నీ పరిష్కారమైనందుకు సంతోషంగా ఉందని ప్రజాప్రతినిధులు సిఎంకు తెలిపారు. అలాగే నల్లపురెడ్డిపల్లెకు చెందిన వైఎస్సార్సీ నాయకుడు బలరామిరెడ్డి మాట్లాడుతూ సిబిఆర్-యర్రబల్లె నూతన పైపులైను పరిధిలో మోట్నూతలపల్లె స్టోరేజి పాయింట్‌ను ఏర్పాటు చేస్తే కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. అలాగే గవేశ్వరస్వామి ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సిఎంను కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు. పులివెందుల మండలం పచ్చదనంతో కళకళలాడుతోందంటే ప్రభుత్వం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్లనే సాధ్యమైందని, అందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నా వాటిని పూర్తి వివరాలతో అందజేస్తే సంబంధిత అధికారులతో త్వరితగతిన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని ప్రజలకు సిఎం హామీఇచ్చారు. అనంతరం వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ సమాధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా సిఎం మధ్యాహ్నం సింహాద్రిపురం చేరుకున్నారు. సింహాద్రిపురంలో స్థానిక నాయకులు సిఎంకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను విన్నారు. సింహాద్రిపురం మండల కేంద్రంలో రూ.11.60కోట్ల నిధులతో నూతనంగా సుందరీకరణ చేసిన ఫోర్‌లైన్ సిసిరోడ్డు, బిటిరోడ్లను, కూడలిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం 1.50 ఎకరాలలో రూ.5.50కోట్లతో సుందరంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ మెమోరియల్ పార్కును ప్రారంభించారు. రూ.3.19కోట్ల పాడా నిధులతో నిర్మించిన నూతన తహసీల్దారు కార్యాలయాన్ని, రూ.2కోట్ల నిధులతో నిర్మించిన నూతన పోలీసుస్టేషన్‌ను, రూ.3.16కోట్ల నిధులతో నిర్మించిన నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కాలినడకన వెళ్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. సీఎం కాలినడకన వెళ్లే సమయంలో దారిపొడవునా నమస్కరిస్తున్న ప్రజలకు సిఎం జగన్ అభివాదం చేస్తూ, తెలిసిన వారిని ముందుకు పిలిపించుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పోలీసుస్టేషన్ నందు విజిటర్స్ రిజిష్టరులో సిఎం సంతకం చేశారు. ప్రారంభించిన సంబంధిత కార్యాలయాల అధికారులతో సిఎం జగన్‌మోహన్ రెడ్డి మాటామంతి కలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టరు విజయరామరాజు, జేసీ గణేష్‌కుమార్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశం, సింహాద్రిపురం వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దారు మహబూబ్‌బాషా, ఎంపీడీవో క్రిష్ణమూర్తి, పోలీసు అధికారులు, స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సోమవారం క్రిస్‌మస్ పండుగ సందర్భంగా పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనున్నారు.

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

≫ ఉన్నప్పటికి రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుం టున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఆర్డర్లుప్లేస్ చేయగానే వాటిని అందించేందుకు వీలుగా కీలక చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వ్యవసాయ తరుణాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. దీంట్లో భాగంగానే పోటాష్‌ను కుడా తెప్పించుకున్నామన్నారు. ఆర్బీకెలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. వారికి ఈ కేంద్రాల ద్వారా ఎమ్మార్పీ ధరలకే నాణ్యమైన సీడ్, ఫీడ్, ఎరువులు రైతులకు అందుబాటులోకి రావడం వారికి ఇష్టం లేనట్లు కన్పిస్తోందన్నారు.

అధిక ధరల్లో రైతులు చిక్కుకోవాలని, ఎరువులు, పురుగుమందులు, విత్తనాల కోసం వారు అప్పులు చేసి వడ్డీలు చెల్లించే పరిస్థితులే కొనసాగాలన్నదే వారి ఉద్దేశంగా కన్పిస్తోందన్నారు. ఇటువంటి కుట్ర శక్తులు విస్తుపోయే విధంగా, వాటికి అడ్డకట్టవేస్తూ రైతుభరోసా కేంద్రాలను తీసుకుని రావడం జరిగిందన్నారు. వాటి ద్వారా రైతుల ముంగిటకే సేవలు అందించడం వారికి నచ్చడం లేదన్నారు. వరి అధికంగా సాగవుతున్న ప్రాంతాల్లో కమ్యూనిటి హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. బోర్ల కింద వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటలను ప్రోత్సహించే దిశలో చిరుధాన్యాలు (మిల్లెట్స్) సాగును ప్రోత్స హించాలన్నారు. ఇందు కోసం అవసరమైతే రాయితీలు ఇవ్వాలన్నారు. ఇటువంటి చోట్ల ప్రాసెసింగ్ ప్లాంట్లు కుడా పెట్టాలన్నారు. తద్వారా రైతులకు అండగా నిలబడతామన్నారు.

33 చోట్ల సీడ్ కమ్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. త్వరలో 20 యూనిట్లు అందుబాటులోకి వస్తా యని అధికారులు సిఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు. మిగిలిన 13 యూనిట్లు మరో మూడు నెలల కాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు, వచ్చే ఖరీఫ్ తరుణానికి అనుకున్నట్లు మొత్తం మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నాం. మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మకచర్యలు, డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ప్లాట్ పామ్స్, గిడ్డంగులు, రైతు భరోసా కేంద్రాలు, అనుబంధ సేద్యపు వసతులు, జగనన్న పాలవెల్లువ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వారంగం ఫిషింగ్ హార్బర్లపైన ఆయన అధికారులనుంచి ఈ సమావేశంలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు లభించే విధంగా కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపైన విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు, అమూల్ అనేది ప్రైవేటు సంస్థ కాదన్నారు. అది పెద్ద సహకార ఉద్యమం అన్నారు, పాలు పోసే రైతులే ఈ సంస్థకు యాజమానులు రైతులేనన్నారు. లాభాలన్ని తిరిగి రైతులకే అందుతాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న సందర్భంలో సహకార రంగంలో వున్న డెయిరీలను స్వప్రయోజనాలకు మళ్లీంచారని వివరించారు. డెయిరీలను ప్రైవేటు సంస్థలుగా మార్చుకున్నారన్నారు. గత ప్రభుత్వహాయంలో. సహకార రంగాన్ని వారు వ్యవస్థీకృతంగా ధ్వంసం చేసారన్నారు. గత ప్రభుత్వం హెరిటేజ్‌కు మేలు చేయడానికి ఏ సహకార సంస్థను సరిగ్గా నడవనీయని పరిస్థితులను సృష్టించారన్నారు.

రాష్ట్రంలో అమూల్ ప్రవేశించిన తరువాత పరిస్థితుల్లో అనుహ్యంగా మార్పులు వచ్చాయన్నారు. అమూల్ వ్యవసాయరంగానికి అనుబంధంగా పాడిపరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.. ఆరోగ్యవంతమైన పశుసంపదను మనం వృద్ధి సుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వాల్యాబ్స్ మీద బాగా ప్రచారం చేయాలి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి, సీడ్, ఫీడ్ విషయంలో ఎక్కడా కల్తీ లేకుండా ఉండాలి. ఆక్వా రంగానికి సంబంధించి క్వాలిటీ చెకింగ్స్ ఎలా చేయించుకోవాలన్న దానిపై అందరికీ సమాచారం తెలియాలి.

# కోవిడ్‌పై హై అలర్ట్

≫ వాలన్నారు. ప్రతి అంశంపై తీవ్రంగా స్పందించాలన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ వచ్చిందన్న సమాచారంపై ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కడప పర్యటనలో ఉన్నప్పటికి సిఎం జగన్ వర్చువల్‌గా వైద్య, ఆరోగ్య అధికార యంత్రాంగంతో సమీక్షను నిర్వహించి, పలు ఆదేశాలు ఇచ్చారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని, సీఎస్ జవహర్‌రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు ఇతర అధికారులు హాజరయ్యారు,.

**ప్రజలకు సిఎం జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సమాధానం, కరుణతత్వాలను ప్రభు క్రీస్తు ప్రభోధించారన్నారు. ఆ మేరకు ప్రజలందరు కలసి, మెలసి ఉండాలన్నారు. సంఘీభావంతో ప్రజలంతా ముందుకు నడవాలన్నారు.

పరుల కోసం పాటు పడటంలో గొప్ప తనం క్రీస్తు చెప్పారన్నారు. సర్వమానవావళి కోసం ఆయన శిలువపై తన ప్రాణాలను బలిదానం చేసారు. ప్రతి ఒక్కరు సంతోషంతో ఉండాలన్న క్రీస్తు ఉద్భోదలు అందరికి మార్గదర్శనీయం కావాల న్నారు. ప్రతి ఒక్కరు క్షమించడం అనే గొప్ప గుణాన్ని కలిగి ఉండాలన్నారు.



తందై పెరియార్ వర్ధంతి సందర్భంగా ఆదివారం చెన్నైలో ఆయన చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు

# పరిరక్షణే లక్ష్యం

≫ రులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్టపోకుండా ముందస్తుగా జాగ్రతనత పడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులకు తమ హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. 6,000 పాఠశాలలు, 500 ఇంటర్మీడియట్ కళాశాలలు, 175 డిగ్రీ కాలేజీల్లో వినియోదారుల క్లబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులు కొన్న ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించాలని, మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితలు కావొద్దని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు, పొందిన సేవలకు తప్పనిసరి బిల్లులు పొందాలని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సూచించారు. డిజిటల్ యుగంలో వినియోగదార్ల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సవరణలతో వినియోగదారుల పరిరక్షణ కోసం 2019 తీసుకొచ్చిందన్నారు. వినియోదారులు ఏదైనా వస్తువును ఏ ప్రాంతంలో కోనుగోలు చేసినా స్థానిక జిల్లా కమిషన్‌లోనే ఫిర్యాదు చేసుకునే వెసులుబాటుతో పాటు విచారణ కోసం నేరుగా వినియోదారుల కమిషన్‌లకు రాలేని ఫిర్యాదుదారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలో పాల్గొనే సౌలభ్యాన్ని కల్పించేలా చట్ట సవరణ చేశామన్నారు. వస్తువు నాణ్యతలో, పరిమాణంలో తేడాలుంటే ఇంటి నుండే ఆన్ లైన్ ద్వారా కేసు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు. తద్వారా వినియోగదారులకు దూరాభార ప్రయాణాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. కాలం వృధా కాదని తెలిపారు. డిజిటల్ యుగంలో చాలా మోసాలు జరుగుతున్నా యని మంత్రి చెబుతూ పెట్రోల్ బంక్‌లు, మాల్స్, వేబ్రిడ్జి, ఎరువుల షాపులు, స్వీట్ షాపులు, బంగారం కొట్లు, గ్యాస్ గోడౌన్‌లు తదితర వాటిల్లో జరుగుతున్న మోసాలు తమ దృష్టికి వచ్చాయన్నారు.

వెంటనే వాటిపై నిఘా ఉంచి అక్రమాలను వెలికితీసి 4 కోట్ల 52 లక్షల జరిమానా విధించి సంబంధిత బాధితులకు అందజేశామన్నారు. పలు సంస్థలు, వ్యక్తులపై రాజీలేకుండా కేసులు నమోదు చేశామన్నారు. ఫోన్‌లకు వచ్చే ఓటీపీని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పిన మంత్రి ఓటిపి చోరీ చేసే ముఠాపై నిఘాపెట్టామన్నారు.

ఇప్పటికే చాలా కేసుల్లో పులవురిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా తణుకులో పదకొండున్నర కేజీల బంగారం చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ మహారాష్ట్రకు చెందిన ఓ గ్యాంగ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సినీ ఫక్కీలో చాకచక్యంగా పట్టుకొని రికవరీ చేసిన విధానాన్ని వివరించారు. రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖను బలోపేతం చేశామని మంత్రి తెలిపారు.

# పార్లమెంటు సీటివ్వాలి'

≫ ల్లోనూ జిల్లానొక యూనిట్‌గా తీసుకుంటూ కనీసం రెండు అసెంబ్లీ టికెట్లు బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ నుండి రాజ్యసభతో పాటు మంత్రివర్గం, నామినేటెడ్ పదవులన్నింటిలోనూ బిసిలకు 65శాతం వాటా కేటాయించి బిసిల ఆత్మగౌరవాన్ని గౌరవించిన వ్యక్తి ప్రస్తుత ఏపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విజయవాడ ఎంపి స్థానానికి వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్‌లతో పాటు అన్ని పార్టీలు బిసిలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేరీతిలో కులగణన ప్రకారం బిసిల జనాభా దామాషా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర మహిళాధ్యక్షురాలు వేముల బేబీ రాణి, ఉపాధ్యక్షులు ఈతాకులు జగదీష్‌లతో పాటు రాజులపాటి కళ్యాణి, రామాంజనేయులు, దేరంగుల నాని, వేములకొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి తె.5.47, రోహిణి రా.9.39,
వ.మ.1.32-3.09, 2), రా.3.24-5.03,
దు.మ.12.29-1.14, 2) మ.2.42-3.27
శుభసమయం ఉ.9.30-9.50, మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** తనశాంతమే తనకు రక్షయన్న నానుడిని పాటించండి. ముందుచూపుతో మెలుగుతారు.

**వృషభం :** పట్టుదల, ఓర్పుతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అరుదైన అహ్వానాలను అందు కుంటారు.

**మిథునం :** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** పారిశ్రామిక, రాజకీయ వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**సింహం :** గృహం కొనుగోలు అంశాలు సానుకూల పడతాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య :** సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

**తుల :** వృత్తి, ఉద్యోగాల పరంగా సంతృప్తికరమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. స్వల్ప ధనలాభం.

**వృశ్చికం :** ప్రతి విషయాన్నీ భూతద్దంలో చూస్తారు. ఇందువలన మానసిక అసంతృప్తి ఏర్పడుతుంది.

**ధనుస్సు :** వ్యాపార పురోగతికిగాను నూతనమైన ప్రణాళికలను అవలంబిస్తారు. విజయం సాధిస్తారు

**మకరం :** ఉపయుక్తంలేని అదనపు బాధ్యతలను నిర్వహించవలసి వస్తుంది. దైవదర్శం చేసుకుంటారు

**కుంభం :** ఆర్థిక వనరులను పెంపొందించుకునే విషయం పైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తారు.

**మీనం :** క్రయవిక్రయాలలో స్వల్పమైన లాభాలను అందుకుంటారు. వస్తు కొనుగోలు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశ్వసనీయత ఉండాలి

≫ నేతృత్వం వహిస్తున్నారన్నారు. ఇసుక దోపిడీపై ప్రశ్నిస్తున్న వారిపై అట్రాసిటీ కేసులు పెడుతున్నారని, పిడి యాక్టు పెట్టి జైలులో పెట్టారన్నారు. ఇసుక దోపిడీపై ఎవరూ ప్రశ్నించకుండా కేసులు పెట్టారని దుయ్యబట్టారు. ఇలాంటి సిఎం మనకు అవసరమా? అని అడుగుతున్నానని అన్నారు.. రాష్ట్రంలో రాజకీయ వలసలు ప్రారంభం అయ్యాయని, జగన్‌ను ఇంటికి పంపాలని జనం చూస్తున్నారని చెప్పారు.. తన సినిమా అయిపోయిందని జగన్‌కు అర్థం అయ్యిందన్నారు. జగన్‌కు తన సంగతి తెలిసిపోయిందని, అందుకే 92 మంది ఎమ్మెల్యేలను మారుస్తున్నారట అని అన్నారు. ఎమ్మెల్యేలనుకాదు.. జగన్నే మార్చాలన్నారు. రాష్ట్రంలోఒక్కవర్గం కూడ సంతోషంగా లేరని, అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆక్వా రైతులు కూడ పూర్తిగా దెబ్బతిన్నారని చెప్పారు. హార్టికల్చర్ రైతులు నాశం అయ్యారని అన్నారు. ఒక వ్యక్తి విధానాల వల్ల వ్యవస్థలు నాశనం అయితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు.

ఈ ఐదేళ్లలో ఇదే జరిగిందని పేర్కొన్నారు. తాను ఈమూడు రోజులు రెండుయాగాలు చేశానని, రాష్ట్ర ప్రజల కోసం ఈ యాగం చేశానని చంద్రబాబు తెలిపారు.. సుదర్శన నారసింహ యాగం, చండీ యాగం చేశానని తెలిపారు. తనకు పదవులు కొత్త కాదని, నా రికార్డు ఎవరూ బద్దలు కట్టలేరన్నారు.. నా ఆలోచన అంతా తెలుగు ప్రజల గురించే అని చెప్పారు. నేడు రాష్ట్రంలో జరిగే పరిణామాలను చూస్తే బాధ కలుగుతోందని అన్నారు.. ఆవేదన కలుగుతోందని తెలిపారు.. ఒక్క ఛాన్స్ సాకుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , ప్రజల్లో నిస్సహాయతలో ఉన్నారని తెలిపారు.. మన రాత తిరిగిరాసే శక్తి మనచేతుల్లోనే ఉందన్నారు. ఒక రైతు, ఒక ఆటోడ్రైవర్, ఒక నిరుద్యోగిని అడుగుతున్నానని, ఒక్కసారికి అయినా ఈ ప్రభుత్వంలో లాభం కలిగిందా? అని ప్రశ్నించారు. తుఫాన్ వంటి విపత్తులు వచ్చినపుడు ప్రభుత్వ సాయంతో కష్టం తగ్గించవచ్చని, కానీ మొన్న తుఫాన్ వస్తే ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. పంట కాలువల నిర్వహణ కూడ చేపట్టలేదన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. ఏటా జగన్ జాబ్ క్యాలెండర్ అన్నారని, ఇచ్చారా? అని ప్రశ్నించారు.. ఒక్కపరిశ్రమ తెచ్చారా? అన్నారు. తాను పత్రికల్లో చదివానని, గాదిరాజు ప్యాలెస్‌పై జగనన్నరెడ్డి కన్నుపడిందన్నారు. దీంతో ఆ ఇల్లు కావాలని ఆయనపై ఒత్తిడి తెచ్చారన్నారు. ఇంటి యజమాని ఇల్లు ఇవ్వటానికి నిరాకరించారని, దీంతో ఆయన ఆస్తి 22 ఏలో ఉందని అధికారులు నోటీసులు ఇచ్చారన్నారు.. 1994లో ఆ స్థలం కొనుగోలు చేసిన యజమాని అక్కడ ప్యాలెస్ కట్టుకున్నారని, ఇపుడు అది 22ఏలో ఉందని నోటీసు ఇచ్చారన్నారు.. విషయం మీడియాలో రావటంతో ఇపుడు ఆయన్ని బెదిరించి తనను ఎవరూ ఇబ్బంది పెట్టలేదని చెప్పించారని అన్నారు. గుంటూరు శంకర్ విలాస్ యజమాని రంగనాయకమ్మనుకూడ ఇలాగే బెదిరించారని, ప్రభుత్వంపై ఆమె ఒక పోస్ట్ పెట్టిందని, వ్యాపారం దెబ్బతీశారని, వేధించారని అన్నారు. దీంతో ఆమె రాష్ట్రం వదిలి వెళ్లిపోయిందన్నారు.

నాయకుడు అనే వ్యక్తికి విశ్వసనీయత ఉండాలని, మద్యపాన నిషేధం చేయకపోతే ఓటు అడగను అన్న వ్యక్తి.. ఇపుడు మద్యంపై అప్పుతెచ్చారన్నారు. ఇదీ అయన విశ్వసనీయత అని పేర్కొన్నారు. మొన్న జగన్ బర్త్‌డే జరిగిందని, నేను ఒక ట్వీట్ పెట్టి శుభాకాంక్షలు తెలిపానని వెల్లడించారు. తాను వ్యక్తులపై యుద్ధం చేయను అని, సిద్ధాంతాల కోసం పోరాటం చేస్తానని అన్నారు. జగన్ పుట్టినరోజు ఘనంగా చేసుకుంటే తప్పులేదు.. కానీ ఆయన పుట్టినరోజు కోసం ఏకంగా 100 కోట్లు పెట్టి ఆయన పత్రికకు ప్రకటనలు ఇప్పించుకున్నారన్నారు.. ప్రభుత్వ శాఖలతో ప్రకటనలు ఇప్పించటం ఏంటో అర్థంకావటం లేదన్నారు. నేను అద్దెఇంట్లో ఉంటే దానిపైనా అనేక దాడులు చేశారన్నారు.. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలు కడియాల సూర్యనారాయణ (తణుకు), అరిమిల్లి రాధాకృష్ణ, అమలాపురం ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు, గజపతినగరం టిడిపి ఇన్‌చార్జి కొండపల్లి అప్పలనాయుడు, కొండపల్లి కొండలరావు (గజపతినగరం), కొమ్మాలపాటి శ్రీధర్, ఎంవివిఎస్ వరప్రసాద్ (పెదకూరపాడు) తదితరులు ప్రసంగించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:24/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 354183
2nd Prize Rs.7000/- 24433
3rd Prize Rs.3500/-
04167 08499 22216 43606 51303
66446 68602 72394 88197 88642
4th Prize Rs.200/-
0205 1679 2361 3483 4294 5195 6569
7178 9661 9769
5th Prize Rs.100/-
0442 2332 3714 4608 6019 7147 7597
8052 8246 9187
6th Prize Rs.50/-
0087 1495 2464 4373 6261 8018 9194
0270 1604 2779 4575 6343 8061 9197
0394 1646 2923 4613 6590 8083 9268
0462 1676 2925 4615 6934 8110 9273
0612 1774 3121 4711 6960 8141 9410
0621 1816 3147 4785 7101 8190 9453
0706 1913 3802 4965 7300 8382 9504
0849 1951 3811 5030 7302 8469 9512
0931 2195 3864 5052 7404 8524 9540
0963 2313 3956 5526 7459 8548 9977
1009 2382 3979 5578 7503 8575
1019 2409 4106 5673 7724 8777
1159 2411 4110 5797 7743 8886
1344 2416 4194 5807 7782 9115
1450 2440 4262 6075 7865 9170

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 739302
2nd Prize Rs.7000/- 59772
3rd Prize Rs.3500/-
01191 17548 46613 55161 65746
76086 81340 83044 86624 87885
4th Prize Rs.200/-
3726 4614 4851 4998 5751 5816 5971
7104 7181 7640
5th Prize Rs.100/-
1929 3180 3184 3976 4346 6583 7645
8571 9421 9967
6th Prize Rs.50/-
0251 2177 3267 4950 6067 7457 9178
0259 2284 3618 4974 6181 7507 9329
0327 2377 3634 4999 6222 7527 9372
0412 2460 3709 5031 6238 7627 9413
0452 2543 3939 5106 6358 7928 9422
0787 2556 3982 5126 6591 8005 9475
0903 2579 4286 5160 6751 8394 9621
1129 2702 4502 5488 6885 8572 9630
1283 2801 4543 5626 6929 8635 9713
1446 2859 4582 5639 6938 8671 9839
1708 2894 4627 5652 6947 8766
1734 2960 4780 5716 7068 8928
1890 2975 4785 5800 7298 8965
2020 3090 4860 6004 7377 9012
2087 3109 4905 6043 7452 9025

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:24/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 281564
2nd Prize Rs.7000/- 19322
3rd Prize Rs.3500/-
03980 07250 08647 25074 27017
32030 37916 44269 74372 95974
4th Prize Rs.200/-
1294 3061 3141 3525 4075 4396 4817
5533 7140 8043
5th Prize Rs.100/-
1176 1533 4407 5449 6592 6595 6704
7291 7971 8320
6th Prize Rs.50/-
0034 1919 3342 5178 6027 7294 8343
0081 1937 3418 5221 6076 7343 8696
0148 2012 3526 5382 6175 7413 8807
0151 2227 3656 5429 6255 7657 9114
0194 2663 3672 5608 6306 7766 9184
0198 2671 3871 5726 6371 7769 9264
0456 2690 3906 5779 6383 7865 9398
0698 2790 3954 5785 6480 7877 9452
0868 2832 3957 5813 6659 7947 9670
0875 2943 4070 5844 6674 8006 9860
0940 2965 4126 5849 7078 8040
1151 2970 4616 5855 7122 8041
1642 3003 4811 5906 7160 8099
1649 3305 4868 6009 7187 8106
1834 3313 5081 6016 7271 8188

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 447491
2nd Prize Rs.7000/- 84576
3rd Prize Rs.3500/-
05379 12648 32583 36445 37242
42706 44060 45073 48109 78582
4th Prize Rs.200/-
2490 2903 3994 5197 5970 6786 7510
8796 9022 9582
5th Prize Rs.100/-
0364 2581 4007 5014 5485 7072 7886
8160 9206 9439
6th Prize Rs.50/-
0070 1248 2969 4413 6358 7615 9091
0215 1249 3060 4434 6379 7699 9146
0435 1612 3144 4535 6499 7754 9284
0449 1791 3223 4692 6537 8005 9438
0456 1942 3239 4735 6604 8279 9475
0604 2121 3277 4865 6735 8322 9574
0886 2264 3527 5103 6929 8421 9670
0898 2386 3597 5148 7064 8467 9692
0904 2426 3631 5311 7100 8531 9807
0934 2475 3755 5429 7210 8592 9968
1021 2663 3961 5700 7275 8690
1118 2722 4022 5843 7420 8747
1200 2771 4088 5943 7468 8793
1231 2818 4280 6146 7553 8814
1239 2922 4284 6266 7560 9067

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:24/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 112324
2nd Prize Rs.7000/- 40560
3rd Prize Rs.3500/-
22247 22918 23519 27406 32717
40464 41648 43430 48744 56614
4th Prize Rs.200/-
2075 3226 3325 3928 4437 5242 5737
5956 7198 8447
5th Prize Rs.100/-
0006 1042 2190 3597 4799 6835 7219
7616 9262 9750
6th Prize Rs.50/-
0021 1046 2653 4228 5856 7439 8952
0123 1047 2672 4586 5987 7483 9201
0169 1076 2675 4635 6262 7484 9216
0290 1206 2889 5177 6281 7641 9391
0357 1560 3341 5244 6324 7767 9626
0392 1561 3532 5271 6438 7994 9738
0530 1571 3591 5365 6469 8163 9784
0573 1795 3805 5467 6807 8212 9893
0700 1872 3806 5509 6861 8275 9937
0745 1968 3811 5571 6918 8415 9947
0778 2074 3820 5652 7088 8623
0785 2259 3977 5673 7175 8684
0938 2352 4096 5679 7309 8802
0981 2468 4212 5759 7379 8805
1012 2637 4225 5825 7399 8831

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 262318
2nd Prize Rs.7000/- 79737
3rd Prize Rs.3500/-
11742 37364 39647 58267 60440
60558 63660 73870 80364 88314
4th Prize Rs.200/-
0291 0844 3226 4684 4718 6353 7017
8290 9231 9253
5th Prize Rs.100/-
0413 0735 3393 4189 6266 7588 7921
7978 8228 9757
6th Prize Rs.50/-
0042 2257 3211 4933 6198 7446 9226
0593 2259 3342 4934 6254 7643 9262
0672 2314 3370 5108 6310 7713 9311
0778 2440 3422 5132 6503 7891 9380
0873 2448 3478 5149 6576 7906 9532
0987 2496 3549 5169 6664 7936 9580
1040 2550 3616 5349 6697 8118 9603
1091 2583 3820 5360 6721 8127 9818
1496 2598 3895 5627 6857 8139 9821
1582 2599 4392 5885 7152 8259 9936
1618 2638 4617 6030 7179 8316
1730 2776 4644 6057 7201 8701
1731 2927 4665 6085 7202 8767
1855 3061 4672 6086 7376 8777
2186 3080 4689 6133 7392 9208

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:24/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 621299
2nd Prize Rs.7000/- 05648
3rd Prize Rs.3500/-
10387 10761 15668 23673 42743
45845 51848 58038 65421 91279
4th Prize Rs.200/-
0816 1674 1769 2763 3060 3445 3878
7383 7717 9600
5th Prize Rs.100/-
0123 0404 1772 3095 3741 5609 7330
8184 9671 9929
6th Prize Rs.50/-
0041 1510 3052 4736 6640 8034 8911
0242 1558 3289 4870 6737 8239 9005
0302 1584 3325 5011 6809 8253 9034
0527 1778 3414 5060 6823 8260 9057
0646 1859 3517 5066 7065 8281 9104
0693 1935 3791 5213 7139 8309 9184
0802 2000 3796 5368 7361 8401 9468
1000 2049 3821 5545 7367 8438 9561
1023 2191 3841 5625 7458 8484 9845
1051 2487 3934 5691 7503 8499 9856
1147 2718 4023 5717 7527 8547
1232 2807 4041 6186 7846 8626
1415 2826 4178 6412 7915 8728
1441 2838 4410 6536 7973 8824
1488 2855 4462 6589 8008 8891

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 816714
2nd Prize Rs.7000/- 69140
3rd Prize Rs.3500/-
00098 00335 08360 13256 36572
40177 44434 51511 52326 96790
4th Prize Rs.200/-
0977 2066 3702 4478 4734 5016 5708
6943 7011 9478
5th Prize Rs.100/-
0033 1195 4021 5204 5457 6417 6502
6831 6864 7614
6th Prize Rs.50/-
0028 1512 3039 4872 6075 7916 9232
0035 1515 3047 4954 6203 7920 9239
0125 1966 3187 4987 6462 8112 9284
0224 2024 3233 5085 6597 8168 9386
0234 2028 3313 5103 7184 8170 9455
0285 2213 3315 5250 7233 8302 9577
0400 2251 3692 5254 7286 8350 9644
0501 2252 3952 5262 7510 8384 9683
0514 2280 4318 5308 7673 8438 9719
0792 2359 4373 5398 7704 8478 9722
0821 2526 4466 5475 7729 8750
1019 2581 4627 5577 7761 8907
1205 2730 4628 5652 7802 8955
1339 2753 4664 5954 7823 8996
1385 3027 4770 5989 7861 9023

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:24/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 924996
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
05544 43491 48533 49453 71010
73019 75336 76792 89789 89887
4th Prize Rs.200/-
2144 4056 5063 6153 6768 7173 7194
8455 8918 9481
5th Prize Rs.100/-
2705 2760 2981 3222 3363 3466 4404
7260 8061 9027
6th Prize Rs.50/-
0134 1022 2167 3726 4880 7191 8666
0137 1050 2220 3838 4954 7471 8717
0158 1092 2273 3899 5296 7679 8755
0278 1120 2355 3962 5453 7694 8812
0375 1158 2373 4138 5679 7849 8989
0559 1554 2423 4210 5754 8108 9197
0604 1556 2713 4337 5763 8151 9321
0607 1651 2734 4460 5811 8176 9383
0628 1674 2761 4488 5818 8235 9413
0657 1684 2964 4507 5909 8281 9524
0705 1736 3196 4596 6396 8302
0717 1807 3364 4666 6430 8325
0781 1827 3365 4695 6806 8352
0803 1997 3516 4752 7027 8405
0888 2075 3549 4766 7049 8510

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 336964
2nd Prize Rs.7000/- 56123
3rd Prize Rs.3500/-
02920 03411 33165 33176 33941
36701 53039 66911 84353 84886
4th Prize Rs.200/-
0168 0318 1013 1419 3068 3378 3945
5483 7393 9600
5th Prize Rs.100/-
1501 2033 2371 2395 2624 4679 6768
6944 8767 9195
6th Prize Rs.50/-
0004 1487 2949 4279 5810 7152 9191
0153 1543 3149 4442 5978 7303 9209
0245 1648 3408 4486 6113 7360 9381
0458 1811 3450 4558 6217 7606 9396
0564 1866 3557 4561 6303 7891 9509
0711 1944 3672 4711 6339 8120 9573
0725 2088 3675 5054 6426 8168 9679
0794 2200 3749 5134 6689 8187 9811
0841 2435 3762 5196 6700 8211 9908
0907 2544 3771 5286 6762 8310 9963
0957 2555 3943 5380 6767 8402
1202 2562 3956 5457 6866 8523
1322 2620 3964 5631 6933 8776
1351 2629 4243 5650 6968 8986
1406 2699 4268 5748 6989 9011

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:24/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 574798
2nd Prize Rs.7000/- 28510
3rd Prize Rs.3500/-
17819 39103 41311 41891 52452
63348 74421 85440 85970 96147
4th Prize Rs.200/-
0227 3283 3362 4080 4595 4891 5735
6573 7021 7450
5th Prize Rs.100/-
0493 1156 3648 4237 5968 6390 7144
8096 8971 9119
6th Prize Rs.50/-
0120 1884 3427 4451 5888 7277 8781
0204 1954 3429 4500 5903 7326 8883
0219 2092 3517 4516 5914 7345 8992
0282 2294 3558 4527 5921 7352 9208
0317 2306 3608 4852 5951 7583 9352
0469 2374 3770 4950 6035 7588 9503
0479 2483 3777 5083 6094 7690 9541
0949 2538 3815 5170 6138 7758 9806
1075 2660 3852 5214 6171 7965 9930
1438 3055 3908 5309 6199 7979 9977
1652 3070 3960 5437 6381 8035
1682 3173 3982 5445 6624 8071
1693 3252 4171 5588 6712 8357
1741 3284 4422 5636 6844 8386
1807 3383 4442 5718 7187 8665

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 351914
2nd Prize Rs.7000/- 16873
3rd Prize Rs.3500/-
16239 27585 38691 49211 51577
62855 73805 84814 95650 95831
4th Prize Rs.200/-
0991 1057 2095 2927 3420 5284 6825
8432 8631 8719
5th Prize Rs.100/-
1226 1479 2101 5405 5488 5969 7327
7385 7822 9956
6th Prize Rs.50/-
0029 1573 2294 3641 4679 7323 8659
0038 1636 2298 3747 4834 7360 8678
0047 1653 2311 3838 4975 7518 8960
0191 1732 2319 3841 4981 7526 9060
0225 1751 2405 3868 5077 7638 9282
0425 1789 2445 3931 5113 7652 9393
0472 1798 2651 3953 5279 7664 9463
0622 1800 2657 4034 5288 7812 9519
0779 1856 2978 4164 5299 7855 9944
0930 1893 2997 4181 5825 7882 9947
1019 2051 3140 4218 6051 8167
1089 2217 3337 4283 6057 8225
1115 2244 3440 4354 6482 8421
1204 2254 3503 4520 6819 8446
1250 2258 3627 4598 6838 8584

# క్రిస్మస్ శాంతి సౌభ్రాతృత్వాలకు ప్రతీక: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి, సమా ధానం,సంఘీభావం ప్రతీకంగా క్రిస్మస్ పర్వదినాన్ని ప్రపంచ మంతటా జరుపుకుంటున్నారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.ప్రజలంతా క్రీస్తు ప్రబో ధించిన శాంతి సందేశాన్ని అనుసరించాలన్నారు. ప్రజల నడుమ సంఘ టిత,శాంతి,సమాధానం కోరకు ఆయన చేసిన త్యాగం,వారి పాప విమోచన కోరకు శిలువ మరణాన్ని స్వీకరించడం మరువలేనిదన్నారు.క్రీస్తు శాంతి ప్రబోధాలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. విశ్వాసం, సౌభ్రాతృత్వం సామాజిక అవసరమన్నారు. పొరుగువారిని ప్రేమించమన్న క్రీస్తు పరస్పర సహోదరభావనంతో కలిసి మెలసి జీవించడం లోని ఔన్యత్యాన్ని వివరించారు.తన క్రైస్తవ సహోదరి, సహోదరులతో కలిసి తాను ప్రపం చశాంతి కోసం ప్రార్థిస్తానన్నారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో శాంతి సమాధానం ఇవ్వాలని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. ప్రజలంతా సంఘటితంగా క్రీస్తును ఆదేశాలకను గుణంగా జీవించాలన్నారు. రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలందరికి, ముఖ్యంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషిచేద్దాం: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** క్రిస్మస్‌పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుం టున్న క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు.. సమాజంలోని బాధితుల పక్షాన నిలబడి ప్రేమను పంచడం, అందరినీ సమదృష్టితో చూడటం ద్వారా క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషిచేద్దాం అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## క్రీస్తు శాంతి సందేశం సమాజానికి పంచి ప్రపంచ శాంతికి దోహదపడాలి: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభువైన ఏసుక్రీస్తు ఆచరించిన ప్రేమ, కరుణ, సహనం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుక సందర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కరుణామయుడైన క్రీస్తు, మనకు అందించిన శాంతి సందేశం సమాజానికి పంచి ప్రపంచ శాంతికి దోహదపడాలని పేర్కొన్నారు. క్రీస్తుచూపిన మార్గమైన దయ, త్యాగ గుణం ప్రతిఒక్కరూ అలవర్చుకున్నపుడే జీవితం సంతోషమయం అవుతుందన్నారు. క్రిస్మస్ సంద ర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడు లోకానికి వచ్చిన పర్వదినమైన క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవా లని ఆకాంక్షిస్తున్నానని లోకేష్ ప్రకటన చేశారు.

## ఏసు మార్గంలో నడిచిన నాడు ప్రతిరోజూ క్రిస్మస్ పండుగే: బాలకృష్ణ

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రేమ, కరుణ, సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు జన్మదినం సంరద్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు..ఏసు చూపించిన సేవామార్గంలోనడిచిన నాడు ప్రతిరోజూ ఒక వేడుకే అన్నారు. కరుణామయుడు ఏసు మార్గంలో నడుస్తూ ప్రజలందరిపట్ల కరుణ, ప్రేమతో మెలుగుదామని అన్నారు... క్రిస్మస్ వేడుకను ప్రజలంతా కలసికట్టుగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని బాలకృష్ణ తన సందేశంలో పేర్కొన్నారు.

# టిడిపి దొంగ ఓట్లు చేర్పించాలనుకుంటే భంగపాటు తప్పదు

## మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీఅవ కతవకలు పాల్పడు తోందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు.చేసిన అక్రమాలు గుర్తించకుండా ఎన్నికల సంఘాన్ని తప్పుద్రోవ పట్టించాలని నానా పాట్లు పడు తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ తీవ్ర భంగపాటుకు గురికావడం ఖాయమన్నారు. ప్రశాంత్‌కుమార్ అనే వ్యూహకర్తను ఎప్పుడో తమ పార్టీ వదిలిపెట్టిందన్నారు.ప్రజాబలం ఉన్న జగన్‌కు వ్యూహకర్తలతో పనిలేదన్నారు.గత ఎన్నికల్లో ప్రశాంత్‌కుమార్ తమ పార్టీకి ఉపయోగపడింది తక్కువన్నారు. పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విధానాలపై వ్యతిరేకత్తోను,సీఎం జగన్‌పై నమ్మకమే తమ పార్టీని ఘనవిజయం ఇచ్చిందన్నారు.టీడీపీ రోజుకో నాటకం ఆడుతుందన్నారు.అందుకే ఓట్లల్లో ఏదో జరిగిందంటూ మాట్లాడుతుందన్నారు. దొంగ ఓట్లు చేర్పించడంలో టీడీపీ,చంద్ర బాబు సిద్ధహస్తులన్నారు.ఈ వ్యవహారంపై తాము కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అధికారుల బృందానికి ఫిర్యాదు చేసినట్లు వివరిం చారు. మైపార్టీ డ్యాష్ బోర్డు కామ్ వెబ్‌సైట్ ద్వారా ఓటర్ల వ్యక్తిగత వివరాలను టీడీపీ అక్రమంగా సేకరిస్తోందన్నారు. ఆ పార్టీకిమద్దతు తెలపని ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇందుకోసం తప్పుడు సమాచారంతో భారీ ఎత్తున ఫామ్‌–7లను ఎన్నికల సంఘానికిసమర్పిస్తోందన్నారు. దొంగే దొంగ అన్నట్లు టీడీపీ నేతలే ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతూ తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఈసీ బృందాన్ని మంత్రులు జోగి రమేష్, మేరుగు నాగార్జున, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కొఠారు అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఫైబర్ నెట్ చైర్మన్ గౌతం రెడ్డి, నవరత్న పథకాల అమలు వైస్ చైర్మన్ నారాయణ మూర్తి లతో కూడిన వైఎస్సార్‌సీపీ బృందం కలిసింది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఈ నెల 14న సీఈసీకి చేసిన ఫిర్యాదులను మరోసారి వైఎస్సార్‌సీపీ నేతలు సీఈసీ బృందం దృష్టికి తీసుకెళ్ళిందని వివరించారు. ఓటర్ల జాబితాలో టీడీపీ అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామని చెప్పారు. తెలంగాణలో ఓట్లు ఉన్న వారిని రాష్ట్రంలోనూ ఓటర్లుగా చేర్పించడానికి టీడీపీ ఆ రాష్ట్రంలో భారీ ఎత్తున శిబిరాలు నిర్వహి స్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఒక ఓటు. రాష్ట్రంలో మరో ఓటు ఉన్నవారు రాష్ట్రంలో 4.30 లక్షల మంది ఉన్నారు. వారి ఓట్లను తొలగించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాం. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాలని తప్పుడు సమాచారంతో పది లక్షలకుపైగా ఫామ్‌–7లను దాఖలు చేసిన టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేశ్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవా లని కోరాం. మేనిఫెస్టో పేరుతో వచ్చే ఐదేళ్లలో ఒక్కో కుటుంబానికి ఏ మేరకు లబ్ధిచేకూరుతుందో వివరిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రమాణపత్రిలను ఓటర్లకు ఇవ్వడంపై అభ్యంతరా లు వ్యక్తం చేశాం. గతంలో సేవా మిత్ర యాప్ తరహాలోనే ఇప్పుడు మై పార్టీ డ్యాష్ బోర్డ్ కామ్ అనే వెబ్‌సైట్ ద్వారా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని టీడీపీ అక్రమంగా సేకరిస్తోంది. టీడీపీ జనసేన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయి. మేనిఫెస్టో రూపంలో కాకుండా వ్యక్తిగతంగా ఇంటింటికీ వెళ్లి టెక్నాలజీని ఉపయోగించి ప్రలోభాలకు గురిచేస్తున్నాయని ఎన్నికల అధికారుల బృందానికి వివ రించాం. వైఎస్సార్ సీపీ ఓటర్లను గుర్తించి వారి ఓట్లను తొలగించడానికి టీడీపీ నేతలు దరఖాస్తు చేస్తున్నారు. తెలంగాణలో ఓట్లు ఉన్నవారిని సోషల్ మీడియా ద్వారా హోటల్స్‌కి పిలిపించుకుని రాష్ట్రంలో ఓట్లు ఎలా నమోదు చేసుకోవాలో చెటుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సీఈసీ బృందానికి ఫిర్యాదు చేశామన్నారు.

# ధార్మిక క్షేత్రం మత సామరస్యానికి ప్రతీక లూథరన్ చర్చి

## నేడు క్రిస్మస్

**తొట్టంబేడు,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రముఖ దివ్యక్షేత్రంగాను ధార్మిక కేంద్రంగా విరాజిల్లుతుంది. ఇక్కడ కులాలు,మతాలకు అతీతంగా ప్రజలు జీవనం గడుపుతున్నారు. దేశంలో మరే ప్రాంతాల్లోని స్నేహభావం, సుహృద్భావం,సమ్మైత కనబడుతుంది. ఒకరి బాధల్ని మరొకరు పంచుకుంటారు. సంతోష సమయాల్ని పం డగల్ని కలసి జరుపుకుంటారు. ఇలాంటి వాతావరణం మరే ప్రాంతాల్లో ఉండదంటే అతిశయోక్తి కాదేమో! ఇక్కడ కులాలు, మతాలకు అతీతంగా బావా, మావా, బామర్ది అంటూ సంబోధించుకుంటుంటారు. ఒకరి ప్రార్థనాలయాలకు మరొకరు వెళ్ళటం వారితో కలసి సంబరాలు జరుపుకోవటం ఆనవాయితి.



లూథరన్‌చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**150 సంవత్సరాల నాటి లూథరన్ చర్చి:** కాసాగార్డెన్‌సమీపంలో ఉన్న క్రీస్తు లూథరన్ చర్చి ఎంతో ప్రాచీనమైనచరిత్రను కలిగి ఉంది. 150 సంవత్సరాలకు మునుపు ఇక్కడ చర్చిని ఏర్పాటుచేశారు. మతసా మర్యానికి ప్రతీక ఇది. క్రీస్తు లూథరన్ సంఘం హెర్మాన్స్‌బర్గ్ మిషనరీలు మరియు అమెరికన్ మిషనరీల ఆధ్వర్యంలో 1873వ సంవత్సరంలో స్థాపించబడి ఆత్మీయ రీతిగా అభివృద్ధి పొందింది. శ్రీకాళహస్తి పట్టణంలో గురుమ ండలం 1869వ సంవత్సరంలో ప్రారంభించబడింది. 1873 సంవత్సరం జూలై 27న జె.వర్లైస్ వలన తొలి బాప్తిస్మము ఇచ్చుటతో చర్చి కార్యకలాపాలు కొనసాగించారు. 1873 నుంచి 1945 సంవత్సరం వరకు ఈగురుమండలం మిషన్ కాన్ఫరెన్స్ వారి పాలనతో ఉండి 962 వరకు మిషన్ స్టేషన్‌గా పరిగణించబడింది. ఆతర్వాత 1962 నుంచి ఈస్టేషన్‌ను నాలుగు గురుమండలాలుగా విభజించారు. వీటిలో క్రైస్తవ మిట్ట, కనమనంబేడు, లొక్కి, శ్రీకాళహస్తి. సమారు 300గ్రామాల్లో సువార్తసేన కొనసాగించారు. ఇక్కడ మొదట రెవ. ఆగష్టుమిలియస్. రెవ.థామస్ పీటర్‌సన్ నాయుడుపేట నుంచివచ్చి సువార్తసేనను కొనసా గించారు. మిషన్‌స్టేషన్ కొరకు స్థలం చేకూర్చుటకు అప్పటి కలెక్టర్‌గా ఉన్న హైడ్‌సైడ్ వీరికి సహాయం చేసినా అనుకూలంగా లేదు. పట్టణంలో పరిపాలిసు_న్న రాజుల వారి ఆస్థాన పండితులు కాలయాపన చేశారు. ఈసమయంలో ఆగష్టుమిలియస్ ఎండలో మోకాళ్లమీద రాజనగరి ఆస్థానం ఎదుట సత్యాగ్రహం చేసి స్థలాన్ని సంపాదించారు. తర్వాత రెవ.జె.వర్లిన్ శ్రీకాళహస్తి బాప్తీస్మము ఇచ్చి తొలి సంఘం స్థాపిం చబడింది. చర్చి కొంత అభివృద్ధిలోకి రాగానే పనిచేస్తున్న రెవ.సి.స్క్రీభా వలన 1880లో దేవాలయాన్ని నిర్మించారు. రెవ. షట్టన్ 1878 సంవత్సరం ప్రారంభించిన ఈదేవాలయం రెవ.స్క్రీభా పూర్తిచేశారు. దీన్ని 1921 సంవత్సరంలో రెవ.డబ్ల్యు.విల్స్ దొర మరమ్మత్తుచేశారు. తర్వాత అప్పటి పిసిసి సహకారంతో కీ.శే.షోడవరం విజయరత్నం కుటుంబసభ్యులు సహకారంతో సంఘం విశాల పరచబడింది. ప్రారంభంలో 1921వ సంతవ్సరం పెరిందేశం అభివృద్ధి అయ్యింది. 1927వ సంవత్సరం క్రైస్తవమిట్టలో కీ.శే.రెవ.హెచ్.డబ్యు.మేయర్ సార థ్యంలో ప్రార్థనాస్థలాన్ని నిర్మించారు.

మొట్టమొదటగా శ్రీకాళహస్తి కాంపౌండ్‌లోని ప్రథమపాఠశాల ప్రారం భించబడింది. అనంతరం విఎంపల్లిలో క్రైస్తవసోదరులు వృద్ధి చెందగా ఇక్కడ ఉన్న పాఠశాల అచ్చటికి తరలించారు. అనంతరం పాఠశాలను 1959లోప్రభుత్వానికి అప్పగించారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో 28 గ్రామాల్లో క్రైస్తవసోదరులు ఉండేవారు. దీన్ని 9కేంద్రాలుగా విభజించబడి ఆప్రాంతంలో 1940 సంవత్సరం నాటికి 5 ప్రాథమిక పాఠశాలలు కొనసాగించబడి తదుపరి 1959లో ప్రభుత్వంకు అప్పగించబడ్డాయి.

ప్రస్తుతం ప్రతి ఏడాది డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిసమస్ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. చర్చి అభివృద్ధికే కాకుండా నిరుపేదల కోసం చర్చి ప్రాంగణంలో కొత్తగా నూతన పాఠశాలను నిర్మించి వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. దీంతో నిరుపేదలు విద్యావంతులుగా మారుతున్నారు. అంతేకాకుండా ప్రతి ఆదివారం చర్చిలో యువకుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. నేడు జరిగే క్రిస్‌మస్ వేడుకలకు చర్చి అధ్యక్షులు మార్టిన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

# సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు

## వాలగల మంద మరమ్మతులు

### తొండమనాడు చెరువుకు రూ.3కోట్లు మంజూరు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని తూర్పు మండలాలు వ్యవసాయప్రధాన ప్రాంతాలు. ఇక్కడ సుమారు 32వేల హెక్టార్లలో వ్యవసాయం సాగిస్తున్నారు.వరి,వేరుశెనగ పంటలను పండిస్తున్నారు.ఈ ప్రాంతంలో భారీ సాగునీటి ప్రాజెక్టుల్లేవు. కానీ నాడు రాజులు నిర్మించిన చెరువుల మీద, వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం సాగుతుంది.ఈ నేపథ్యంలో ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఉన్న ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ముఖ్యంగా స్వర్ణముఃి,కాళంగి మధ్యతరహా ప్రాజెక్టులపై దృష్టి సారించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో చర్చించిన మీదట పలు ప్రాజెక్టులకు నిధులు సాధించారు. ముఖ్యంగా తొట్టంబేడు మండలాన్ని సస్యశ్యామలం చేసే వాలగల మంద ప్రాజెక్టు ఆనకట్ట వద్ద లాగుల మరమ్మత్తులు, పది చెరువులకు లింక్‌గా ఉన్న శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు చెరువు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసారు. ఇక ఇటీవల సంభవించిన మించెన్ తుఫానుతో దెబ్బతిన్న సాగునీటి ప్రాజెక్టుల తాత్కాలిక మరమ్మత్తలకు ప్రభుత్వంనుంచి నిధులు సాధించటంలో ఎంఎల్‌ఏ కృతకృత్యుల య్యారని చెప్పవచ్చు.దాంతో సాగునీటి చెరువులను మరమ్మత్తులు చేయటానికి ఇరిగేషన్ అధికారులు ముందడుగు వేసారు.

**వాలగల మంద మరమ్మతులు:** శ్రీకాళహస్తి మండలంలోని అక్కూర్తి నుంచి సుమారు 9కిలో మీటర్లు వాలగల మంద కాలువ ఉంది. ఈ కాలువ నుంచి తొట్టంబేడు మండలంలోని 10 సిస్టం చెరువులకు సాగునీటిని అందిస్తున్నారు.ఈ చెరువులు 3.5కిలో మీటర్ల దూరంలోనే ఉన్నాయి.ప్రస్తుతం రెండు రీచ్‌లుగా మరమ్మత్తులు చేపట్టారు. డీసిల్టింగ్‌కు రూ.13లక్షలు ఎంబ్యాక్‌మెంట్‌కు రూ.25లక్షల తో పనులు చేపట్టారు. ప్రస్తుతం చేమూరు వరకు ఉన్నచెరువులకు సాగునీటిని అందించుటకు ఇరిగేషన్ అధికారులు చొరవ చూపారు. ఈ ప్రాజెక్టును 1992లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనా ర్ధన్‌రెడ్డి రూపకల్పన చేసి అమలు చేసారు. అయితే ఈ ప్రాజెక్టు అతి పురాతనమైనది. సుమారు 60 సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరందటం లేదని ప్రస్తుతం శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో నిధులు సాధనతో సాగునీరందుతుందని రైతులు చెబుతున్నారు. కాగా రూ.1.50కోట్లతో ఆనకట్ట వద్ద 55షట ర్లను మరమ్మతులకు నిధులుమం జూరు కాగా వర్షాకాలం తరువాత పనులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇరిగేషన్ ఇఇ మదన గోపాల్ వివరించారు.



వాలగల మంద ప్రాజెక్టు దృశ్యం

**తుపాను మరమ్మత్తులకు రూ.2.13కోట్లు మంజూరు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులపాటు మించెన్ తుఫాను ముంచె త్తింది. పురాతన కాలం నాటి చెరువులను బాగా దెబ్బ తీసింది. దాంతో ఇరిగేషన్ అధికారులు అంచనాలు తయారు చేయటంలో తలమున కలయ్యారు. ప్రస్తుతం దెబ్బతిన్న 163 చెరువుల మరమ్మతు లకు రూ.2.13కోట్లు మంజూరు అయ్యాయి. ఇందులో ఇప్పటికే పనులు చేపట్టినట్లు ఇఇ మదన గోపాల్ వివరించారు. శాశ్వత మరమ్మత్తులకు సుమారు రూ.90 కోట్లు కావాలని అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.ఇక శ్రీకాళహస్తి మండలంలోని పది చెరువులకు లింక్ చెరువుగా ఉన్న తొండమనాడు చెరువు మరమ్మతు లకు ప్రభుత్వం రూ.3.5 కోట్లు మంజూరు చేయగా పనులు చేపట్టామని ఇరిగేషన్ అధికారులు వివరించారు.



ఆదివారం ఉండవల్లిలో నివాసంలో చండీయాగం, సుదర్శన నారసింహ హోమం కార్యక్రమంలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు ,హాజరైన టిడిపి నాయకులు

# చంద్రబాబు నివాసంలో ముగిసిన చండీయాగం, సుదర్శన నారసింహ హోమం

## 3రోజులపాటు సాగిన పూజలు, హాజరైన పార్టీ నేతలు

**అమరావతి, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మూడు రోజుల పాటు జరిగిన చండీయాగం, సుదర్శన నారసింహ హోమం ఆదివా రంతో ముగిశాయి. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు శతచండీ, పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహ హోమంలో భాగంగా పలు యజ్ఞ క్రతువులు నిర్వహించారు. ఆదివారం మధానయహననం పూర్ణాహుతి కార్యక్రమంతో యాగం ముగిసింది... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు అందరికీ మేలు జరగాలని చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. గుంటూరుకు చెందిన వేద పండితులు పి.శ్రీనివా సాచార్యులు పర్యవేక్షణలో 40 మంది రిత్వికులు అత్యంత వైభవంగా యాగం నిర్వహించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తోపాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కుటుంబ సభ్యులతో కలిసి యాగంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## పుష్కరిణిలో వైకుంఠద్వాదశి చక్రస్నానం



### పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల, డిసెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** పవి త్రమైన ధనుర్మాసంలో కలియుగవైకుంఠం తిరుమల కొండపై దేవదేవుని పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు ఆది వారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నాన మహోత్సవం జరిగింది. వైకుంఠ ద్వాదశి పర్వదినం పురస్కరించు కుని శనివారం ఉదయం 4.30గంటల నుండి 5.30 గంటల మధ్య స్వామివారి ఆలయం నుండి చక్రత్తా ళ్వార్‌ను పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసు కువచ్చారు. ఇక్కడ జీయంగార్లు, ఆలయ అర్చకులు శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామికి, శ్రీసు దర్శన చక్రత్తాళ్వారుకు పాలు,తేనె, కొబ్బరినీళ్లు ,ప సుపు,గంధంతో విశేష స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు.చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూ రహారతులిచ్చారు.అదేసమయంలో 66కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందని భక్తులు పుష్కరిణిలో గోవిం దనామాలతో పుణ్యస్నానాలాచరించారు. కార్యక్ర మం లో పెద్దజీయం,చిన్నజీయం, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్,పాలకమండలిసభ్యులు,ఆలయ డిప్యూ టీ ఇఒ లోకనాథం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా సామాన్య భక్తులు ముక్తిమార్గ ప్రవేశం

**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ధను ర్మాసంలో పవిత్రమైన వైకుంఠద్వారంలో రెండవరోజు వైకుంఠ ద్వాదశి పర్వదినాన ఆదివారం సామాన్య భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారు. మోక్ష మార్గంలో సామాన్యభక్తులు ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగినవాళ్ళు, ఆఫ్‌లైన్‌లో సర్వ దర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన వాళ్ళు తెల్లవా రుజాము నుండి ఆలయంలోనికి చేరుకుని పవిత్రమైన వైకుంఠద్వారంలో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శిం చుకున్నారు. తొలిరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినాన కనిపించిన స్పందన,రద్దీ రెండవరోజు ద్వాదశిన కూడా భక్తుల నుండి అనూహ్యరీతిలో వైకుంఠ దర్శనాలకు ఉత్సాహం చూపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం అర్ధరాత్రి వరకు 67,906మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. స్వామివారి కానుకల ద్వారా 2.50కోట్లు రూపాయలు హుండీ ఆదాయం లభించింది. టిటిడి ఛైర్మన్ భూమన కరు ణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ప్రణాళికాబద్ధంగా ఆలయంలోపల శ్రీవారి దర్శనంతో బాటువైకుంఠద్వార దర్శనంచేయించేలా చూస్తున్నారు. ఆలయంలోపల ఏర్పాట్లు అదరహో అన్నట్లు భక్తులను మరింత ఆధ్యాత్మికంగా ముగ్ధుల్ని చేస్తోంది.

## వైకుంఠద్వారంలో ద్వాదశిన విఐపిలు సందడి

**తిరుమల,డిసెంబర్24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ద్వాదశి ఘడియలు ఆదివారం రోజు పెద్దసంఖ్యలో విఐపిలు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. తొలిరోజు ఏకాదశి పర్వదినాన కూడా విఐపిలు భారీగా తిరుమలకు చేరుకుని మోక్షమార్గంలో దేవదేవుడిని దర్శనం చేసుకున్నారు. రెండవరోజు ద్వాదశిన కూడా విఐపిలు తగ్గలేదు. ఆదివారం ఉద యం అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రులు సీదిరిఅప్పలరాజు, డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి, ఎంపి గోరంట్ల మాధవ్, రఘు వర్మ, తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు, రోహిత్, ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌చైర్మన్ కేసలి అప్పారావు తదితరులు ఆలయంలోనికి చేరు కున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన వీళ్లు ఆనం దనిలయంలోనికి చేరుకుని హారతి లేని లఘుదర్శ నంలో ఏడుకొండలస్వామిని దర్శించుకుని వైకుంఠ ద్వార దర్శనంపొందారు. అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఅధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.





రాహుకేతుదోష నివారణ పూజల కోసం నిరీక్షిస్తున్న భక్తులు

# వారాంతపు రద్దీ: కాలసర్పదోష పూజలకు గిరాకీ

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.వారాంతం, వరుస సెలవులు రావటంతో రెండు రోజులుగా భక్తులు సునామిలా కదలివచ్చారు. దాంతో ఇక్కడ దళారులు, మధ్యవర్తులు దొరికి నోళ్ళకు దొరికినంత మహాదేవా అని సంపాదించుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఇక్కడి రాహుకేతు దోష నివారణపూజల్లో చోటు చేసుకుంటున్న విమర్శలు ఆరోపణలతో ఆలయ ఇఓ కె.యస్ రామారావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు ఉదయం నుంచి ఇక్కడే తిష్టవేసి రాహుకేతు దోష పూజల మండపాలను అలాగే టిక్కెట్ల కౌంటర్లను, అలాగే కంప్యూటర్ గదుల్లో పరిస్థితిని సమీక్షించారు. ఆదివారం ఉదయం శనీశ్వరాలయంలోనూ, సాయంత్రం రాహుకాల సమయంలో ఇసుకేస్తేరాలనంత రద్దీ చోటు చేసుకుంది.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శనివారం ఉదయం నుంచి రాహుకాల సమయంలో పూజలు చేయించుకోవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్కచేయలేదు. ఆది, సోమ వారాల్లో రోజూ 40వేలమంది భక్తులు తగ్గటం లేదు. మిగిలినరోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయఆదాయం గణనీయంగా పెరుగుతుంది.ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు ధనుర్మాస పూజలు మరో వైపు అతిథులతో కిట కిట లాడింది.సుమారు 30వేలకు పైగా స్వామి అమ్మవార్లను దర్శించుకని ఉంటారని అంచనా.

వార్త

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పు వల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.


-జోసెఫ్ కన్రాడ్

# అణుపరీక్షలతో తప్పని ముప్పు!

చొరబాట్లు, సైనికీకరణ చర్యలతో తరచూ ఇతర దేశాలపై కయ్యానికి కాలుదువ్వుతున్న చైనా ఇపుడు అణుపరీక్షలవైపు దృష్టిసారించింది. ఎప్పుడో1964లో పరీక్షలు నిర్వహించిన లాప్‌నూర్ కేంద్రాన్ని అత్యాధునిక మోడరన్ కాంప్లెక్స్‌గా రూపొందించింది. చైనాకు మిత్రదేశంగా కొనసాగుతున్న ఉత్తర కొరియా ఇప్పటికే అణుపరీక్షలతో అటు అమెరికా, ఇటు దక్షిణకొరియా,జపాన్ వంటి దేశాలకు ఆందోళన కలిగిస్తుంటే ఇప్పుడు చైనా నిర్వహించే అణుపరీక్షలవల్ల ఎక్కువగా భారత్‌కే ముప్పు పొంచి ఉంటుందన్నది నిర్వివాదాంశం. అణుసంపద ఉన్నదేశాల్లో చైనా అగ్రరాజ్యంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గ్జింజియాన్ స్వయం ప్రతిపత్తి ప్రాంతంలో ఉన్న లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని అత్యాధునిక పరీక్షల కాంప్లెక్స్‌గా చైనా మార్చివేసింది. ఈకేంద్రం ఆచరణలోకివస్తే చైనా ఇకపై పూర్తిస్థాయిలో అణుపరీక్షలు నిర్వహించే వీలుంటుంది. సూక్ష్మస్థాయిలో కూడా పరీక్షలు నిర్వహించవచ్చు.రసాయన పేలుళ్లను ఉపయోగించి మరీ పరీక్షలు నిర్వహించే విధంగా ఈ కేంద్రాన్ని ఆధునీకరించిందంటే ప్రపంచానికి ఇచ్చే సంకేతాలు ఏమిటి?ఇతర ప్రపంచదేశాలకు పొంచిఉన్నముప్పు ఏమిటి అన్నది కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. ఇప్పుడు అమెరికాకుసైతం ఈ లాప్‌నూర్ పరీక్షా కేంద్రం కలవరపెడుతోంది. అమెరికా చైనా సంబంధాలపై ప్రభావం చూపిస్తుందన్నది నిర్వివాదాంశం. ఐదేళ్లనుంచే చైనా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లాప్‌నూర్ కేంద్రాన్ని ఆధునీకరించింది. కొత్త ఎయిర్‌బేస్‌తోపాటు అత్యాధునిక బంకర్లు, టౌన్‌షిప్‌నుకూడా ఏర్పాటుచేసింది. వాస్తవానికి దశాబ్దకాలం క్రితమే చైనా 50 ఖండాంతర క్షిపణులను సాధించుకుంది. చైనాలోని అత్యున్నత ఎయిర్‌బేస్ రాకెట్ ఫోర్స్ మరిన్ని క్షిపణులను తన అమ్ములపొదిలోకి చేరుస్తోంది. ఇపుడున్నవాటికి అదనంగా వెయ్యికిపైగా ఖండాంతర క్షిపణులను వచ్చే దశాబ్దంనాటికి సమీకరించుకోవాలని, వీటిలోకనీసం 500కిపైగా అణుక్షిపణులను ప్రారంభించే సామర్థ్యం ఉన్న లాంచర్లను కూడా ఏర్పాటు చేసుకుంటున్నది. పోఖ్రాన్‌లో 1998లో నిర్వహించిన పరీక్షల తర్వాత ఇప్పుడు చైనా తన పాత లాప్‌నూర్ రేంజ్‌ను పునరుద్ధరిస్తున్నదంటే చైనానుంచి ఎప్పటికయినా శత్రుదేశాలకు యుద్ధ ముప్పుపొంచి ఉందన్నది తేటతెల్లం అవుతోంది. చైనా దశాబ్దకాలంగా ఐదు అణువిస్ఫోటనాలను నిర్వహించింది. 1974 తర్వాత రెండోసారి కూడా పరీక్షలు నిర్వహించింది. అణుపరీక్షలు నిర్వహించడంలో కేవలం చైనాయేకాదు ఇతర అగ్రరాజ్యాలుకూడా ముందుంటున్నాయి. పాకిస్తాన్ కొన్ని పరీక్షలుమాత్రమే నిర్వహిస్తే అమెరికా 1030 పరీక్షలు నిర్వహించింది. రష్యా 715,ఫ్రాన్స్ 210,చైనా, బ్రిటన్ దేశాలు 45 పరీక్షలు చొప్పుననిర్వహించాయి. ఇప్పుడు అదే జాబితాలోకి ఉత్తర కొరియా కూడాప్రవేశించింది. ఇప్పటికే ఆరు పరీక్షలు నిర్వహించిన కిమ్‌జాంగ్ ఉన్ జపాన్, దక్షిణ కొరియా, అమెరికా వంటి దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్తగా డ్రాగన్ తన వద్ద ఉన్న పురాతన లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని శరవేగంగా పునరుద్ధరించి అత్యాధునిక పరీక్షలు నిర్వహిం చేందుకు సన్నద్ధంచేస్తున్నదంటే తనవద్ద ఉన్న అణుసంప దను బాహ్యప్రపంచానికి తెలియజేయడానికా? లేక శత్రు దేశాలను అంటే భారత్,అమెరికా,తైవాన్ వంటి దేశాలను భయపెట్టడానికా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఓపక్క శరవేగంగా తన అణుకేంద్రాన్ని ఆధునీకరిస్తున్నా పైకి మాత్రం పాత కేంద్రానికి మరమ్మతులు చేస్తున్నట్లు మాత్రమే చైనా పాలకులు బుకాయిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఏ అంశం ప్రస్తావనకు వచ్చినా మోకాలొడ్డే డ్రాగన్ ఇపుడు అణుపరీక్షలు నిర్వహించడం ద్వారా తమకు కొరకరాని కొయ్యలుగా ఉన్న దేశాలను దారికి తెచ్చుకోడానికేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. చైనా పోకడలు రానురాను ప్రపంచదేశాలకే ప్రమాదకరంగా మారే పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఈ విపరీత ధోరణులకు అగ్రరాజ్యాలు అడ్డుకట్టవేయకపోతే మరింతగా ముప్పు ఎదుర్కొనక తప్పదు. ఇప్పటికే తన మిలిటరీ స్థావరాలను ఆధునీకరించుకుంటున్న చైనా సరిహద్దుల్లో భారీ ఎత్తున స్థావరాలను ఏర్పాటు చేస్తోంది. ప్రత్యేకించి భారత్‌తో ఎక్కువ సరిహద్దు కలిగి ఉన్నందున డోక్లాం ట్రైజంక్షన్, ఉత్తరాఖండ్, నేపాల్ సరిహద్దుల్లో పెద్దఎత్తున గ్రామాలే నిర్మిస్తోంది. ఇందులోనే వాస్తవాధీనరేఖను దాటుకుని వచ్చిన కొన్నిప్రాంతాల్లోను, మరికొన్ని ప్రాంతాల్లో అంతర్జాతీయ సరిహద్దు రేఖవెంబడి సమీపంలోను నిర్మిస్తూ పొరుగుదేశాలకు హెచ్చరికగా నిలుస్తోంది. ఈ పరిణామాలపై అటు నేపాల్, ఇటు భారత్‌లు ఖచ్చితంగా మేలుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. సరిహద్దుగ్రామాల్లో చైనా భాషను ఎక్కువ అమలుచేస్తోంది. అలాగే సరిహద్దుల్లో వాతావరణాన్ని పసిగట్టేందుకు హింది తెలిసినవారిని ఎక్కువగా నియామకాలు చేసుకుంటున్నది. ఇలాంటి క్రమంలో తాజాగా చైనా పాతదైపోయిన లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి ఆచరణలోకి తెస్తున్నదంటే భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలను మనం చవిచూస్తున్నది అంతుబట్టకుండా ఉంది. బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆధునిక క్షిపణులను లెక్కకుమించి సమకూర్చుకుంటున్న డ్రాగన్ పాలకులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి దూకుడు చర్యలకు అంతర్జాతీయ వేదికలపై అంతర్జాతీయ న్యాయసూత్రాలను అమలుచేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరలో నెయ్యివంటిదే!

**చట్టసభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయపార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్టసభలోపలా,బయటా రాజ్యాంగసంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్టసభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవ సరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసంపాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభాలనుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధానపరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికారపక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాలు నిష్పక్షపాత అమలుకోసం అధికారంపక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షంకూడా అంతే అవసరమని చెప్పక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్


భారత రాజ్యాంగ నిబంధనలనను సరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ,ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మనదేశంలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకొకసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈ దేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకొబడి ఎన్నికల యజ్ఞంలో పాలుపంచుకొని తమను పాలించే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే. ఈక్రమంలో సదరు చట్టసభల్లోమెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయపార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమావళిననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్నిప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషి చేయాల్సిందే.ప్రజాస్వామ్యస్ఫూర్తి తోడుగా చట్టసభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్టసభ లోపలా, బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్టసభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసంపాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభాలనుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధానపరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాలు నిష్పక్షపాత అమలు కోసం అధికారం పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడా అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధాన మంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు.డెబ్బైఐదు సంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతోపాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూపిఏ, నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో,విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను, విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలుపరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో ఉన్నా అధికార పక్షం,విపక్షమనే బేషజాలకు వెళ్లకుండా రాజనీతికోవిదుడూ, అత్యంత సమర్థుడైన నేత అటల్‌బిహారీ వాజ్‌పేయి గారి లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ ఉన్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తిపొడుపులతో, దిమ్మతిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయ సభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలుసందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే. శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల,మత, విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతునొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలుపుతోంది. దానికితోడు ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వ పెద్దలు మీ యోగక్షేమాలను కాపాడటానికి సాక్షాత్తూ ఆ దేవుడేనన్ను ప్రత్యేకంగా తయారు చేసి పంపినాడంటూ తనకు తానే చేసుకుంటున్న బహిరంగ వ్యాఖ్యలు వ్యక్తి పూజకు పరాకాష్ఠగా అభివర్ణించకతప్పదు. గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శత్రువుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్రపూరిత ఆరోపణలతో ఆమెను పార్లమెంట్ నుండి బహిష్కరించడం,మహిళా రెజ్లర్లపై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు, మణిపూర్ మారణ హోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్‌పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం,అందులో పాలుపంచుకున్న విద్రోహ శక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీ చేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపైప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మౌన మునులుగానే కొనసాగించడం, ఎదురుదాడులకు దిగడంతోపాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి,భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశపరువు ప్రతిష్ఠలకు భంగంకలిగే ప్రమాదమున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం, తదనంతరం ఏ చర్చాలేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేకచట్టాలను జారీ చేస్తుండడం ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. డెబ్బైఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో నిన్నటికినిన్న 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో ఉన్నా,విపక్షంలో ఉన్నా ఈ దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లు రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సిన వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమేకేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్చలను కొనసాగించాల్సిందే. నిజానికి పార్లమెంట్ అర్థవంతమైన చర్చలే విశాలమైనప్రజల సంక్షేమం, అభ్యున్నతికవసరమైన పాలనా విధానాల రూపకల్పనకు మూలంగా మారుతాయని చెప్పకతప్పదు. అయితే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృథాచేయరాదు. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం నేటివరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్ చేయకుండా,చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్ని పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గత పదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాల్లో చర్చలు వ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా ఆర్థికాభివృద్ధికి ఆరోప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో గతపదేళ్లలో భారీ మొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణలపై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేము సిద్ధమే.మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం,ఆ సవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన జుడిషియల్ ఎంక్వయిరీ కమిషన్ విద్యుచ్ఛక్తి శాఖలో జరిగిందన్న అవినీతి ఆరోపణల నిజానిజాల నిగ్గుతేలి ఒకవేళ అవినీతి ఆరోపణలు నిజమని తేలితే వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రాష్ట్ర ప్రజలజీవితాల్లో వెలుగులు నింపడానికవసరమైన మూలధనంగా మారుతుందని చెప్పకతప్పదు.అలాకాదు ఆరోపణలన్నీ ప్రభుత్వ దురుద్దేశపూర్వకంగా చేసినవేనని తేలితే ప్రతిపక్ష పార్టీల ప్రతిష్ఠ పెరిగి ప్రభుత్వం ఆత్మరక్షణలోకి నెట్టి వేయబడుతుందని చెప్పకతప్పదు. ఫలితమేదైనా నేడు మనదేశ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్ష పార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాల శాసనసభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సిందే. •

డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కాని, డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.



క్రిస్టఫర్

వివేక శూన్యుడైన మిత్రుడు, వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం.




షేక్స్పియర్

# రాజకీయ వారసత్వానికి చరమగీతం పాడాలి!

**బి.మధుపాళి**

రాజకీయవారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతంపాడేలా ప్రజలంతా ఉద్యమించాలి.ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే నాయకులకు పుణ్యకాలంకాస్త గడిచిపోతుంది.ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పికొట్టాలి. అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే వారి వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి. నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు.మన నోట్లో మట్టి కొట్టడంతప్ప అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టిపోయింది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్‌లాల్ నెహ్రూ మొదలు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతావని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ మన భారతమాత, ప్రజలు బయటపడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఓ దౌర్భాగ్యస్థితిగా, ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా మన ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా, మరింతగా వెనుకబాటుతనానికి గురై ముమ్ముందు భారీ మూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం అయిన మనమందరం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి.లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంలా తయారవుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఏదిఏమైనా సుదీర్ఘకాలంగా భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థంగా మారిపోవడం తథ్యం. ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే తాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా మనకు తగలకుండా ప్రతిఘటించాలి. అందుకు మనమంతా చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమి తరిమి కొట్టి కనీసం నామరూపాలు కూడా లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అందరి భుజస్కంధాలపై ఎంతైనా ఉంది. అప్పుడే ముందుతరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చినవారమవుతాము. కాబట్టి ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభతరుణం ఇదే. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి. రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి. •

# ప్రజావాక్కు



## కాలుష్యంతో మానవాళికి ముప్పు

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి,పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, మరఫిరంగుల శబ్దాలు, వివిధ యంత్రసామాగ్రి ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద, చాలా ప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తుంది.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## పోలీసువ్యవస్థలో మార్పులు తీసుకురావాలి

సమాజంలో అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండా చూడాల్సినపోలీసు అధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలో ఉంటున్న ప్రజలు వారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసు స్టేషన్‌లలో సరైన సదుపాయాలు కల్పించింది.కానీ పోలీసు అధికారులు మాత్రం విధి నిర్వహణలో చేతివాటం ప్రదర్శిస్తూ మామూళ్లను తీసుకుంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కె.శ్రావణ్,హైదరాబాద్

## మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతంరిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. రిజర్వేషన్ అమలలో జాప్యం వహించడం మంచిదికాదు. ఈ బిల్లును వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి.మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుంది.

-కె.నాగమణి, కొండాపూర్,జనగామ

## ఆహారోత్పత్తులను పెంచాలి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది.మళ్లీ ఇప్పుడు ప్రారంభమైంది. దీనికంటే భయంకరమైన ఆకలిదారిద్ర్యం పెరుగుతున్న జనాభా,తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజు రోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో 60 శాతం మంది మహిళలే ఉన్నారు. ప్రతిసంవత్సరం దాదాపు 20మిలియన్ల మందిపిల్లలుతక్కువ బరువుతో పుడుతున్నారు ఇందులో కూడా 96.5 శాతం మమంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్నారు.జనాభా2050నాటికి ప్రపంచ జనాభా 9.6బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తిచేసి కొంతలోకొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.ప్రదీప్, తిరువూరు

## వైద్య సౌకర్యాలు కల్పించాలి

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితి మొత్తాన్ని పది లక్షల రూపాయలకు పెంచింది. అయితే రాష్ట్రంలో ఉన్నకొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగనిర్ధారణ చేసే సిటీ, ఎంఆర్‌ఐ, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవు. కావునా తెలంగాణలోని అన్ని సర్కారు ఆస్పత్రుల్లో వైద్యానికి అన్ని సౌకర్యాలను కల్పించాలి.

-ఎం.రాజశేఖర్ , నల్గొండ జిల్లా

## సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రస్తుతం అత్యధికసంఖ్యలో సైబర్‌నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదుసంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలోవెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొత మొరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్‌నేరాలు జరగకుండా సంబంధిత అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంత మందినకిలీ వార్తలను వ్యాప్తిచేస్తున్నారు. దీనివల్ల చాలా మంది నిష్టపోతున్నారు.ఇటువంటి నేరాలనుకట్టడి చేయలేకపోతే ప్రజలు ఆర్థికంగా చాలానష్టపోయే ప్రమాదంఉంది.

-జి. ప్రియాంక, ములుగు జిల్లా

# ఆకలి,ఆర్తనాదాలతో వణుకుతున్న గాజా

**డిజె మోహనరావు**

గాజా ఆస్పత్రులలో రోగులు నొప్పితో కేకలు పెడుతూ మాకు తాగడానికి కనీసం మంచి నీరు అయినా ఇవ్వండి అని రోధిస్తున్నారంటే అక్కడి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ వైద్య సిబ్బందికీ ఆహారం,నీరు, వాహనాలకు ఇంధనం లేదు. గాజాకు ఉత్తరాన ఒక్క ఆస్పత్రి కూడా రోగులకు వైద్యం అందించే స్థితిలో లేని కారణంగా గాయపడిన వారు, శస్త్ర చికిత్స అవసరం అయ్యేవారు, చావుకు దగ్గరలో ఉన్నారని, గాజాలోని 36 ఆస్పత్రులలో కేవలం తొమ్మిది మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ బృందం డిసెంబర్ 20న వెల్లడించింది.అవి కూడా దక్షిణాన ఉన్నాయి. ఉత్తర గాజాకు ఇప్పుడు అత్యవసరమైన మందులు, ఇంట్రావీనస్ ద్రవాలు, శస్త్ర చికిత్సకు, గాయపడినవారికి చికిత్స చేయడానికి, ప్రసవించే స్త్రీలకు సహాయపడే పరికరాలు అధికంగా కావాలని తెలిపింది. ఆస్పత్రులలో శరీరంలోని చాలా అవయవాలను కోల్పోయిన వారి పరిస్థితి చూసి వైద్యులు యేమీ చేయలేక నిస్సహాయస్థితిలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు.ఇదిఇప్పుడు ఆస్పత్రి కంటే ధర్మశాల (అవసానదశలోనున్న రోగులను ఉంచే నిలయం)లా కనిపిస్తుంది. ప్రస్తుతం ఇవి ప్రజలు చనిపోవడానికి వేచిఉన్న ప్రదేశం. మేము వారిని సురక్షితమైన ప్రదేశానికి తరలించగలిగితే తప్పవారు సంరక్షణ పొందలేరు అని డబ్ల్యుహెచ్ఓ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి,ఇప్పుడు అక్కడ పనిచేస్తున్న యుఎన్ మానవతా కోఆర్డినేటర్ డాక్టర్ రిచర్డ్ పీపర్‌కార్న్ జెరూసలేంనుండి మాట్లాడుతూ ఇక్కడ శస్త్రవైద్యులు, ఇతర నిపుణులతోసహా ఇంధనం, విద్యుత్,వైద్యసామాగ్రి, ఆరోగ్య కార్యకర్తల కొరత కారణంగా ఇప్పుడు ఆపరేటింగ్ థియేటర్లు ఉత్తరాన మూసివేయబడ్డాయని అన్నారు. అల్‌అహ్లీ అరబ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్లు, నర్సులు కలిపి దాదాపు 10 మంది సిబ్బంది హాస్పిటల్ గ్రౌండ్‌లోని చర్చిలో ఆశ్రయం పొందుతున్న దాదాపు 80మంది రోగులకు ప్రథమ చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడినవారు, రెండు వారాలుగా శస్త్రచికిత్స కోసం వేచి ఉన్నవారు, ఆపరేషన్ చేయబడ్డవారు ఉన్నారు. వారికి ఆపరేషన్ తర్వాత ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రోగులందరూ కదలలేరు. బతికే అవకాశం కోసం వారికి ఇప్పుడు అర్జెంటుగా యాంటీబయాటిక్స్, ఇతర ఔషధాలు అవసరం ఉంది. నేటికీ గాజాలో 19,667 మంది పాలస్తీనియన్లు



మరణించారని వీరిలో 70శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నట్లు 52,586 మందికిపైగా గాయపడ్డారని ఇంకాచాలా మంది తప్పిపోయారని లేదా శిథిలాల కింద ఖననం చేయబడి ఉండవచ్చని గాజా ఆరోగ్య అధికారులు తెలిపినట్లు యుఎన్‌ఓసిహెచ్‌ఎ (మానవతా వ్యవహారాల సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి కార్యాలయం) తెలిపింది. తీవ్రమైన పోరాటం, విద్యుత్ కొరత,పరిమిత ఇంధనం, అంతరాయం కలిగించిన టెలికమ్యూనికేషన్‌లు గాజాలోని ప్రజలకు ప్రాణాలను రక్షించేసహాయాన్ని అందించడానికి యుఎన్ సంఘటిత ప్రయత్నాలను తీవ్రంగా నిరోధించాయి. పెద్దఎత్తున మానవతా కార్యకలాపాలకు అనుమతించే పరిస్థితులు తక్షణమే పునఃస్థాపించబడాలి అని యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెర్రెస్ తెలిపారు.యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాంతో సహా మనవతావాదులు ప్రచురించిన కొత్తఆహార భద్రతా నివేదిక ప్రకారం గాజాలోని నాలుగు కుటుంబాలలో ఒకటి కంటే ఎక్కువమంది ఆకలిని విపత్తును అనుభవిస్తున్నారని తెలిపింది. సమీకృత ఆహార భద్రత దశవర్గీకరణ (ఐపిసి) నివేదిక నుండి వచ్చిన డేటా ప్రకారం విధ్వంసానికి గురైన ఎన్‌క్లేవ్‌లో తగినంత ఆహారం, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యం, పారిశుధ్య సేవలను పునరుద్ధరించకపోతే కరవు వచ్చే ప్రమాదం ఉందని యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం నిర్ధారించింది. అంతర్జాతీయంగా గుర్తించబడిన శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం ఆకలిసంక్షోభాల తీవ్రత పరిమాణాన్ని నిర్ణయించడానికి ఐపిసి ఫ్లాట్‌ఫారమ్ డేటాను విశ్లేషిస్తుంది.గాజా మొత్తం జనాభాలో దాదాపు 2.2మిలియన్ల ప్రజలు సంక్షోభంతో లేదా తీవ్రమైన ఆహార అభద్రతతో జీవిస్తున్నారని ఈ గణాంకాలు చూపిస్తున్నాయి.గాజాలో కేవలం పావువంతు (26శాతం)మంది (576,600మంది) తమసామాగ్రి, జీవించే సామర్థ్యాలను కోల్పోయారని, ఇప్పుడు విపత్తు ఆకలి (ఐపిసిఫేజ్5) ఆకలిని ఎదుర్కొంటున్నారని ఇది హైలైట్ చేస్తుంది.వారు కోరుతున్న సురక్షితమైన, స్థిరమైన అందుబాటు లేకుండా ఉంటే పరిస్థితి నిరాశాజనకంగా మారుతుందని, గాజాలో ఎవరూ ఆకలి నుండి సురక్షితంగా ఉండలేరు అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిండి మెక్‌కెయిన్ అన్నారు.ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు ఈ భయంకరమైన గణాంకాల వెనుకపిల్లలు, మహిళలు, పురుషులు ఉన్నారు అని డబ్ల్యుఎఫ్‌పి చీఫ్ ఎకనామిస్ట్ ఆరిఫ్‌హుస్సేన్ అన్నారు.ఈ సంక్షోభం సంక్లిష్టత, పరిమాణం, వేగంతో కూడుకున్నది.ఎడ్యుకేషన్ కెనాట్ వెయిట్ అనేది శరణార్థులు, అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన, సంక్షోభ ప్రభావిత పిల్లలకు 'సంపూర్ణ అభ్యాస ఫలితాల'కు మద్దతు ఇచ్చేగ్లోబల్ బిలియన్ డాలర్ ఫండ్. ఎడ్యుకేషన్ అబౌ ఆల్ ఫౌండేషన్ బలహీనమైన, అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, సంఘర్షణలలో సమ్మిళిత, సమానమైన నాణ్యమైన విద్యను అందించడానికి పనిచేస్తుంది. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రెజ్లింగ్ సమాఖ్య కొత్తకమిటీ రద్దు



## ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో తాత్కాలిక ప్యానెల్

### కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** భారత రెజ్లింగ్ సమాఖ్యకు కొత్తగా ఎన్నికయిన కార్యవర్గాన్ని కేంద్రం రద్దుచేస్తున్నటు ప్రకటించింది. అంతేకాకుండా రెజ్లింగ్ సమాఖ్య ప్యానెల్ అన్ని కార్యకలాపాలను తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా ఎన్నికయిన కార్యవర్గం అంతకుముందున్న కమిటీ నియంత్రణలోనే కొనసాగుతుందన్న అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ విధానం క్రీడా స్ఫూతికి వ్యతిరేకమని భావించిన క్రీడాశాఖ కొత్తకార్యవర్గం రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. పాతకార్యవర్గం అదుపులోనే కొత్తకమిటీ కొనసాగడం, అందులోనై ఎక్కడయితే తాము లైంగిక వేధింపులకు గురయ్యామని చెప్పారో అక్కడే ఈ కొత్త కమిటీ కూడా పనిచేయాల్సి రావడంవల్ల విధిగా ఈ కార్యవర్గం రద్దుచేసి కొతనత ప్యానెల్‌ను ఏర్పాటుచేయడం మంచి విధానమనం కేంద్ర క్రీడాశాఖ భావించింది. దీనిపై కొత్త ఛైర్మన్ సంజయ్‌సింగ్ మాట్లాడుతూ తమకు ఇంతవరకూ లిఖితపూర్వక లేఖలు రాలేదన్నారు. ప్రస్తుతం తాను విమానంలో ఉన్నానని, నాకేమీ అందలేదని, లేఖ అందితేనే తాను మాట్లాడగలనని స్పష్టంచేసారు. ఆరుపర్యాయాలు ఎంపిగా కొనసాగుతున్న బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై లైంగిక అభియోగాలు వెల్లువెత్తడంతో ఆయన పదవినుంచి తప్పుకోవాల్సి వచ్చింది. రెజ్లర్లు సుదీర్ఘకాలం నిర్వహించిన ఆందోళనకు తోడు క్రీడాకారులు తమకు ప్రభుత్వంనుంచి వచ్చిన పద్మశ్రీ పురస్కారాలను తిరిగి ఇచ్చివేయడం వంటి నిర్ణయాలతో ప్రభుత్వం తీవ్రంగాపరిగణించింది. ముందు కొత్త కార్యవర్గం సస్పెండ్‌చేసి ప్యానెల్‌ను ఏర్పాటుచేసి జూనియర్ రెజ్లింగ్ సెలక్షన్లను కొనసాగించాలని నిర్ణయించింది.

తాజాగా భారతప్రభుత్వం ఒక తాత్కాలిక ప్యానెల్‌ను ఏర్పాటుచేసి సమాఖ్యను కొనసాగించాలని, కొత్త మేనేజ్‌మెంట్‌ను సస్పెండ్‌చేస్తున్నట్లు భారత ఒలింపిక్ సంఘాన్ని కోరింది. ఒలింపిక్ సంఘం చీఫ్‌కు క్రీడాశాఖ లేఖలు రాసింది. క్రీడాకారుల ఎంపికకోసం ఈ తాత్కాలిక ప్యానెల్‌ను నియమించాలనిసూచించింది. కేంద్ర క్రీడాశాఖ అండర్ కార్యదర్శి తరుణ్ పరీఖ్ సంతకంతో కూడిన ఈ లేఖలో ఇలాంట 'పరిణామాలు రెజ్లింగ్ సమాఖ్య సుపరిపాలన, సమైక్యతకు భంగం తెస్తాయని పేర్కొన్నారు. వెంటనే తక్షణ కార్యాచరణ అవసరమని ఇందుకోసమే దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాసంఘాల్లో క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంచాలనిసూచించారు. రెజ్లర్ సాక్షి మాలిక్ రానున్న జూనియర్ నేషనల్ పోటీలకు అథ్లెట్లఎంపికపట్ల ఆందోళన వ్యక్తం చేసారు.

కొత్త కార్యవర్గం ఎలాంటి కార్యకలాపాలు ప్రారంభించకూడదని ఆదేశాలు జారీచేసారు. జూనియర్ నేషనల్ పోటీలను హడావిడిగా ప్రకటించడంపైనా కేంద్రం సీరియస్‌గా ఉంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ కొత్తకమిటీ ఎలాంటి విధులు చేపట్టకూడదని ఆదేశాలు జారీచేసింది.

కొత్త కమిటీ ఎన్నికకావడం సంజయ్‌సింగ్ ఛీఫ్‌గా రావడంపై రెజ్లర్లుతీవ్రంగా స్పందించారు. ఉన్నత స్థాయి రెజ్లర్లు బజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగట్, వంటి వారంతా తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. బ్రిజ్‌భూషణ్ మిత్రులు, సన్నిహితులు, అనుయాయులు కానీ ఎవ్వరూ ఎన్నికల్లో పోటీచేయకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ బ్రిజ్‌భూషణ్‌కు అత్యంత సన్నిహితు డయిన సంజయ్‌సింగ్ పేరును ప్రకటించడంపై తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది.



## నికెల్ తయారీ ఫ్యాక్టరీలో భారీ పేలుడు 13 మందిమృతి

**జకార్తా, డిసెంబరు 24:** ఇండోనేసియాలోని చైనాకు చెందిన నికెల్ తయారీ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 13 మంది కార్మికులు మృతిచెందారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. సులవేసి ద్వీపంలోని మొరోవాలి ఇండస్ట్రియల్‌పార్కులో ఈ ఘటన జరిగింది. నికెల్ తయారీ యూనట్‌లో పనిజరుగుతుండగా ఒక్కసారిగా భారీపేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో కనీపం 13 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. 38 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలుప్రారంభించింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించింది. మృతుల్లో ఎనిమిది మంది ఇండోనేసియాకు చెందినవారుకాగా ఐదుగురు చైనాకు చెందిన కార్మికులుగా గుర్తించారు. భారీ పేలుళ్లకారణంగా పెద్ద ఎత్తున దట్టమైన పొగలు అలుముకున్నాయి. కొలిమికి మరమ్మతులు నిర్వహించే సమయంలో ఈపేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. అక్కడే ఆక్సిజన్ సిలిండర్స్ కూడా ఉండటంతో మరికొన్ని పేలుళ్ల సంభవించాయమని పార్క్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ నికెల్ తయారీ యూనిట్ ఇండోనేసియా టింగ్‌షాన్ స్టెయిన్‌లెస్ స్టీల్ యాజమాన్యంలో కొనసాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద నికెల్ ఎగుమతిదారు ఇండోనేసియా అన్న సంగతి తెలిసిందే.



## వేదికపైనే గుండెపోటుతో కుప్పకూలిన ఐఐటి ప్రొఫెసర్

**కాన్పూర్, డిసెంబరు 24:** ఐఐటి కాన్పూర్‌లో ఒక విషాదకర సంఘటన జరిగింది. ఒక సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఒక ప్రొఫెసర్ గుండెపోటుకు గురయి అక్కడికక్కడే మృతి చెందారు. రెండురోజులక్రితం జరిగిన ఈ సంఘటనపై అధికారులు స్పందించారు. సమీర్ ఖండేకర్ (53) ఐఐటి కాన్పూర్‌లోసీనియర్‌ప్రొఫెసర్. ఆయన విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్‌గా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా బాధ్యతలునిర్వహిస్తున్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల సమావేశంలో సమీర్ పాల్గొన్నారు. ఆయన వేదికపై ప్రసంగిస్తుండగా ఒక్కసారిగా ఛాతిలోనొప్పి మొదలయింది ఒళ్లంతా చెమటలు పట్టి అస్వస్థతకు గురయ్యారు. ఏంజరుగుతుందో అర్థమయ్యేలోపు నిలుచున్న చోటే కుప్పకూలిపోయారు. దీనితో అక్కడున్నవారంతా షాక్ అయ్యారు. సమీర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయన మృతిపట్ల సహ ప్రొఫెసర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ప్రస్తుతం మృతదేహాన్ని ఐఐటి కాన్పూర్ లోని ఆరోగ్యకేంద్రంలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే సభ్యత్వాన్ని కోల్పోయిన మహారాష్ట్ర కాంగ్రెస్ మాజీ మంత్రి సునీల్ కేదార్

**నాగ్‌పూర్, డిసెంబరు 24:** మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు (ఎన్‌డిసిసిబి)లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కేసులో దోషిగా నిర్ధారణ కావడంతో కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి సునీల్ కేదార్ మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి అనర్హతకు గురయ్యారు. రాష్ట్ర లెజిస్లేటివ్ సెక్రటేరియట్ ఈ మేరకు గెజిట్ ఉత్తర్వు జారీ చేసింది. రాజ్యాంగంలోని 19(1) అధికరణ, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 కింద. ఎమ్మెల్యేను దోషిగా నిర్ధారించిన డిసెంబరు 22 నుంచి ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు అమలులోకి వచ్చినట్లు తెలిపింది.

## జెఎన్-1 కొవిడ్‌కు వ్యాక్సిన్ అదనపు డోస్ అవసరంలేదు



### ఇన్‌సాకాగ్ చీఫ్ డాక్టర్ ఎన్‌కె అరోరా

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** దేశంలో వెలుగు చూసిన కొవిడ్ కొత్త ఉపరకం జెఎన్-1 కోసం అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదని సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్‌సాకాగ్) చీఫ్ డాక్టర్ ఎన్‌కె అరోరా తెలిపారు. అయితే, ఈ ఉపరకం వ్యాపించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో వెలుగుచూసిన ఉపరకానికి, దీనికి వ్యాధి లక్షణాల్లో పెద్దగా వ్యత్యాసం లేదన్నారు.

'60 యేళ్లు, ఆపై వయసు వారితోపాటు కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స తీసుకుంటున్న వారు, ఒకటి కంటే ఎక్కువ వ్యాధులతో బాధపడుతున్న వారు ఆ ఉపరకంతో అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటివరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే.. ఇకపై తీసుకోవడం మేలు. దీనికి అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదు. ప్రతివారం దేశంలో కొత్త ఉపరకం వస్తుందనే వార్తలు వింటూనే ఉన్నాం. ఇప్పటి వరకు సుమారు 400కుపైగా ఉపరకాలను గుర్తించాం. ఇవి మార్పు చెందుతూనే ఉన్నాయి. ఒమిక్రాన్ రకం వల్ల కలిగే జ్వరం, జలుబు, దగ్గు, గొంతు మంటతోపాటు వాంతులు, తీవ్రమైన ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి. వీటి నుంచి రెండు లేదా ఐదు రోజుల్లో కోలుకోవచ్చు. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్‌కు సంబంధించి 22 కేసులు వెలుగు చూడటంతో పలు రాష్ట్రాల్లో కొవిడ్ పరీక్షలను పెంచారు. కానీ, వీటిలో ఎక్కువగా ఆస్పత్రిలో చేరాల్సి న అవసరం రాలేదు. కాబట్టి, ఈ ఉపరకం గురించి ప్రజలు ఆందోళన చెందకుండా.. అప్రమత్తంగా ఉండే దీని వ్యాప్తిని తేలిగ్గా అడ్డుకోవచ్చు' అని అరోరా తెలిపారు.

జెన్-1 ఉపరకంపై సీనియర్ పల్మనాలజిస్ట్, ఎయిమ్స్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ రణదీప్ గులేరియా సైతం ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఈ ఉపరకం వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ.. మనిషి శరీరంపై పెనుప్రభావాన్ని చూపడం లేదు. తరచుగా చేతులు శుభ్రం చేసుకోవడం, దగ్గు వచ్చినప్పుడు చేతులను అడ్డుగా పెట్టుకోవడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలి. జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లొద్దు' అని గులేరియా సూచించారు. దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 752 కేసులు నమోదు కాగా.. నలుగురు మృతి చెందారని శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈస్థాయిలో కేసులు పెరగడం.. మే 21 తర్వాత ఇదే తొలిసారి.



## మానవ అక్రమ రవాణా అనుమానంతో ఫ్రాన్స్‌లో విమానం నిలిపివేత

### న్యాయమూర్తి ముందుకు ప్రయాణికులు!

**పారిస్, డిసెంబరు 24:** మానవ అక్రమ రవాణా జరుగుతుందనే అనుమానంతో పారిస్ అధికారులు అదుపులోకి తీసుకున్న 303 మంది ప్రయాణికులను ఆదివారం స్థానిక న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చనున్నారు. ఈ మేరకు విమానాశ్రయంలోనే న్యాయవిచారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సోమవారం వరకు ప్రయాణికులను న్యాయమూర్తి విచారించనున్నారు. ఫ్రాన్స్ చట్టాల ప్రకారం.. విదేశీయులను ఫ్రెంచ్ సరిహద్దు పోలీసులు నాలుగు నుంచి ఎనిమిది రోజుల వరకు తమ ఆధీనంలో ఉంచుకోవచ్చు. తప్పనసరి పరిస్థితుల్లో గరిష్ఠంగా 26 రోజులకు మించి విదేశీయులను తమ అదుపులో ఉంచుకోకూడదు. ఈ నేపథ్యంలో వారిని గమ్యస్థానాలకు పంపాలా? తిరిగి వెనక్కి పంపేయాలా అనేది న్యాయమూర్తి నిర్ణయిస్తారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. 'గతంలో ఫ్రాన్స్‌లో ఇలా జరిగిందో లేదే నాకు తెలియదు. కానీ, ఇది త్వరగా పరిష్కరించాలల్సిన సమస్య. ఎందుకంటే తగిన ధ్రువపత్రాలు లేకుండా విదేశీయులను ఎక్కువ రోజులు అదుపులో ఉంచేందుకు ఫ్రాన్స్ చట్టాలు అనుమతించవు. ఇక వారి భవితవ్యం న్యాయమూర్తి తీర్పుపై ఆధారపడి ఉంటుంది' అని ఫ్రాంకోయిస్ ప్రొక్యూర్ అనే న్యాయవాది తెలిపారు. మరోవైపు వీరిలో కొద్ది మంది ప్రయాణికులు శరణార్థులుగా ఆశ్రయం పొందేందుకు దరఖాస్తు చేకున్నట్లు సమాచారం.

రొమేనియాకు చెందిన లెజెండ్ ఎయిర్‌లైన్స్ విమానం గురువారం దుబాయి నుంచి నికరాగువాకు వెళుతూ ఇంధనం కోసం పారిస్‌కు 150 కిమీ దూరంలో ఉన్న వాట్రీ విమానాశ్రయంలో ఆగింది. మానవ అక్రమ రవాణా జరుగుతోందని సమాచారం అందడంతో ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. విమానంలోని 303 మంది ప్రయాణికుల్లో భారతీయులే అత్యధికం. వారిలో 13 మంది మైనర్లు అని స్థానిక పత్రిక వెల్లడించింది.

అమెరికా లేదా కెనడాలోకి అక్రమంగా ప్రవేశించేందుకుగాను సెంట్రల్ అమెరికాకు చేరుకునే ప్రణాళికలో భాగంగా వీరంతా నికరాగువాకు వెళ్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో న్యాయ విచారణ తర్వాత ప్రయాణికుల భవితవ్యం తేలనున్నది.

## ఉగ్ర కాల్పుల్లో విశ్రాంత పోలీస్ అధికారి మృతి



**శ్రీనగర్, డిసెంబరు 24:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి కాల్పులకు తెగబడ్డారు. ఒకమసీదులో ప్రార్థన చేసుకుంటున్న విశ్రాంత పోలీస్ అధికారిని దారుణంగా హత్యచేసారు. ఈ ఘటన బారాముల్లా జిల్లాలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మహనమద్‌షఫీ మీర్ విశ్రాంతసీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆయన నేటి ఉదయం స్థానిక మసీదులో ప్రార్థనచేస్తుండగా అక్కడికి చేరుకున్న కొందరు ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. ఈప్రమాదంలో మహ్మద్ అక్కడికక్కడే మృతిచెందాడు. దీనితో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆప్రాంతాన్ని అధీనంలోకి తీసుకున్నాయి.

పోలీసులు కేసునమోదుచేసి ఈఘటనపై దర్యాప్తుచేపట్టారు. గతనెల శ్రీనగర్‌లో ఒకపోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇదిలా ఉండగా పూంచ్ జిల్లాలోజవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కాప్రణాళికతో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన సంగతి తెలిసిందే.

ఈ దాడికి పాల్పడిన ముష్కరులకోసం భద్రతా దళాలు ముమ్మరవేట సాగిస్తున్నాయి. మరోవైపు పూంచ్‌సెక్టార్‌లో దాదాపు 25నుంచి 30 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనావేస్తోంది. రెండురోజులక్రితమే నలుగురు ఉగ్రవాదులు భారీ ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దును దాటేందుకు యత్నించారు. వీరిని గుర్తించిన భద్రతా సిబ్బంది అప్రమత్తం అయి కౌంటర్ ఆపరేషన్‌చేపట్టడంతో ఒక ఉగ్రవాది మరణించాడు.

## ప్రాణాలకు తెగించి బిడ్డలను రక్షించుకున్న మాతృమూర్తి

**పాట్నా, డిసెంబరు 24:** తన ఇద్దరు బిడ్డలను రక్షించుకునేందుకు ఓ తల్లి తన ప్రాణాలనుసైతం పణంగాపెట్టి కాపాడుకుంది. రైల్వేఫ్లాట్‌ఫాంనుంచి రైలు పట్టాలపై పడిపోయిన ఇద్దరుపిల్లలతోకలిసి ఒక తల్లిపడిపోయింది. అప్పుడే రైలు కదలడంతో ఇద్దరు పిల్లలను పట్టాలమధ్యలోపెట్టి వారిపై పడుకుంది. వెంట్రుక వాసిలో ప్రాణాలనుంచి పిల్లలను రక్షించింది. ఈ ఘటన బీహార్‌లోని బార్హ్వ స్టేషన్‌లో జరిగింది. ఈ తల్లిచేసిన సాహసాన్ని విడియోతీసిన నెటిజన్లు నెట్‌లో అప్‌లోడ్ చేయడంతో వైరల్ అవుతోంది.

బార్హ్వ రలైవ్వేస్టేషన్‌లో విక్రమశిలా ఎక్స్‌ప్రెస్‌కోసం వేచి ఉంది. తీరా రైలు వచ్చినతర్వాత రైలు ఎక్కేందుకు ప్లాట్‌ఫామ్‌పై ఉన్నప్రయాణీకులు ఎగబడ్డారు. దీనితో ఆమహిళ తన ఇద్దరుపిల్లలతో సహా ఆ గుంపులో ఇరుక్కునిపోయి అక్కడినుంచి జారీ పట్టాలపై పడిపోయింది. అప్పుడే రైలు కూడా కదలడం ప్రారంభించడంతో ఆందోళనతో తన బిడ్డలను పట్టాలమధ్యలోకి నెట్టివేసి తానుకూడా వారిద్దరపైనా పడుకుండిపోయింది. రైలు వారిపై నుంచి పూర్తిగా వెళ్లిపోయేంతవరకూ అలాగే ఉండిపోయింది. రైలు వెళ్లిపోయాకా తోటిప్రయాణీకులు ఆమహిళ ఆమె ఇద్దరు పిల్లలను సురక్షితంగా ప్లాట్ ఫామ్‌పైకి తీసుకువచ్చారు. ఈ దృశ్యాలు ఇపుడు నెట్‌లో వైరల్ అవుతున్నాయి.

## భద్రతా లోపం సంఘటనపై తొలిసారి స్పందించిన ఎంపి ప్రతాప్‌సింహా



**మైసూరు, డిసెంబరు 24:** పార్లమెంటులోకి చొరబడిన ఇద్దరు ఆగంతకులకు పాస్‌లు జారీచేసిన లోక్‌సభ సభ్యుడు మైసూరు ఎంపి ప్రతాప్‌సింహా ఈ ఘటనపై తొలిసారి స్పందించారు. తాను దేశభక్తుడినా లేక దేశద్రోహినా అనేది 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలే నిర్ణయిస్తారన్నాడు. ఆదివారం మైసూరులో మీడియాతో మాట్లాడిన ఎంపి తనపై వచ్చిన ఆరోపణలపై నిర్ణయాధికారి దేవుడికి, తన రచనలు చదివే పాఠకులకే వదిలివేస్తున్నట్లు తెలిపారు. ప్రతాప్‌సింహా దేశద్రోహా, దేశభక్తుడా అనేది మైసూరు కొండల్లో వెలిసిన చాముండేశ్వరి మాతకు, బ్రహ్మగిరిలో వెలిసిన కావేరి మాతకు, గత 20 ఏళ్లుగా కన్నడనాట నా రచనలు చదివే పాఠకులకు మైసూరు ప్రజలకు తెలుసు. జాతీయ వాదం విషయంలో నా వైఖరిపై 2024 లోక్‌సభ ఎన్నికల్లోనే ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. ఈ విషయంలో ఇంతకుమించి ఏమీ మాట్లాడాలనుకోవడంలేదని అన్నాడు. మరోవైపు ఈ కేసులో బిజెపి ఎంపి సింహా వాదనను పోలీసులు రికార్డుచేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం వెల్లడించారు. ఈనెల 13వ తేదీ ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ గ్యాలరీనుంచి వెల్‌లోకిదూకి పొగబాంబులను విడుదల చేసారు. ఆ ఇద్దరికీ బిజెపి ఎంపి ప్రతాప్ సింహా పేరుతోజారీచేసిన పాస్‌లతోనే సభలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. దీనితో ఆయన్ను కూడా విచారించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈ క్రమంలో దాడిజరిగిన రోజే ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి తన వాదనను వినిపించారు. దర్యాప్తు బృందానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈకేసులో ఇప్పటివరకూ ఏడుగురు నిందితులను ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. వీరిలో పార్లమెంటులోకి వచ్చిన మనోరంజన్, సాగర్‌శరన్‌లతో పాటు వెలుపల అలజడి సృష్టించిన అమోల్ ధన్‌రాజ్‌శిండే, నీలమ్‌దేవిలను పటియాలా హౌస్‌కోర్టు జనవరి 5వరకూ పోలీసుల కస్టడీకి ఇచినచంది. ప్రధాన సూత్రధారిగా అనుమానించిన లలిత్‌ఝా ధ్వంసంచేసిన ఆధారాలను కూడా పోలీసులు సేకరించారు.

## ఎర్ర సముద్రంలో మరిన్ని నౌకలపై డ్రోన్ దాడులు



**వాషింగ్టన్, డిసెంబరు 24:** లైబీరియా పతాకంతో భారత్‌కు వస్తున్న నౌకపై జరిగిన దాడికి కారణమైన డ్రోన్ ఇరాన్ భూభాగం నుంచి బయలుదేరిందని అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ తెలిపింది. ఇటీవల ఎర్ర సముద్రంలో ఇరాన్ మద్దతున్న యెమెన్‌లోని హౌతీ రెబల్స్.. వాణిజ్య నౌకలపై తరచూ దాడులు చేస్తున్న విషయం విదితమే. అయితే, శనివారం జరిగిన దాడి మాత్రం గుజరాత్ తీరానికి సమీపంలోని అరేబియా సముద్రంలో జరగడం గమనార్హం. ఈ నేపథ్యంలో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడుల పరిధి ఎర్ర సముద్రాన్ని దాటినట్టయిందని పెంటగాన్ పేర్కొంది.

గుజరాత్‌లోని వెరావల్ తీరానికి 200 నాటికల్ మైళ్ల దూరంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌక ఎంవి కెమ్ ప్లూటోపై శనివారం డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. వెంటనే భారత కోస్ట్‌గార్డుకు చెందిన గస్తీ నౌక ఐసిజిఎస్ విక్రమ్, పి-81 మారిటైమ్ పెట్రోలింగ్ విమానం ఘటనా స్థలానికి వెళ్లాయి. వాణిజ్య నౌకలో మంటలను ఆర్పివేశాయి. ఈ ప్రమాదం నుంచి నౌకలోని 21 మంది భారతీయులతోపాటు మొత్తం 22 మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.

హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ నేరుగా నౌకలను లక్ష్యంగా చేసుకుంటోందని పెంటగాన్ బహిరంగంగా ఆరోపించడం ఇదే తొలిసారి. తాజాగా దాడికి గురైన నౌక లైబీరియన్ జెండాతో వస్తోందని తెలిపింది. ఇది డచ్ సంస్థకుచెందినదని పేర్కొంది. కానీ, ప్రస్తుతం అది జపాన్‌కు చెందిన ఓ కంపెనీ నిర్వహణలో ఉన్నట్లు వెల్లడించింది. అయితే, ఈ నౌకకు ఇజ్రాయెల్‌తో సంబంధం ఉందని.. రసాయనాలు, దానికి సంబంధించిన ఉత్పత్తులతో కూడిన ట్యాంకర్లను తీసుకెళ్తోందని మారిటైమ్ సెక్యూరిటీ సంస్థ ఆంబ్రే పేర్కొంది. మరోవైపు ఎంవి కెమ్ ప్లూటో.. ఇజ్రాయెల్ వ్యాపారవేత్త ఇడన్ ఓఫర్‌కు చెందినదని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. కానీ, ఇప్పటి వరకు నౌకపై దాడికి బాధ్యత వహిస్తూ ఎవరూ ఎలాంటి ప్రకటనలు చేయలేదు.

**మరో రెండు వాణిజ్య నౌకలపైనా దాడి..**

మరోవైపు ఎర్ర సముద్రంలో మరో రెండు వాణిజ్య నౌకలపై కూడా డ్రోన్ దాడి జరిగింది. అందులో గాబన్ జెండాతో వస్తోన్న నౌక ఒకటి ఉంది. ఎంవి సాయిబాబా పేరిట భారత్‌లోనూ ఈ నౌక రిజిస్టర్ అయింది. అయితే, ఇది భారత జెండాతో వస్తున్నట్లు మొదట అమెరికా సైన్యం పొరబడి ప్రకటన చేసింది. యెమెన్‌లోని హౌతీ రెబెల్స్ నియంత్రణలోని భూభాగం నుంచి వచ్చిన డ్రోన్‌లే ఈ దాడికి కారణమని తెలిపింది.

అయితే ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని పేర్కొంది. మరోవైపు నార్వే జెండాతో ఉన్న ఎంవి బ్లామనెన్‌పై కూడా హౌతీలు దాడి చేసినట్లు అమెరికా తెలిపింది. అలాగే, అమెరికా యుద్ధ నౌక యుఎస్ఎస్ లబూన్‌పై కూడా కొన్ని డ్రోన్‌లు దాడికి యత్నించాయి. కానీ, వాటిని ఆ యుద్ధనౌక కూల్చివేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్‌కామ్ వెల్లడించింది. దీంతో అక్టోబరు 17 తర్వాత వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల సంఖ్య 15కు చేరినట్లు పేర్కొంది.

## దేశంలో కరోనా తాజా కేసులు-656 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 656 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,08,620కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,545మంది కోలుకోగా 3742మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,333కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# వైఎస్‌పై ఆయన కుటుంబానికి ప్రేమ, గౌరవం, మర్యాద లేదు



## ఎన్టీఆర్ కుటుంబాన్ని చూసి నేర్చుకోండి

## జగన్, షర్మిలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం:** వైఎస్‌పై ఆయన కుటుంబానికి ప్రేమ, గౌరవం, మర్యాద లేదని అదంతా ఒక నటనేనని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ షర్మి లపై టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ వైఎస్ సీఎం కాక ముందు ఆర్థిక పరిస్థితి ఎలాంటిది తెలుసునని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాక జగన్ అంచెలంచెలుగా ఎదిగాడన్నారు. ఏపీలో ఏ స్కీం పెట్టిన వైఎస్సార్ పేరు ఉం టుందన్నారు. మనమంతా జగన్, షర్మిలకి వైఎస్ అంటే ఎంతో ప్రేమ అనుకుంటామని, అదంతా ఒక నటనేనని ఎద్దేవ చేశారు. ఆనం వైఎస్సార్ లేకపోతే వైసీపీ ఉండా అని ఆనం ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు మాత్రమే ఆయన్ని వాడుకుంటారని, ఊరూరా ప్రజలే విగ్రహాలు పెట్టారన్నారు. వైఎస్ కుటుంబం రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక ఆయన కోసం ఏమి చేశారని వారిద్దరిని ఆనం సూటిగా ప్రశ్నించారు. వైఎస్సార్ ఫౌండేషన్ పెట్టారు, కానీ వైఎస్ పేరుతో ప్రజలకి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. కనీసం ఆయన జయంతి వర్ధంతులకు కూడా ప్రభుత్వ సొమ్మే వాడేస్తున్నారని ఆరోపించారు. జగన్, షర్మిలకి సిగ్గుందా అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. కనీసం వైఎస్ పేరుతో ఒక్క ఆసుపత్రి అయినా కట్టించారా అని ప్రశ్నించారు. తండ్రిని రోడ్డు మీద పెట్టి రాజకీయం చేసే దుర్మార్గులు మీరని మండిపడ్డారు. ఎన్టీఆర్ కుటుంబాన్ని చూసి నేర్చుకోండని, భవతారకం ఆసుపత్రి రూ.500కోట్లు టర్నోవర్ చేసి ప్రజలకి సేవ చేసిందని ఆనం హితవు పలికారు. గండిపేటలో స్కూల్, గుంటూరు, వైజాగ్‌లో బ్లడ్ సెంటర్లు, పలు ప్రాంతాల్లో కాలేజీలు, స్కూళ్లు పెట్టారని, ఎన్టీఆర్‌పై నందమూరి, నారా వారికి ఉండే అభిమానం, ప్రేమ వెలకట్టలేనిదన్నారు. వైఎస్సార్ పేరుతో ఏదో ఒకటి చేయండి, మీరు మారండి, వాటే బ్లడీ షేమ్ అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. చివరగా మంత్రి రోజాపై సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నిల్లో మా అక్క రోజాకి టిక్కెట్టు ఇవ్వాల్సిందేనని లేదంటే మేము ధర్నా చేస్తాం జగన్ అంటూ చురకలంటించారు. ప్రశాంత్ కిషోర్ తప్పు తెలుసుకున్నా డన్నారు. మీ వల్ల ఏపీ సర్వనాశనమైందని బాధపడుతున్నాడని, అందుకే తాను చేసిన పాపాన్ని సరిచేసుకోవాలని అనుకున్నారని చెప్పారు. ఆ వెంకటేశ్వరస్వామే పీకేని పంపిం చినట్టు అనిపించిందని పేర్కొన్నారు.

# ప్రజలకు అండగా సిఎం జగన్: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## కుప్పంలో ఘనంగా కనకదాస జయంతి



కుప్పంలో కనకదాస జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కుప్పం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** రెండేళ్ల కరోనా వచ్చినా, కష్టనష్టాలు వచ్చినా రాష్ట్ర ప్రజలకు అండగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని రాష్ట్ర అటవీ,గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో కురబ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్స వాల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తాను యాభై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని ఇలాంటి కార్యక్రమం చూడలేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు చెప్పిన హామీలను, సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నేత సిఎం జగన్ అని పేర్కొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బిసిలకు ప్రాధాన్యత కల్పిం చారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా కురబకులస్తులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్య మంత్రిగా ఉన్నా కుప్పంకు నీళ్లివ్వలేదని, కుప్పం ప్రజలను పట్టించుకోలేదన్నారు. త్వరలోనే హంద్రీ- నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలను కుప్పం ప్రజలు, రైతులకు అందిస్తామని ముఖ్యమంత్రి దీన్ని ప్రారంభిస్తారన్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతు, డ్వాక్రా,బంగారు రుణాలు మాఫీ తదితర 600హామీలిచ్చి చంద్రబాబు మరిచార న్నారు. వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంత్రిగా తాను గ్రామ పంచాయతీల్లో తిరుగుతున్నానని కుప్పంలో ఓ పది పంచాయతీలు అయినా చంద్ర బాబు తిరిగారా అని ప్రశ్నించారు. ఎన్నికలకు సంసిద్ధం కావాల్సి ఉందని జగన్‌ను మరలా సిఎం చేసేం దుకు కుప్పం ప్రజలు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కుప్పం ఎమ్మెల్యేగా భరత్, చిత్తూరు ఎంపిగా రెడ్డెప్పలను ఆశీర్వ దించి గెలిపించాలని కోరారు.

**కురబలను గుర్తించింది సిఎం జగనే.. : ఎంపి గోరంట్ల మాధవ్ :** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ కురబలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కురబకుల స్తుల్లో విద్య ఆవశ్యకత ఎంతో అవసరమన్నారు. కురబకులాలు పేదరికంలో ఉన్నాయన్నారు. సిఎం జగన్ బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల పిల్లలు బాగా చదువుకునేలా నాడు-నేడు కార్యక్రమం చేపట్టి పాఠశాలల్లో ఆంగ్ల బోధన చేయి స్తున్నారన్నారు. కురబలు అన్ని మతాలు, కులాలతో సఖ్యతగా ఉండాలన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కురబలను గుర్తిం చలేదని, అదే సిఎం జగన్ తనకు ఎంపి పదవి, ఇద్దరికి ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించార న్నారు. కురబలు వైకాపాకు రుణపడి అండగా ఉంటామన్నారు. కుప్పంలో భరత్ గెలుపుకు సంపూర్ణసహకారం అందిస్తామన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది కృష్ణమూర్తి మాట్లాడుతూ కురబకులస్తులు కనకదాస విగ్రహం ఏర్పాటుకు కన్నకలలు నిజమయ్యాయన్నారు. కురబలపై సిఎం జగన్ ప్రేమ చూపుతున్నారని కురబలు ముందుండి వైఎస్సార్సీకి మద్దతు పలకాలని, కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ కుప్పంలో ప్రజల కష్టాలు తీర్చేందుకు తాను ముందు నిలబడతానన్నారు. బిసిలకు ప్రాధాన్యత ఇచ్చింది సిఎం జగనేన న్నారు. బిసిలంతా ఏకమైతే ఎదుటి వ్యక్తి ఎంత బలవంతుడైనా ఢీకొట్టగలమని పేర్కొన్నారు. అనంతరం తలలపై టెంకాయలు పగలగొట్టే కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమాల్లో చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివా సులు, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, రాష్ట్ర నేత కృష్ణమూర్తి, బైరెడ్డిపల్లి ఎంపిపి రెడ్డెప్ప, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, సంఘ నేతలు ఆరేళ్ల జయప్ప, శ్రీనివాసులు, మోహన్‌బాబు, వెంకటరామేగౌడు, చలపతి, రామప్ప, సంపంగి, మునిరత్నంగౌడు, వేణుగో పాల గౌడు, మంజునాథ్, సురేష్, రమేష్, చంద్రప్ప, ఆనంద్, కురబ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటలో వివాదం: బాలుడి మృతి

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** ఆటలో ఏర్పడిన చిన్న వివాదం చివరకు బాలుడి మరణా నికి దారి తీయగా, మరొక బాలుడు నిందితుడిగా మారిన వైనం నెల్లూరు నగరంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన షేక్ ఫరీద్(14) 9వ తరగతి చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన మరో బాలుడుతో ఫరీ ద్‌కు చిన్నపాటి గొడవలు ఉన్నాయి. ఫరీద్ ప్రవ ర్తనపై అతని తల్లిదండ్రులకు తరచూ ఫిర్యాదు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసిఅందరూ స్థానిక సత్యనారాయణపురంలోని ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ ఆడుతుం డగా ఇద్దరి మధ్య చిన్న వివాదం ఏర్పడింది. ఈ వివాదంలో కోపోద్రిక్తుడైన బాలుడు ఫరీద్ ఛాతిపై బలంగా గుద్దాడు. దీంతో ఫరీద్ ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు. విషయం తెలుసు కున్న కుటుంబసభ్యులు ఫరీద్‌ని నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సమా చారంఅందుకున్న నవాబుపేట పోలీసులు సంఘ టనస్థలానికి చేరుకుని విచారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

# ఆడుదాం ఆంధ్రతో ప్రతిభకు పురస్కారం

## ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో యువతలో దాగిన ప్రతిభకు ఉజ్వల భవిష్యతు ఉంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయం నుండి చిల్లకల్లు కూడలి వరకు ఈనెల 26వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే ఆడుదాం ఆంధ్ర మారథాన్ ర్యాలీ నిర్వహణ సందర్భంగా ఆదివారం నిర్వహించిన అవగాహన ప్రదర్శనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహింపజేస్తు న్నారన్నారు. ఈనెల 26వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 47రోజులపాటు క్రీడా సందడి కొనసా గుతుందన్నారు. 15 ఏండ్ల వయసు పైబడిన బాలబాలికలందరూ ఈక్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఇప్పటికే అన్ని సచి వాలయాలకు ఆడుదాం ఆంధ్ర కిట్లను అందిం చామన్నారు. కాగా కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మినీ వాటర్ పౌంటేన్ పనుల పరిశీలన**

పట్టణంలోని ప్రభుత్వవైద్యశాల ప్రవేశ ద్వారం వద్ద అద్భుతంగా తీర్చిదిద్దుతున్న మినీ వాటర్ పౌంటేన్ పనులను ప్రభుత్వవిప్ ఉదయభాను ఆదివారం పరిశీలించారు. రూ.12 లక్షల నిధు లతో ఈ పౌంటేన్ నిర్మాణ ంజరుగుతుందని, అలాగే ఆసుపత్రికి ఇన్ ఔట్ గేట్ల నిర్మాణం, అంతర్గత సిసి రోడ్డు, క్యాంటీన్ తదితర అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తికానున్నా యన్నారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, తిరుపతమ్మ దేవస్థాన కమిటి ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు (వాసు), ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి సూరిబాబు, పార్టీ నాయకులు మండవ శ్రీనివాసగౌడ్, కాంట్రాక్టర్ టి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.




ఆడుదాం ఆంధ్ర ర్యాలీలో ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను




స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి బయలుదేరిన డ్రీమర్స్ స్విమ్మర్స్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు

# ఈతల పోటీలకు కర్నూల్ తరలివెళ్లిన జగ్గయ్యపేట డ్రీమర్స్, కృష్ణా స్విమ్మర్స్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** కర్నూల్‌లో జరుగు ఏపి స్టేట్ మాష్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి డ్రీమర్స్ స్విమ్మర్స్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు తరలివెళ్ళారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జా తీయ స్థాయి ఈతల పోటీల్లో పాల్గొంటూ తిరుగులేని ఆధిపత్యం సాధిస్తూ పతకాల పంట పండిస్తున్న స్విమ్మర్లు కర్నాల్‌లో ఆదివారం జరిగిన 6వ స్టేట్ కాంపిటేషన్స్‌లో విజయఢంకా మోగించేందుకు తగిన శిక్షణ పొందారు. 17 మంది పురుషులు, 14 మంది మహిళలు పోటీ లకు తరలినట్లు స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్ఏ) వ్యవస్థాప కులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్య క్షులు మందడపు శ్రీనివాసరావు, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ తెఇపారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సహకారంతో రాంకో సిమెంట్స్ యాజమాన్య ప్రోత్సాహంతో పోటీల కు వెళ్ళినట్లు వారు తెలి పారు. కాగా ఆదివారం రాత్రి కడపటి సమాచారం అందేసరికి స్విమ్మర్లు మొత్తం 93 పతకాలు కొల్లగొట్టి కొత్త రికార్డు సృష్టించారు. పూర్తి వివరాలు అందాల్సి వుంది.

# తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యా ర్థం దక్షిణ మధ్య రైల్వే ఈ నెల 27 నుంచి హైదరాబాద్, తిరుపతి, కాకినాడల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27న, హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07449 ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 6:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:45 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరా బాద్ వెళ్లే నెంబర్ 07450 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న, గురువారం సాయంత్రం 5:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో సికింద్రాబాద్, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబ్‌బాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 29న, శుక్రవారం హైదరా బాద్ నుంచి తిరుపతికి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు తిరుపతి చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 30న శనివారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రాత్రి 8:25 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి మరుసటి రోజుఉదయం 8:50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే నెల 29న శుక్రవారం హైదరాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్07451 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 8:30 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 8:00 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07452 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న, శనివారం రాత్రి 9:00 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో సికింద్రాబాద్, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబా బాద్, ఖమ్మం, రాయనపాడు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్ లో నిలుస్తాయి.

# దుర్గమ్మ సేవలో కేంద్ర ఎన్నికల ఉపకార్యదర్శి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** దుర్గ మ్మను ఆదివారం కేంద్ర ఎన్నికల ఉప కార్యదర్శి సంతోష్ అజ్మీరా దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



కేంద్ర ఎన్నికల ఉప కార్యదర్శి సంతోష్ అజ్మీరాకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సంధర్భంగా సూర్యారాధన నిర్వహిం చారు. సూర్యనమస్కారాలు, అరుణపారాయణ, ఆదిత్యహృదయంపఠిస్తూ అర్చకస్వాములు పూజ లు నిర్వహించి ధూప,దీపనైవేద్యాలు సమర్పిం చారు.భక్తులకు తీర్థప్రసాద వితరణగా వించారు.

**వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం:** భక్తులందరి జయ జయ ధ్వానాల నడుమ అలనాటి శ్రీ సీతారామ కళ్యాణోత్సవ క్రతువును వేదపండితులు నయన మనోహరంగా నిర్వహిం చారు. జై శ్రీరామ్ అంటూ భక్తులు పాల్గొన్న భక్తజనం భక్తిపారవశ్యంతో కళ్యాణాన్ని వీక్షిం చారు. పూర్ణానందంపేట శ్రీ కోదండరామ శ్రీ దాసాంజనేయ స్వామివార్ల దేవాలయంలో పండితులు రాఘవగోపీ, షణ్ముఖశర్మ, జనార్ధన్ భట్టార్, వెంకటరమణ శర్మ, సూర్యనారాయణ శర్మ, శంకరశర్మల నేతృత్వంలో అంగరంగవైభ వంగా జరిగిన ఈ కళ్యాణక్రతువులో భక్తులు అశేషంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు రాఘవగోపి మాట్లాడుతూ సోమవారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లకు పూలంగి సేవ నిర్వహించి శ్రీ విష్ణుసహస్ర నామ పారాయణం, హనుమాన్‌చాలీసా, హారతి, తీర్థప్రసాదగోష్ఠి, అన్న ప్రసాద వితరణ జరుగుతాయన్నారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నిత్యపూజలైన ఖడ్గమాలార్చన, లక్ష కుంకు మా ర్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతిక ళ్యాణం, ఇతర సేవలు అన్ని యాధావిధిగా అర్చ కస్వాములు నిర్వహించారు.ఆదివారం సంద ర్భం గా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దుర్గ మ్మ ను దర్శించుకున్నారు.ఇఓ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండాచర్యలుతీసుకున్నారు.

**అలరించిన విదేశీ వనిత నృత్యార్చన:** దుర్గమ్మఆలయంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ఆదివారం సింగపూర్‌లో జన్మించి చైనా మూలాలు కలిగిన 62 సంవత్సరాల మెడికల్ థెరపిస్ట్ వైవీన్ లాయ్ స్యూపింగ్ భరతనాట్య ప్రదర్శన చేసికరాతళ ధ్వనులు అందుకున్నారు.



నృత్యంతో అలరిస్తున్న సింగపూర్ కళాకారిణి

# మనసు-శ్వాసల పుట్టుక ఒక్కచోటునే..ఈ అనుభవమే ధ్యానం

## శ్రీగురుధామ్ వ్యవస్థాపకుడు గెంటేల వెంకటరమణ



పత్రీజీ ధ్యాన మహాయాగ ధ్యానమహోత్సవ వేదికపై గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులును సన్మానిస్తున్న నిర్వాహకులు.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మన సు-శ్వాస ఒక్కచోటనే పుడుతున్నాయన్న సూక్ష్మ రహస్యాన్ని తెలుకోవటమే ధ్యాన ప్రక్రియలోని అంతర్యమని శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, గెం టేల వెంకటరమణ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ పరిధిలో గల కైలాసగిరి పత్రీజీ శక్తిస్థల్‌లో ది పిరమిడ్ స్పిరిచ్యువ్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన పత్రీజీ ధ్యాన మహాయాగం ధ్యాన మహోత్సవ శ్రీసరస్వతిసభా ప్రాంగణంలోని వేదికపై శనివా రం రాత్రి జరిగిన గురుసన్నిధి కార్యక్రమంలో వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని అనుగ్రహ భాషణచేశారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు, జగ్గయ్య పేట, తక్కెళ్ళ పాడు, గండ్రాయి, గౌరవరం, కొన కంచి, వరం గల్, హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల నుంచి శ్రీగురుధామ్ భక్తబృందం పెద్ద సంఖ్యలో ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకట రమణ సభలో ప్రసంగిస్తూ శ్వాసమీద ధ్యాస పెట్టాలనే ప్రక్రియలో మనసు, శ్వాసల పుట్టుకస్థానం ఒక్క టేననేది గ్రహించాలన్నారు. మనకు మెలకువ వచ్చాక జరిగే సమస్త క్రియలు ఎక్కడ ఉన్నాయో వాటన్నింటికీ మూలమైనది, వాహకంగా ఉండేది మనసేనన్నారు. ధ్యాసను చూశాక మన స్వరూ పం మనకి అనుభవంలోకి వచ్చిన తర్వాత అక్క డి నుండి ధ్యానం ఆరంభం అవుతుం దన్నారు. శరీర స్పృహ, పరిసరాల స్పృహ పో యినప్పుడు ధ్యాన ప్రవాహ ప్రయత్నం జరు గుతుందన్నారు. మన మనసులోనే మన స్వస్వరూపంలో హృద యస్థమై ఉన్నదని, దాన్ని ప్రయత్నపూరకంగా గ్రహించినప్పుడు వైకుంఠ ఏకాదశి అనేది కూడా మన హృదయంలోనే ఉన్నదనేది అనుభవేక వేద్యం అవుతుందని విశ్లేషించారు. పంచ జ్ఞానేం ద్రియాలు, పంచ కర్మేంద్రి యాలు కలిపి రెండు చేతులను ముకిళితంచేసి సమర్పించే నమస్కా రమే వైకుంఠ ఏకాదశి అన్నారు. కాగా నిర్వా హకులు వెంకట రమణ-వసంతలక్ష్మి గురు దంప తులను ఘనంగా సత్కరించారు.

# నైపుణ్యంతోనే కలల కొలువులు

>> హబ్స్, కాలేజ్‌లు పెట్ట వందలాది మందినిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు బాసటగా నిలిచారు.ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిలల్‌డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించారు.

**రాష్ట్రంలో 192 స్కిల్ హబ్స్..26స్కిల్ కాలేజీలు:** రాష్ట్ర వ్యాప్తంగా 192 స్కిల్ హబ్స్ ఏర్పాటుచేయడం జరిగిందని, అధేవిధంగా 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 26 స్కిల్ కాలేజ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఎపిఎస్ఎస్‌డిసి అకాడమిక్ విభాగంలో 10.81,927 మందిని నాన్ అకాడమిక్ విభాగంలో 2,40,979 శిక్షణఇవ్వడమే కాకుండా,1,35,184 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. దీంతో పాటు గ్రామ వార్డు సచివాలయాలు, ఆరోగ్య విభాగంతో పాటు ఆర్టీసీల్లో 2 లక్షలు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. వీటితోపాటు ఏడాది నాటికి మరో లక్ష ఉద్యోగాలు కల్పించనున్నామన్నారు. అధేవిధంగా సొసైటి ఫర్ ఎంప్లాయ్‌మెంట జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించామన్నారు. దీనిలో ఈ ఏడాది 2019 నుంచి 2024ఆర్థిక సంవత్సరానికి 31 రంగాల్లో 66,125 మంది శిక్షణ పొందితే, 44,749 మంది ఆయారంగాల్లో స్థిరపడ్డారు. అధేవిధంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 17,242 మంది శిక్షణ పొందితే 13,681 మంది 24 రంగాల్లో స్థిరపడ్డారు. ప్రదానంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు-జికెవై)లో దేశంలోతొలి ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం సంపాదించింది. ప్లేస్మెంట్లో 2వస్థానం సాధించడం చాలా హర్షణీయం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలతోపాటు 26 పార్లమెంట్ నియోజకవర్గాలు వారీగా 780 జాబ్‌మేళాలు ఏర్పాటుచేయడం ఎంతో సంతృప్తిని కల్గించింది. ఈ జాబ్‌మేళాలు ద్వారా 61,216 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారనన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాకు ఇచ్చిన పనిని భాధ్యతతో నిర్వర్తించడమే కాకుండా ఎందరో నిరుద్యోగ యువతకుమల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించి వారి కాళ్ళపై నిలబడేలా ఏ ప్రభుత్వం చేయని విధంగా మా ప్రభుత్వం చేసిందని గర్వంగా చెబుతున్నానన్నారు. ఇటువంటి మహాతరుణంలో శిక్షణ పొంది ఆయా రంగాల్లో స్థిరపడిన వారి కుటుంబాలు జగన్మోహనరెడ్డికి రుణపడి ఉంటాయని స్వతహాగా భావిస్తున్నానని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**నిరుద్యోగ యువతకుఈ మూడు చాలా ప్రాముఖ్యం:** పేద గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణలు అందిచడం ద్వారా కనీస వేతనాలు లేదా అంతకంటే ఎక్కువ నెలవారీ వేతనాలు కలిగిన సంఘటిత రంగాల్లో ఉద్యో గాలు కల్పించేందుకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు-జికెవై), సాగరమాల ఉన్నతివంటి మూడు రంగాలు యువత కలల కొలువు సాధించే దిశగా చేయూతనిస్తుందన్నారు.

**నా మదిలో మెదిలిన విషయం అమలు చేయడం ఆనందాన్నిచ్చింది:** విశాఖలో జరిగిన అల్యూమిన మీట్ కార్యక్రమానికి హాజరైన మోటివేషనల్ స్పీకర్ చిరంజీవితో మాట్లాడితే నా మదిలో చిన్న విషయం మెదిలింది. దాన్ని చేయాలని చిరంజీవి అడిగితే సానుకూలంగా స్పందించారు. ఏమిటంటే డిగియు-జికెవైలో శిక్షణ పొందుతున్న వారికి ఆన్లైన్లో ఒక గంటపాటు పర్సనాలిటీ డెవలప్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్‌తోపాటు ఇంటర్వ్యూ లకు వెళ్ళే విధంగా తరగతులు చెప్పాలని అన్నాను. విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్‌సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్‌కి నివేదించి పక్కాగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అధేవిధంగా విశాఖలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం మాదిరిగానే విజయవాడ, కర్నూలు ప్రాంతాల్లో నిర్వహించాలని ఆదేశించానని గాది శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

**శిక్షణ తీసుకుని ఉద్యోగాలు పొందిన వారి మాటల్లో...**

**శిక్షణ తీసుకోవడం నా జీవితంలో అత్యున్నత నిర్ణయం**

నాలుగు గోడలు మధ్య నలిగిపోయే నేను శిక్షణా కేంద్రాన్ని ఎంచుకోవడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయంగా మారిందని నర్సీపట్నంకుచెందిన అది వాణిదుర్గ తెలిపింది. ఏదైనా ప్రశ్నలు లేదా సంభాషణలను నివారించడానికి గది మూలలో నిలబడి నేను సిగ్గుపడేదాన్ని డిడియు-జెకెవై ద్వారా లాంగ్వేజెస్ స్కిల్స్‌లో శిక్షణ తీసుకునిసిగ్గు నుండి బయటపడ్డాను. కొన్ని వ్యూహాలు నేర్చుకుని నేడు అనేక సబ్జెక్ట్ ఓరియెంటెడ్ చర్చల్లో పాల్గొనేస్థాయికి వెళ్లాను. ప్రస్తుతంహైదరాబాదులో అమెజాన్ కంపెనీలో రూ.16 వేలుజీతంతో వేర్ హౌస్‌కీపర్‌గా చేరితేఇప్పుడు రూ.22 వేలు వేతనంతో సూపర్వేజర్ హోదాలో ఉన్నానని సంతోషాన్ని వ్యక్తంచేసాడు. **మూడేళ్ళ వయసులోనేతల్లిదండ్రులను కోల్పోయా..** మూడేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాధాశ్రమంలో పెరిగి ఇంటర్మీడియేట్ పూర్తిచేసాను. నాలాంటి కష్టం ఎవరికి రాకూడదు అనుకుని నాలో నేను మధనపడుతూ ఉండేదాన్ని అప్పుడు సీడాప్‌ద్వారా సాగర్‌నగర్ ఎస్ఆర్‌టిపి సెంటర్లో మార్కెటింగ్‌పై శిక్షణ తీసుకుని రిటైల్‌సెక్టార్‌లో సర్వీస్ అసోసియేట్‌గా వెబ్‌సైట్‌లో పనిచేస్తున్నాను. ఎటువంటి ఆధారంలేని నాకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం చాలా ఉపయోగపడింది.ఇంతమంచి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటానన్నారు.

**ప్రోగ్రామ్ డెవలపర్‌గా రూ.40 వేలు తీసుకుంటున్నా..** సీడాప్ ద్వారా ఎంఐఎస్ కోర్సులో శిక్షణ పొంది సినరీ యూనివర్సల్లో ప్రోగ్రామ్ డెవలపర్‌గా పనిచేస్తూ రూ.40 వేలు సంపాదిస్తున్నాను. గతంలో విశాఖలో టీమ్‌లీజ్‌లో రూ.17 వేలుకి చేరిన నేను ఇప్పుడు హైదరాబాద్‌లో 40 వేల రూపాయలతో ఆనందమైన జీవితాన్ని గడుపుతున్నాను. సీడాప్ అందిస్తున్న చాలా కోర్సులు నేర్చుకుని ఉన్నత స్థానంలో నిలిపేలా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి నా కృతజ్ఞతలు తెలిపాడు.

# గ్యాస్ సబ్సిడీ ఎవరికిస్తారు! ఎంత?



**భారీ కసరత్తు జరుపుతున్న అధికారులు**
**అనేక ప్రతిపాదనల పరిశీలన..**
**గ్యాస్ ఏజెన్సీలకు జనం తాకిడి**
**ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదన్న గ్యాస్ ఏజెన్సీలు**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఇస్తామని సర్కారు ఇచ్చిన హామీ అమలుకు పౌర సరఫరాల విభా గం అధికారులు భారీ కసరత్తులు చేయసాగారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గ్యాస్ సిలిండర్లపై సబ్సిడి కూ డా ఒకటి అనేది తెలిసిందే. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసిన సర్కారు గ్యాస్ సిలిండర్లపై సబ్సిడి విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రా లేదు. ఈ విషయమై సర్కారు వద్ద అనేక ప్రతిపాదనలు వుండగా మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నిత్యం గ్యాస్ ఏజెన్సీల వద్దకు వస్తూ సిలిండర్లపై సబ్సిడి ఎప్పటి నుంచి అమలు చేస్తారని ఆరా తీయసాగారు. ఇలా వచ్చిన వారిని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సముదాయించి పంపడంతో పాటు దీనిపై తమకు సర్కారు నుంచి ని ర్దిష్టమైన ఆదేశాలు రాలేదని, ఇవి వచ్చాక తామే అన్ని వివరాలు చెబుతామని, అప్పటి వరకు దళారుల మాటలు నమ్మవద్దని కోరుతున్నారు

రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఎలా అమలు చేయాలనే దానిపై ఓవైపు సర్కారు మల్లగుల్లాలు పడుతుండగా ఇదే అంశమై గ్యాస్ ఏజెన్సీల వ ద్ద ప్రజల తాకిడి పెరుగుతోంది. రాష్ట్రంలో కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు వుండగా వీటిలో రేషన్ కార్డులు కలిగిన వారు 89.98 లక్షల మంది వున్నారు. గ్యాస్ సిలిం డర్ ధర ప్రస్తుతం హైదరాబాద్‌లో 955 రూపాయలుండగా జిల్లాలలో దూరాన్నిబట్టి 975 రూపాయల వరకు వుంది. వీటిపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీ 47 రూపాయ ల 38 పైసలు. ఇదే సమయంలో సబ్సిడిని రాష్ట్రంలో నాలుగు లక్షల 20 మంది స్వచ్ఛందంగా వదులుకున్నారు. దీంతో పాటు ప్రధాని మోది ప్రారంభించిన ఉజ్వల పథకం కింద రాష్ట్రంలో 11.58 గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. ఈ పథకం కింద ప్రతీ సిలిండర్‌పై 340 రూపాయల సబ్సిడీ అందుతోంది. రాష్ట్రంలో ప్రతీనెల సిలిండర్ తీసుకుంటున్న వారు 44 శాతం మంది వుండగా మిగతా వారు రెండు నెలల నుంచి మూడు లేదా నాలుగు నెలలకు కొత్త సిలిండర్ తీసుకుంటున్నారు. రాష్ట్రంలో గ్యా స్ సిలిండర్ల వివరాలు ఇవి. గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఇస్తామన్న సర్కారు నిర్ణయం అనేక అంశాలతో ముడిపడి వుండడం గమనార్హం. ఏడాదికి ఆ రు సిలిండర్లకు సబ్సిడి ఇస్తారా...? లేదా 12 సిలిండర్లకు ఇస్తారా...? అనేదానిపై స్పష్టత లేదు. ఈ విషయంలో సర్కారు నుంచి స్పష్టత వస్తే ఖజానాపై పడే భారం ఎ ంత అనేది తెలుతుంది. ఇప్పటి వరకు వున్న అంచనా ప్రకారం గ్యాస్ సిలిండర్లపై సర్కారు 500 రూపాయల సబ్సిడి ఇస్తే ఖజానాపై రమారమి రెండు వేల కోట్ల రూ పాయల నుంచి నాలుగు వేల కోట్ల రూపాయల వరకు భారం పడే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఏమీ వుండదు. ఇదే సమయంలో సర్కారు ఇచ్చే సబ్సిడి ఇప్పుడున్నట్లుగా నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుంది. అంటే సిలిండర్‌పై కేంద్రం ఇస్తున్న 47 రూ పాయల 38 పైసల సబ్సిడి ఎలాగైతే ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుందో...అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి కూడా నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుంది. ఇక గ్యాస్ సిలిండర్లను ఖాతాదారులు ఇప్పుడు మొత్తం డబ్బులు చెల్లించి తీసుకుంటున్నట్లుగానే కొనాల్సి వుంటుంది. మొత్తం డబ్బులు చెల్లించి గ్యాస్ సిలిండర్ కొన్న తరువాత గ్యాస్ ఎజెన్సీ నుంచి సమాచారం అందిన తరువాత నాలుగైదు రోజుల నుంచి పది రోజుల వ్యవధిలో సబ్సిడి డబ్బులు ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో జమా అవుతుంది. ఇప్పుడు రాష్ట్రం ఇచ్చే సబ్సిడి కూడా ఇదే విధంగా జమా అయ్యే వీలుంది. అయితే దీనిపై విధి విధానాలు ఇంకా ఖరారు కాలే దు. సిలిండర్‌పై రాష్ట్ర సర్కారు సబ్సిడి ఇస్తే ఖాతాదారులకు అందే సిలిండర్ ధర 455 రూపాయల నుంచి 475 రూపాయల వరకు తగ్గనుంది. అయితే సిలిండర్ ధర లను కేంద్రం పెంచితే మాత్రం దానికి అనుగుణంగా అధిక ధరలు చెల్లించాల్సి వుంటుంది. ధరలు తగ్గితే దానికి తగినట్లుగా తక్కువ ధరలకు సిలిండర్ల సరఫరా అవుతు ంది.

**దళారుల మాటలు**

**నమ్మవద్దంటున్న నిర్వాహకులు**

ఇదిలావుండగా గ్యాస్ సిలిండర్లపై సర్కారు ఇస్తానన్న 500 రూపాయల సబ్సిడి ఎప్పటి నుంచి అమలవుతుందో...? తెలపాలని కోరుతూ నిత్యం రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల మహిళలు పెద్ద సంఖ్యలలో గ్యాస్ ఎజెన్సీల వద్దకు వస్తున్నారు. ఇదే సమయంలో గ్యాస్ సిలిండర్లను ఇళ్ల వద్దకు చేర్చే డెలివరి బాయ్స్‌ను ఆయా ప్రాంతాల మహిళలు అనేక ప్రశ్నలతో వేధించసాగారు. తమ వద్దకు వస్తున్న మహిళలను ఏజెన్సీల నిర్వాహకులు సముదాయించలేక పోతున్నారు. సిలిండర్లపై సబ్సిడి విషయం గురించి తమకు ఇప్పటి వరకు సర్కారు నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఒకవేళ దీనిపై ఆదేశాలు అందితే ఎలా అమలు చేయాలనే దానిపై మేమే మీకు ఫోన్ దా ్వరా తెలియపరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. ఒకవేళ అందరికి సమాచారం చెప్పలేక పోతే డెలివరి బాయ్స్‌లో అయినా వివరాలు తెలియపరుస్తామని నిర్వా హకులు అంటున్నారు. ఈ విషయంలో మహిళలతో సహా ఎవరూ దళారుల మాటలు నమ్మవద్దని, సబ్సిడి ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వవద్దని నిర్వాహకులు కోరుతున్నారు.




సత్కార గ్రహీతలతో బండారు దత్తాత్రేయ తదితర సంస్థ కార్యవర్గ సభ్యులు

# తెలుగుభాష ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 24, ప్రభాతవార్త :** నానాటికీ వ్యాప్తిని కోల్పోతున్న తెలుగుభాషను కాపాడుకోవాల్సిన, ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ఇనుమడింపజేయాల్సిన అవస రం, బాధ్యత యావత్ తెలుగుజాతిపై ఉందని హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు.

దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 2047నాటికి వందేళ్లు పూర్తికాబోతు న్నాయని, ఆ సమయానికి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగా మిగా తీర్చిదిద్దడానికి ప్రధాని నరేంద్రమోదీ అభ్యుదయ, పక్కా ప్రణాళికతో దేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం టిటిఏ గ్రాండ్ ఫినాలే కల్చరల్ ఈవెంట్ భారత కోఆర్డినేటర్ ద్వారకానాథ్ ఆధ్వర్యంలో జరుగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు దత్తా త్రేయ, విశిష్ట అతిథులుగా ఉత్సవాల సలహా మండలి వ్యవస్థాపకుడు డా. మల్లారెడ్డి, అధ్య క్షుడు వంశీరెడ్డి, అధ్యక్షుడు ఎలెక్ట్ ఎం.నవీన్‌రెడ్డి, ఎగ్జిక్యూటవ్ ఉపాధ్యక్షుడు డా. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కవితారెడ్డి, కోశాధికారి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకుముందు వర్ధమాన గాయకుల సినీసంగీత విభావరి, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించి మంత్ర ముగ్ధులను చేశాయి, చివరిగా వివిధరంగాల్లో విశేషసేవలందించిన ప్రముఖులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడుతూ మున్ముందు సమాజానికి మరిన్ని సేవలందించాలని సూచించారు.

# ఫార్మసీ ఎన్నికల అవకతవకలపై విచారణ జరిపించాలి

## ఫార్మసిస్టుల సంతకాలు వెరిఫై చేయాలి

### ప్రభుత్వానికి తెలంగాణ ఫార్మా సొసైటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని.. వాటిపై విచారణ జరిపిం చాలని తెలంగాణ ఫార్మా సొసైటీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతూ .. ఎన్ని కల అధికారిగా విధులు నిర్వహించిన రిజిస్ట్రార్ యోగానందం, జూనియర్ క్లర్క్ గోపి కార్యాలయం సిబ్బంది అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఎన్నికల నిర్వహణపై ఎంక్వైరీ కమిషన్ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫామ్ డి డిక్లరేషన్స్‌లో సీరియల్ నంబర్, బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబరన లేదని.. ఫామ్ డీపై పెట్టిన సిగ్నేచర్ ఫార్మసిస్ట్ కౌన్సిల్‌లో చేసిన సిగ్నేచర్ వెరిఫై చేయాలన్నారు. 53వేల ఫార్మసిస్టు ఓటర్లలో రిజిస్టర్ పోస్టులు ఎంత మందికి చేరాయని ప్రశ్నించారు. 20వేల ఓట్లు పోస్ట్ ద్వారా పోల్ అయితే 6500 ఎలా రిజెక్ట్ చేశారని ప్రశ్నించారు.

మొత్తం ఓట్లు 53వేలు అని వాటిలో అధికారులు లెక్క చూపింది కేవలం 29,594 ఓట్లేనని.. మిగిలిన 23,406 ఓట్లు ఎక్కడికి పోయాయని మండిపడ్డారు. ఫార్మసీ కౌన్సిల్ ఖజానా దాదాపు రూ. కోటి వరకు బూడిదపాలు చేసినట్టు అయిందని మండిపడ్డారు.

# ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు తన పాలన మరింత చేరువ చేసేందుకు ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీ మంత్రులను నియమించారు. జిల్లా అభివృద్ధి, సమీక్షకు ఇంచార్జీ మంత్రలు బాధ్యత తీసుకొంటారు. రంగారెడ్డి - శ్రీధర్ బాబు, హైదరాబాద్-పొన్నం ప్రభాకర్, మెదక్ -కొండా సురేఖ, ఆదిలా బాద్‌కు- సీతక్క, కరీంనగర్ - ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మహబూబ్‌నగర్- దామో దర రాజనర్సింహ, ఖమ్మం- కొమటిరెడ్డి వెంకటరెడ్డి, నిజామా బాద్-జూపల్లి కృష్ణారావు, నల్లగొండ -తుమ్మల నాగేశ్వరావు, వరంగల్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఇన్‌చార్జి మం త్రులుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియ మించారు. ఇన్‌చార్జీ మంత్రులు గతంలో అసెంబ్లీ నియో జకవర్గాల నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి మంజూరు ఇచ్చేవారు.

# పౌర సరఫరాల విభాగం అధిపతిగా డిఎస్ చౌహాన్

## రెండోసారి ఐపిఎస్ అధికారి ఏలుబడిలో సివిల్ సప్లై



పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా నియమితులైన డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి అదనపు డిజి హోదాలో వున్న దేవేంద్ర సింగ్ చౌ హాన్ నియమితులయ్యారు. ఇంతకు ముందు ఆయన హైదరాబాద్ అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు), రాచకొండ పోలీసు కమిషనర్‌గా పనిచేయడం తెలిసిందే. ఎన్నికల తరువాత జరిగిన బదిలీలలో డిఎస్ చౌహాన్‌కు స్థాన చలనం కలిగింది. కాగా ఆదివారం జరిగిన బ్యూరోక్రాట్ల బదిలీలలో డిఎస్ చౌహాన్‌కు పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా ఐపిఎస్ అధికారి నియమితులవడం ఇది రెండవసారి. ఇంతకు ముందు 2019 లో బిఆర్ఎస్ సర్కారు హయాంలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా వున్న సి.వి ఆనంద్ మూడేళ్ల పాటు పనిచేశారు. ఆనంద్ హయాంలోనే పౌర సరఫరాల విభాగంలో అనేక సంస్కరణలు అమలయ్యాయి. ఈ విభాగంలో జరిగే గోల్‌మాల్ వ్యవహారాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలోనే పౌర సరఫరాల విభాగం బాధ్యతలను మరోసారి ఐపిఎస్ అధికారికి సర్కారు అప్పగించినట్లు తెలిసింది.

# ఎల్కతుర్తి బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశం

## టిఎస్‌ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డిపోకు చెందిన పల్లె వెలుగు అద్దె బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఆదివారం హుజూరాబాద్ హన్మకొండ రూట్‌లో వెళ్తున్న బస్సు ఎల్కతుర్తి సమీపంలోకి రాగానే వెన వైపున రెండు టైర్లు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సు కొద్దిగా డ్యామేజ్ అయింది. బస్సును వెంటనే ఆపడం వల్ల ప్రయాణికులు ఎవరికీ ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను అందించాలని అధికారులను సజ్జన్నార్ ఆదేశించారు. హుజూరాబాద్ డిపోకు చెందిన బస్సు ఓవర్ లోడింగ్ వల్లే ప్రమాదానికి గురైనట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ప్రమాద సమయంలో ఈ బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారనీ, ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని 42 మందిని సురక్షితంగా మరొక బస్సులో టీఎస్‌ఆర్టీసీ అధికారులు మరొక బస్సులోకి తరలించినట్లు పేర్కొన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 80 మంది ప్రయాణికులు ఉన్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అద్దె బస్సుల నిర్వహణ విషయంలో వాటి యజమానులు అప్రమత్తంగా ఉండాలనీ, తరచూ తనిఖీలు చేస్తూ తమ బస్సులను ఎప్పుడూ ఫిట్‌గా ఉంచుకోవాలని సూచించారు. బస్సుల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, సురక్షితమైన ప్రయాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా పూర్తి సామర్థ్యంతో బస్సులను నడపాలనీ, ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రమాదాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా సజ్జన్నార్ హెచ్చరించారు.

## నిరుద్యోగులకు టోకరా..

# నోయిడా మోసగాడి అరెస్టు



సిసిఎస్‌కు చిక్కిన మోసగాడు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** బడా కంపెనీల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగులను నిండా ముంచుతున్న ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన ఓ మోసగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి లాప్‌టాప్‌లతో పాటు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. నోయిడాకు చెందిన విజయ్‌కాంత్ (34) ఓ మోసగాడు. తానుండే ప్రాంతంలోనే ఓ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి దక్షిణాది నగరాలకు చెందిన నిరుద్యోగులను టార్గెట్ చేయసాగాడు. వెబ్‌సైట్లలో ఆకర్షణీయమైన ప్రకటనలను ఇవ్వడం, దీని ద్వారా నిరుద్యోగులను ఆకర్షించి వారి నుంచి దరఖాస్తులను వాటితో పాటు పలురకాల ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేసి, ఆనక ఫోన్ లు స్విచాఫ్ చేస్తుంటాడు. ఇందు కోసం పెద్ద ఎత్తున సిం కార్డులను కొని వాటి ద్వారా కాల్ సెంటర్‌లోని ఉద్యోగులతో ఫోన్‌లు చేయిస్తుంటాడు. కాగా ఇతని గోల్‌మాల్ కంపెనీని నమ్మి హైదరాబాద్‌లోని నాంపల్లికి చెందిన ఓ నిరుద్యోగి రెండు లక్షల 20 వేల 327 రూపాయలు చెల్లించి మోసపోయాడు. దీంతో బాధితుడు నేరుగా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు విజయ్‌కాంత్ ఆచూకీ తెలుసుకుని నోయిడా వెళ్లి అతన్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగ అతని వద్ద ఆరు లాప్‌టాప్‌లతో పాటు 23 సెల్‌ఫోన్లు, 80 సిం కార్డులు, బ్యాంకు చెక్‌పోస్టులు, బ్యాంకు కార్డులు జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

# ప్రజాదర్బార్ పొమ్మంటే తెలంగాణ పార్టీ ఆదుకుంది

## ఇల్లందు అన్నపూర్ణకు అండగా నిలిచిన మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజల కష్టసుఖాలు వింటాము, అండగా నిలబడతామంటూ అధికారం అందిన వారో రోజులపాటు హడావుడి చేసిన ప్రజా దర్బార్ కేవలంప్రచారానికి మాత్రమే పరిమితమైనట్లు కనిపిస్తుందని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. ఇల్లందు పట్టణం ఆజాద్‌నగర్‌కు చెందిన అన్నపూర్ణ వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి హైదరాబాద్‌కు వచ్చింది. ప్రజదర్బార్ ప్రచారం ఆర్భాటాన్ని చూసి నాలుగుసార్లు దరఖాస్తు ఇచ్చానని తెలిపింది. దరఖాస్తు తీసుకోవడం మినహా ఇంకా మిగిలిన సమాచారం కానీ, స్పందన కానీ ఏ మాత్రం లేదని తెలిపింది. తన ఆర్థిక కష్టాలను, తన పిల్లల చదువుల ఇబ్బం దులను, తన దుర్భరమైన జీవితాన్ని వివరిం చినా, ప్రజా దర్బార్‌లో ఊరట దక్కలేదు అని పేర్కొంది. వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి ప్రజార్భార్‌లో నాలుగుసార్లు దరఖాస్తులు పెట్టుకున్న దయతలచలేదు, అసెంబ్లీ వద్దకు వెళ్లి సిఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు రోజంతా కాపలా కాస్తే పోలీసులు పొమ్మారని తెలిపింది. చివరకు తెలంగాణ భవన్‌కు వెళ్లి కెసిఆర్‌ను, కెటిఆర్‌ను కలిస్తే మీకు కొంత అండ దొరుకు తుందని చెబితే తెలంగాణ భవన్‌కు చేరుకు న్నానని, కెటిఆర్‌ను కలిసి వెంటనే తన బాధ విని వ్యక్తిగత స్థాయిలో రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని అన్నపూర్ణ సంతోషం వ్యక్తం చేసింది. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కష్టసుఖాలు వినడానికి సాధ్యమైనంత వరకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన కెటిఆర్‌కు అన్నపూర్ణ దన్యవాదాలు తెలిపింది. అన్నపూర్ణ బాధలు విన్న తరువాత, ఆమె కూతరు నర్సింగ్ చదువు కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కెటి ఆర్ అందించారు. బంజారాహిల్స్‌లో ఉన్న తన ఇంటికి పిలిపించుకుని చెక్కును అందించారు.



తన కూతురు విద్యకోసం కుటుంబ ఆర్థిక సహాయం కోసం సహకారం అందించిన కెటిఆర్‌కు అన్నపూర్ణ దన్యవాదాలు తెలిపింది.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పిఆర్‌జిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రొగ్రెసివ్ రికగ్నైజ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్(పీఆర్‌టీజీఏ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో పీఆర్‌టీటీఏ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ గురుకులాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరినట్టు దిలీప్ కుమార్ రెడ్డి చెప్పారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో సంఘం నేతలు ఉప్పు అశోక్, డాక్టర్ నిర్మలానందం, రామకృష్ణారెడ్డి, పానుగంటి విజయ్ కుమార్ తదితరులు సీఎంని కలిసినట్టు వారు తెలిపారు. గురుకులాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. మరోసారి సచివాలయంలో సమావేశం కావాలని సీఎం కోరినట్టు నేతలు చెప్పారు. సీఎంని కలిసిన తరువాత మాజీ మంత్రి షబ్బీర్ అలీని కూడా కూడా కలిసినట్టు వారు తెలిపారు.

# జిహెచ్‌ఎంసిలో నిధుల కొరత..

## పనులు నిలిపివేసిన కాంట్రాక్టుర్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు గత యేడాది నుంచి జిహెచ్‌ఎంసి బిల్లులు చెల్లించకపోవడంతో వారు పనులు పూర్తిగా నిలిపివేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా జిహెచ్‌ఎంసి పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లు మారాఇంది. జిహెచ్‌ఎంసి పరిధిలో ఆరు సర్కిళ్లలో 1100కోట్లకు పైగా కాంట్రాక్టర్లకు బకాయిలు ఉన్నాయి. గతంతో బకాయిల కోసం ధర్నాలు చేస్తే రూ.300కోట్లు విడుదల చేశారు. త్వరలో విడుదల చేస్తామని అధికారులు హామి ఇచ్చారు. ఆ నిధులు విడుదల కాకపోవడంతో మరోసారి కాంట్రాక్టర్లు పనులు ఆపివేశారు. కాలనీలలో పనులకు సంబంధించి రూ.700కోట్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి రూ.400కోట్లు బకాయిలు ఉన్నాయి. చార్మినర్, ఉప్పల్, ఎల్‌బినగర్, ఖైరతాబాద్, కాప్రా సర్కిళ్లలలో పనులు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయినట్లు సమాచారం. నిధులు విడుదల అయితే తప్ప అభివృద్ధి పనులు ముందుకు సాగించలేమని కాంట్రాక్టరున తెగేసి చెప్పున్నట్లు తెలిసింది.

## తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్ అమ్మే నెపంతో

# అమాయకుడికి టోకరా.. సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్ ఇప్పిస్తామని చెప్పి ఓ అమాయకుడిని నిండా ముంచిన ముగ్గురు కేటుగాళ్లను సిసిఎస్ పోలీ సులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని రాజమండ్రికి చెందిన తాడి నవీన్ కుమార్ (45) ఓ చిన్నపాటి ఉద్యోగి. అయితే తనకున్న తెలివి తేటలతో అమాయకులను నిండా ముంచడంలో దిట్ట. ఇతను తనకు పరిచయం వున్న రాజ మండ్రికి చెందిన కంచర్ల మధు (41), శ్రీనివాస్ దుర్గా ప్రసాద్ (55)లు కలిసి తాము మహింద్రా కంపెనీకి అధీకృత డీలర్లుగా చెప్పుకుంటూ అమాయకులను ముంచసాగారు.

ఈ క్రమంలో హైదరా బాద్‌కు చెందిన డేని రత్నం అనే వ్యక్తి వీరికి పరిచయం అవ్వగా అతన్ని తెలివిగా బోల్తా కొట్టించి తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్‌ను త క్కువ ధరకు ఇస్తామని నమ్మించి అతని వద్ద నుంచి మూడు లక్షల 54 వేల 236 రూపాయ లను బ్యాంకు ద్వారా తీసుకుని ఆ తరువాత పత్తా లేకుండా పోయారు. దీనిపై బాధితుడు సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు నేరగాళ్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితులను రి మాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాలపట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ కోరారు.



సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

# 150 వార్డుల వారీగా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

## జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజాపాలనను సమర్ధవంతంగా నిర్వహించడానికి జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు 150 వార్డుల వారీగా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, భారతి హోలికేరి, జోనల్ కమిషనర్లు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి కమిషనర్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని 150 వార్డులలో డిసెంబరు 28వ తేది నుంచి జనవరి 6వ తేది వరకు వార్డుల వారీగా నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన నేపథ్యంలో భాగంగా మహాలక్ష్మి రూపాయలు 500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుంటామన్నారు.

ప్రతి వార్డులో నాలుగు ప్రధాని కూడలి లోకేషన్‌ను గుర్తించి, నాలుగు టీంలను ఏర్పాటు చేయాలని ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6గంటల వరకు షిఫ్టుల వారీగా దరఖాస్తులను స్వీకరించాలన్నారు. దరఖాస్తు స్వీకరించాలని వారికి రిసిప్ట్ జారీ చేయబడుతుందన్నారు. నమూనా దరఖాస్తు అవసరమైనవి ప్రింట్ చేసి చేసి ఇవ్వాలని ప్రజలు దరఖాస్తులో పాటు తమ ఆధార్ కార్డును రేషన్‌కార్డులను జత చేయాలన్నారు. దరఖాస్తులను స్వీకరించినప్పుడు మహిళల కోసం ప్రత్యేక క్యూలైన్ పాటించాలన్నారు. ప్రజా పాలనపై ప్రజలకు స్వీకరించే లోకేషన్ సమాచారం ముందస్తుగా తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సంబంధిత శాసనసభ్యులు ఆహ్వానించాలన్నారు. ముందస్తుగా ప్రజాపాలనపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సంబంధిత వార్డులలో దరఖాస్తు ఫారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు శృతి ఓజా, స్నేహశబరీష్, ఉపేందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, మమత, శ్రీనివాస్‌రెడ్డి, రవికిరణ్, వెంకన్న, హైదరాబాద్ అదనపు కలెక్టర్, డిఆర్‌ఓ వెంటకటాచారి, జాయింట్ కమిషనర్ సంధ్యలు పాల్గొన్నారు.

# 'భక్త కన్నప్ప'లో యంగ్ బ్యూటీ

మంచు విష్ణు తాజా చిత్రం భక్త కన్నప్ప.. పాన్ఇండియా సినిమాగా రాబోతున్న ఈచిత్రం కోసం విష్ణు కఠినంగా కసరత్తు చేస్తున్నారు. ఈక్రమంలో ఈసినిమాలో మరో యంగ్ బ్యూటీ కూడ ఓ అతిథి పాత్రలో కన్పించనుంది.. హీరోయిన్ నభా నటేష్ ఈచిత్రంలో ఓ




కీలకపాత్రలో నటిస్తుననట్టు తెలుస్తోంది... ఆమె పాత్ర సెకండ్ హాఫ్‌లో ఉంటుందని తెలిసింది... అంతేకాదు నభానటేష్ ఓ స్పెషల్‌సాంగ్‌ను కూడ మేకర్స్ డిజైన్ చేశారని తెలుస్తోంది... ఓ ట్రైబల్ యువతిగా నభానటేష్ ఈచిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రంలో మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ కీలకపాత్రలో కన్పించనున్నారు... ఆదివాసీ తెగకు సంబంధించిన ఒక పాత్రలో మోహన్‌లాల్ అలరించనున్నారు... అలాగే ఈచిత్రంలో ప్రభాస్ మహా శివునిగా మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఉంటాయని తెలిసింది..

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

లేడీ సూపర్‌స్టార్ నయనతార మైలురాయి 5వ చిత్రం, అన్నపూర్ణ డిసెంబర్1న తమిళంలో విడుదలైంది... నూతన దర్శకుడు నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈచిత్రం విమర్శకుల, ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన అందుకుంది.. ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో ఓటిటి అరంగేట్రంకు రెడీ



అయ్యింది... అన్నపూర్ణ చిత్రం డిసెంబర్ 29న డిజిటల్ ప్రీమియర్‌గా మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.. ఈ తమిళ చిత్రం తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ డబ్బింగ్ వెర్షన్లను కూడ కలిగి ఉంటుంది. జీస్టూడియోస్, నాద్ స్టూడియోస్ , ట్రైడెంట్ ఆర్ట్స్‌పై జతిన్ సేథి , ఆర్.రవీంద్రన్ నిర్మించారు.. జై, సత్యరాజ్, కెఎస్ రవికుమార్, రెడీస్ కింగ్స్, అచ్యుత్ కుమార్, కుమారి సచ్చు, రేణుక, కార్తీక్ కుమార్, సురేష్ చక్రవర్తి తదితరులు మిగతా పాత్రల్లో కన్పించనున్నారు.

# గోపీచంద్ ' భీమా' షెడ్యూల్ ప్రారంభం

మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భీమా..శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్నారు. ఈసినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ఆదివారం మంగళూరులో ప్రారంభమైంద.. గోపీచంద్‌తోపాటు ఇతర తారాగణంపాల్గొనే ఈ షెడ్యూల్‌లో మంగళూరులోని



దట్టమైన అడవుల్లో ఓ సాంఘ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా ఏకాలంలో జరుగుతున్నాయి.. మాస్, యాక్షన్‌తో కూడిన ఈసినిమాలో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించే అంశాలుంటాయని మేకర్స్ తెలిపారు. భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈసినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# 'ఈగల్' నుంచి సెకండ్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం ఈగల్... కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈచిత్రం వచ్చేఏడాదిలో విడుదల కానుంది.ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు.. ఈగల్ ఫస్ట్ సింగిల్ ఊర మాస్ ఆంథమ్ ఆడు మచ్చా.. పాట చార్టబస్టర్ హిట్ అయ్యింది... ఇపుడు మేకర్స్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు.. గల్లంతే... పాటను డిసెంబర్ 27న విడుదల



చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు... సాంగ్ పోస్టర్‌లో రవితేజ, కావ్యాథాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది..ఫస్ట్ సింగిల్ మాస్ సాంగ్ అయితే సెకండ్ సింగిల్ మనసుని హత్తుకునే మెలొడీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.. ఈగల్‌లో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కన్పించ నున్నారు.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. నవదీప్, మధు బాల ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.న కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్, దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.



ఈవెంట్ పిక్ : బబుల్ గమ్ మూవీ ప్రీబుకింగ్ ఈవెంట్‌లో యూనిట్



లేటెస్ట్ ఫోటో షూట్: స్రవంతి

# స్టన్నింగ్ లుక్‌తో యువత ఫిదా!



కావ్యా థాపర్.... టాలీవుడ్‌లో ఇపుడు ట్రెండ్ సంతరించుకున్న పేరు.. ఏక్ మినీ కథతో ఎంట్రీ ఇచ్చింది.. అనేక ప్రయోగాత్మక కంటెంట్ ఉన్న సినిమాల్లో నటించింది.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటిస్తోంది.. నటనతో పాటు ఆమె అందచందాలు, ప్రతిభాపాటలకు యువత ఫిదా అయ్యింది.. బాలీవుడ్‌లో రాజ్ అండ్ డీకే రూపొందించిన ఫర్జీలో నటించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. సోషల్‌మీడియాలో సైతం అమ్మడు చాలా యాక్టివ్‌గా ఉంటుందనే విషయం తెలిసిందే.. తాజాగా ఫొటోషూట్లను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది.. రీసెంట్‌గా ఓ ఫొటోగ్రాఫ్ ఇంటర్నెటల్‌లో వైరల్‌గా మారింది.. ఈభామ ఫ్లోరల్ డిజైనర్ టాప్‌లో ఎంతో అందంగా కన్పించిన ఫొటోను షేర్ చేసింది.. ఈ బ్యూటీ స్టన్నింగ్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది. కెరీర్ పరంగా చూస్తే తెలుగు, తమిళ,. హిందీ చిత్రాల్లో నటిస్తోంది.. మహారాష్ట్రకుచెందిన ఈ భామ ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్‌లో చేరింది.. తత్కాల్ అనే హిందఈ లఘు చిత్రంలో నటించిన ఈ బ్యూటీ కొన్ని వాణిజ్య ప్రకటనల్లో కూడ మెరిసింది. తెలుగులో ఈ మాయ పేరేమిటో చిత్రంలో నటించింది.

# క్రేజీ ఎంటర్‌టైనర్‌లో...

యూత్‌స్టార్ హీరో నితిన్ హీరోగా మరోసినిమా రాబోతోంది.. ఈచిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. కామెడీ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈమూవీపై భారీ అంచానాలున్నాయి.. తాజాగా ఈసినిమా గురించి మరో ఆసక్తికరమైన రూమర్ విన్పిస్తోంది.. ఈసినిమా ఫ్లాష్‌బ్యాక్ కోసం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నారని తెలుస్తోంది... ఈ ఫ్లాష్‌బ్యాక్ లోని కామెడీ ట్రాక్ చాలా ఎంటర్‌టైనేగా ఉంటుందని, ముఖ్యంగా నితిన్ గెటప్ అండ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుందని తెలుస్తోంది.



# చరణ్ సరసన బ్యూటీ

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానాతో ఓ భారీ చిత్రం రానుంది.. ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈచిత్రం తాజా సమాచారం కోసం అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ ప్రాజెక్టులోఇద్దరు హీరోయిన్లు ఉన్నారని వారిలో బ్యూటీ కియారా అద్వానీ ఒక హీరోయిన్‌గా తీసుకోనున్నారని తెలిసింది.. ఈ పాత్ర, ఈసినిమాలో చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది... దర్శకుడు శరత్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో ప్రస్తుతం రామ్‌చరణ్



హీరోగా గేమ్ ఛేంజర్ మూవీలో కూడా కియారా అద్వానీ నటిస్తున్న సంగతి తెలిసిందే... ఈసినిమాలో ఓ అతిథి పాత్ర కూడ ఉంటుందనే విషయం విదితమే... ఈ అతిథి పాత్రలో ఓ బాలీవుడ్ స్టార్‌ను తీసుకుంటారని తెలుస్తోంది..ఆ నటుడు ఎవరనేది తెలియాల్సి ఉంది.. ఈచిత్రానికి రెహమాన్ సంగీతం అందిస్తునాననరు..మైత్రీ మూవీ మేకర్స్‌తో నిరానమత వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు., ఈచిత్రం ఓ రంగస్థలం తరహా నాచురల్ అండ్ రస్టిక్ డ్రామాగా రాబోతోందనే టాక్ విన్పిస్తోంది.

**శాసనసభ చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న హీరో ఇంద్రసేన.. పాన్ఇండియా స్థాయిలో విడుదలైన ఆ చిత్రం తన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ గా నిలిచిందని శాసన సభ తర్వాత మంచి ఆఫర్లు వస్తున్నాయని చెబుతున్న ఇంద్రసేన నటించిన తాజా చిత్రం బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్ నిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. శాసన సభ న్యూఇయర్‌కు మందే పలు కీలక సన్నివేశాల్లో నిమగ్నం అవుతున్నారు. ఈనెల 29 విడుదల కానుంది.. ఈసందర్భంగా ఇంద్రసేన మీడియాలో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

## హీరోగా ఓ మెట్టు ఎక్కిస్తుంది:



శాసన సభ చిత్రం నటుడిగా ఎంతో గుర్తింపు తీసుకొచ్చింది.. ఈచిత్రం తర్వాత మంచి ఆఫర్లు వచ్చాయి... కానీ బాధ్యతగా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నా.. శాసన సభ సినిమా కంటే ముందే ఒకే చేసిన సినిమా బద్మాష్ గాళ్లకి .. బంఫర్ ఆఫర్ .. ఈచిత్రం కూడ నా కెరీర్‌ను మరో మెట్టు ఎక్కిస్తుందనే నమ్మకం ఉంది.. నేడు పమాజంలో జరుగుతున్న మోసాలు, బ్లాక్ మెయిలింగ్ చుట్టూ అల్లుకున్న కథ అన్నారు. పూర్తి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ప్రతిపాత్రలో సహజత్వం ఉంటుందని మేకర్స్ తెలిపారు. శాసన సభలో నా పాత్ర పూర్తి సీరియస్‌గా ఉంటుంది..కానీ చిత్రంలో నా పాత్ర అందుకు పూర్తివిరుద్ధంగా ఉంటోంది.. నా బాడీ లాంగ్వేజ్‌కు ఫర్ఫెక్‌నటకు తప్పులేకుండా చేశామన్నారు.. రవి చావలి దర్శకత్వం వహిస్తున్నారు..

# 9వ పాశురం



## తిరుప్పావై

తూమణిమాడత్తుశుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్
మామాన్‌మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్
మామీర్! అవళై యెళుప్పీరో, ఉన్‌మగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో, అనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్ ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్॥

**తొమ్మిదవపాట**

మణుల మించిన మణుల మణులెన్నో పొదిగిన
మణిమయంబైనట్టి మంటపాన సాంబ్రాణి ధూపాలు మాణిక్యదీపాలు
మరి మరీ వెలిగేటి మందిరానా హంసతల్పముపైన పవళించియున్నట్టి
మామకూతురలెమ్మ! తలుపు తీయగరమ్మ
మూగదో, చెవిటిదో, మంత్రించి ఉన్నదో
పరమాత్మ తలపుల, పలుకలేకున్నదో దేవాది దేవుని వైకుంఠవాసుని
శ్రీలక్ష్మిపతిని, శ్రీరంగనాథుని
శతసహస్రనామాలు పాడి ప్రార్థిస్తాము
అత్తనీ కూతురిని తట్టిలేపమా!

**భావం:** భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామ కూతురైన ఓ గోపిక. ఆ గది తలుపులు మణులతో నిర్మించబడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్లెము తీయమని కోరుతున్నారు. ఆమె తల్లిని "నీ కూతురు మూగదా? చెవిటిదా? రోగి ష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా?" అడుగుతున్నారు. మహామా యావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠవాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు. **ఫలం:** భక్తి కలుగుతుంది. ❑





# 'క్రిస్మస్' ఆరాధన..

**నేడు క్రిస్మస్ పర్వదినం**

నేడు 'క్రిస్మస్' పండుగ. ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్భాటంగా వేడుకలు జరుపుకుంటున్నారు. కొందరైతే డిసెంబరు 24వ తేదీ అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ సంబరాలను ఆరంభిస్తారు. 'క్రిస్మస్' అంటే 'క్రైస్+మాస్' అంటే సామూహికంగా యేసుక్రీస్తును ఆరాధించడం. రెండువేల ఇరవైమూడు సంవత్సరాల క్రితం యేసుప్రభువు ఈలోకానికి వచ్చాడు. కన్యక అయిన మరియ పరిశుద్ధాత్మ ద్వారా గర్భం దాల్చడం వలన ఆమె ప్రభువుకు జన్మనించింది.

'ఆ దినములయందు మరియ లేచి యూదా ప్రదేశములోని కొండసీమలోనున్న ఒక ఊరికి త్వరగా వెళ్లి, జెకర్యా యింటిలో ప్రవేశించి, ఎలీసబెతుకు వందనము చేసెను. ఎలీసబెతు మరియయొక్క వందనవచనము వినగానే, ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను' **(లూకా 1:39,40)**. ఎలీసబెతు గర్భవతిగా ఉంది. మరియ ఎలీసబెతుకు వందనం చేయగానే ఆమె గర్భంలో ఉన్న శిశువు ఆనందంతో 'గంతులు' వేసింది. అప్పుడు ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నిండుకొని, ప్రభువును ఆరాధించింది. 'ఇదిగో నీ శుభవచనము నా చెవినపడగానే నా గర్భములోని శిశువు ఆనందముతో గంతులు వేసెను' **(లూకా 1:44)**. బాప్తిస్మం ఇచ్చే యోహాను ఇంకా జన్మించనేలేదు, మరియ గర్భంలో యేసుక్రీస్తును బట్టి ఆనందించాడు. తర్వాత ఎలీసబెతు ప్రభువును ఆరాధించింది. మరియ కూడా ప్రభువును ఆరాధించింది. బాప్తిస్మం ఇచ్చే యోహాను తండ్రి అయిన జెకర్యా కూడా ప్రభువును ఆరాధించాడు. 'చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండువారికి వెలుగిచ్చుటకై ఆ మహా వాత్సల్యమునుబట్టి పైనుండి ఆయన మనకు అరుణోదయ దర్శనమనుగ్రహించెను' **(లూకా 1:79)**. ఇలాగ జెకర్యా యేసుక్రీస్తు జన్మించకముందే తన కుమారుడైన యోహాను గురించి కంటే యేసుప్రభువు పుట్టుక గురించి చెప్పాడు. సుమయోను అనే భక్తిపరుడు, హన్నా అనే ప్రవక్త్రిని దేవాదిదేవుడైన యేసుప్రభువును ఆరాధించారు.



### తూర్పుదేశపు జ్ఞానుల ఆరాధన

'రాజైన హేరోదు దినములయందు యూదయదేశపు బేత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట ఇదిగో తూర్పుదేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి- యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి' **(మత్తయి 2:1,2)**, 'వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణి, బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. గొర్రెల కాపరులు, తూర్పుదేశపు జ్ఞానులు శిశువు అయిన ప్రభువును పూజించారు. క్రిస్మస్ అంటే సందడి కాదు, ఆర్భాటం అంతకన్నా కాదు. క్రిస్మస్ అంటే ఆరాధన, ప్రభువును పూజించడం. ఆయనను సొంత రక్షకుడిగా అంగీకరించనివారికి ఈ సత్యసువార్తను ప్రకటించాల్సిన తరుణమిది. అంతే తప్ప అల్లరితోకూడిని ఆటపాటలతో దేవుడిని ఆరాధించడం కానేకాదు.

### శాంటాక్లాస్ అంటే డాన్సులేనా?

ఈ సీజన్‌లో యేసుక్రీస్తు కంటే శాంటాక్లాస్ ఎక్కువగా దర్శనమిస్తుంటాడు. ఏ షాపింగ్ మాల్స్‌లలో చూసినా ఏ క్రిస్మస్ ప్రోగ్రామ్‌లో చూసినా ఈయనే దర్శనమిస్తుంటాడు. ఎంతగా అంటే శాంటాక్లాజ్ అంటే డ్యాన్స్, చిందులు వేయడం, అందరినీ ఉల్లాసపరచడం. నికోలస్ అనే భక్తిపరుడు క్రిస్మస్ సందర్భంగా బొమ్మలను, బహుమతులను సేకరించి, చిన్నపిల్లలకు కానుకలుగా ఇచ్చేవాడు. ఆయన పసిపిల్లల పట్ల తనకున్న ప్రేమను ఆవిధంగా వ్యక్తం చేస్తే, నేడు అదే శాంటాక్లాజ్‌ను ఒక జోకర్‌గా మార్చేశారు. క్రిస్మస్, సెమీ క్రిస్మస్, క్రిస్మస్ సెలబ్రేషన్ వంటి పేర్లతో ఏ వేడుకలు చేసుకున్నా, 'యేసుక్రీస్తు' కేంద్రీకృతమై ఉండాలి. ప్రభువు ప్రజలను రక్షించేందుకు ఈలోకానికి వచ్చాడని, ఆయన మన పాపాల కోసం మరణించాడనే సత్యాన్ని ప్రకటించని ఏ వేడుకలు అయినా అవన్నీ వ్యర్థమే. యేసుప్రభువును తమ సొంతరక్షకుడిగా అంగీకరిస్తారో, వారు మాత్రమే నిత్యరాజ్యాన్ని స్వతంత్రించుకుని, సదాకాలం ప్రభువును స్తుతిస్తారు. ఈ అనుభవం కలిగిన వారే నిజమైన క్రిస్మస్ ఆనందాన్ని అనుభవిస్తారు. ఇలాంటివారికి ప్రతిరోజు క్రిస్మస్ ఆనందమే..



– పి.వాణిపుష్ప

# పిల్లలు ఒంటరిగా..



తోటి పిల్లలతో ఆడుతూ ఉల్లాసం గా గడపాల్సిన సమయంలోనూ కొందరు ఒంటరిగా ఉంటారు. కారణమడిగితే చికాకు పడతారు. కొంతసేపటికి వారే మామూలు అవుతార్లే అని వదిలిపెట్ట కూడదంటున్నారు నిపుణులు.

స్కూల్‌లో, స్నేహితులతో గొడవ పడ్డారేమో కనుక్కోవాలి. అనునయంగా మాట్లాడుతూ సమాచారాన్ని రాబట్టగలగాలి. సరైన సమాధానం చెప్పకపోతే ఆ విషయాన్ని కాసేపు వదిలేసి వేరే వాటి గురించి మాట్లాడాలి. ఒంటరిగా, ఖాళీగా కూర్చోనివ్వకుండా వారికిష్టమైన ఏదోక పని చెప్పి చేయమనాలి. అప్పుడు వారి బాధ/కోపం తగ్గుముఖం పడుతుంది. తర్వాత వారే మెల్లగా నోరు విప్పుతారు.

**కారణం...** చిన్నపిల్లలకేం సమస్యలుంటాయని తేలిగ్గా తీసుకోవద్దు. వారి ప్రతి కదలిక వెనుక ఏదో ఒక విషయం దాగి ఉంటుంది. చిన్నా రులతో ఎంత ఎక్కువగా మాట్లాడతే అంతగా వారి హృదయాన్ని చదవగలం. తమ సమస్యను చెప్పినప్పుడు అది పెద్దవాళ్లకు చిన్నగానే కనిపించొచ్చు. అయితే పిల్లలస్థాయికి అది పెద్దది కావొచ్చు. వారి భావోద్వేగాలకు వలువనివ్వాలి. అదే స్థాయిలో ఆలోచించి పరిష్కారం చెప్పినట్లుగా ఉంటేనే వారికి తృప్తి. అప్పుడే వారి ఆందోళన, ఒత్తిడి దూరమవుతాయి.



**స్పష్టత..** చిన్నారుల ఆలోచనా విధానంలో ఎంత స్పష్టత ఉందో గుర్తించాలి. సమస్యను చెప్పనివ్వాలి. పిల్లల ముందు కాకుండా, వీలైనప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడాలి. పిల్లలెలా నడుచుకుంటున్నా రన్నది వారి కోణం నుంచీ తెలుసుకుంటేనే అన్ని వైపుల నుంచి వాళ్ల మనసు అర్థమవుతుంది. స్కూల్‌లో ఎటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారో గుర్తించాలి. అక్కడ పిల్లల ప్రవర్తనెలా ఉందో తెలుసుకోవాలి. ఆ ప్రభావమూ పిల్లలపై పడే ప్రమాదం ఉంది.

**భరోసా...** తమ బాధ, వేదనను చెబితే పెద్ద వాళ్లు సానుకూలంగా తీసుకొని పరిష్కారం చెబుతారనే భరోసా పిల్లలకు దొరకాలి. తప్పు చేసినప్పుడు దండించినా, స్నేహితులుగానే మెలగాలి. అప్పుడు వారికి అమ్మ ఒడి లేదా నాన్న సాన్నిధ్యం భరోసాగా ఉంటుంది. అది సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్నిస్తుంది. మంచి అలవాట్లు నేర్పాలి. ఇతరులు మాట్లాడే విధానాన్ని బట్టి వారినెలా అర్థం చేసుకోవాలో శిక్షణనివ్వాలి. దీనికి ఇంట్లో చిన్నచిన్న డిబేట్స్ ఏర్పాటు చేసి సరదాగా వారికి తెలియకుండానే నేర్ప డానికి ప్రయత్నిస్తే చాలు. వారికంటూ బలమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. చిన్న చిన్న సమస్యలను భయపడటం మానేస్తారు. ❑

# క్రిస్మస్ అద్దాల బిస్కెట్లు


క్రిస్మస్, కొత్త సంవత్సరాల హడావుడి కదా? అందుకే చాలా ఇళ్లలో ఇప్పట్నుంచే కుకీస్, కేకుల హడావుడి మొదలవుతుంది. ఈ సారి మామూలు కుకీస్‌కి బదులు ఈ గ్లాస్ కుకీలని ప్రయత్నించండి. అరె చూడ్డానికి కూడా అచ్చంగా మధ్యలో రంగురంగుల గ్లాస్‌లని అమర్చినట్టుగా ఉన్నాయి కదా? అవి గ్లాసులు కాదు. క్యాండీలని కరిగించి అలా చేస్తారు. క్రీస్మస్ ట్రీకి తగిలించడానికి ఈ గ్లాస్‌కుకీస్‌ని తయారుచేస్తు సంబరపడుతున్నారు.








# ముత్యాల ముగ్గు




18 చుక్కలు
2 వరుసలు
ఇటు అటు వదిలి 2 వరకు



- పావని
గుట్టంగూడ



17 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి 5 వరకు



- శ్వేత సంబరాజు
బోడుప్పల్

**ముగ్గులకు ఆహ్వానం**

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# వేపతో అందం, ఆరోగ్యంగా..

మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.



**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి నీటిలో గుజ్జులా మారే వరకు మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరుగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.

**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగి పోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.



**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపూలు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.

**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.



**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑

# టెస్ట్‌మ్యాచ్‌కోసం సఫారీ గడ్డపైకి కోహ్లీ

**సెంచూరియన్:** కుటుంబ అత్యవసర వైద్యప రిస్థితిపై స్వదేశానికి వచ్చిన విరాట్‌కోహ్లీ తొలి టెస్టుమ్యాచ్‌కోసం తిరిగి దక్షిణాఫ్రికా చేరుకున్నా డు. ఈనెల 26న సెంచూరియన్ వేదికగా మొదటి మ్యాచ్ జరుగుతుంది. విరాట్ భార త్‌కు రాకుండా లండన్ వెళ్లాడన్న కథనాలు



వచ్చాయి. తన ప్రయాణ వివరాలు బిసిసిఐకి వివరించాడని బిసిసిఐ వర్గాలుచెప్పుతున్నాయి. కోహ్లీ ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో ఆడటంలేదు. టీమ్ మేనేజ్‌మెంట్‌కు విరాట్‌కోహ్లీప్రణాళికలు షెడ్యూలుపై పూర్తిస్థాయి అవగాహన ఉంది. అప్పటికప్పుడు అనుకుని ఆతడు లండన్‌కు వెళ్లలేదు. కోహ్లీ లండన్‌ట్రిప్‌కూడా ప్లాన్‌ప్రకారమే జరిగింది. ఆతడుప్రతి విషయాన్ని బిసిసిఐకి తెలిపాడని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈనెల 15న దక్షిణాఫ్రికాకువెళ్లిన కోహ్లీ నాలుగు శిక్షణా సెషన్స్‌లో పాల్గొన్నాడు. 19న లండన్ వెళ్లాడు. అకనకడ కొన్ని రోజులున్న కోహ్లీ ఇపుడు దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చాడు. సెంచూరియన్ టెస్టు నేపథ్యంలో జట్టుతోపాటు మళ్లీప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటాడని ఆ అధికారి తెలిపాడు. ఇక వనేనడ సిరీస్‌లో గాయపడిన బ్యాటర్ రుతురాజ్‌గైక్వాడ్ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ ఎంపికయ్యాడు. భారత్ ఏజట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఈశ్వరన్ రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తాడు. 26న దక్షిణాఫ్రికా ఏజట్టుతో భారత్ ఏ జట్టు నాలుగురోజుల మానయచ్ ఆరంభం అవుతుంది. రజత్ పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ఆవేశ్‌ఖాన్, రింకూసింగ్‌లను భారత్-ఏ జట్టులోకి తీసుకున్నారు. కుల్‌దీప్‌యాదవ్‌ను బిసిసిఐ విడుదలచేసింది.

ఆట




# ఆసీస్‌పై ఉమన్ ఇండియా టెస్ట్ విక్టరీ

## ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన భారత్

**ముంబయి:** ఇంగ్లండ్‌ను భారీ తేడాతో ఇటీవలే ఓడించిన వుమన్ ఇండియా నరకికెటర్లు మళ్లీ ఆసీస్‌పై తొలిసారి టెస్టుల్లో గెలిచి సత్తా చూపించారు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఏకైక టెస్టు మానయచ్‌ను భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలుచుకుంది. ఆసీస్‌తో తలపడిన 11 టెస్టుల్లో టీమిండియాకిదే తొలి విజయం ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా స్నేహ్‌రాణా నిలిచింది. ఆసీస్‌తోజరిగినేకైక టెస్టులో ఓవర్‌నైట్ 233/5 స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 261 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 75 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ రెండు వికెట్ల నష్టంతోనే విజయాన్ని సాధించింది.

స్మృతి మంధాన 38, జెమీమారోడ్రిగ్స్ 12, క్రీజులో ఉండి గెలిపించారు. షఫాలీ వర్మ నాలుగు, రిచాఘోష్ 13 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లు కిమ్ గార్త్, గార్డెన్ చెరో వికెట్ తీసారు. నాలుగోరోజు ఆటలో రెండో ఇన్నింగ్స్‌లో క్రీజులో పాతుకుపోయిన అన్నాబెల్ సదర్లాండ్‌ను 27 పరుగులవద్ద స్నేహ్‌రాణా ఔట్‌చేసి భారత్‌కు బ్రేక్‌థ్రూ ఇచ్చింది. వెంటనే అలానాకింగ్‌ను డకౌట్‌చేసింది. తర్వాత వచ్చిన జొనాసెన్‌ను 42 బంతుల్లో తొమినమదిపరుగులేచేసి ఔట్ అయింది. చివరిగా రాజేశ్వరి గఔైక్వాడ్ 42 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసింది. జొనాసెన్‌తోపాటు కిమ్‌గార్త్‌నున బౌల్డ్‌చేసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ముగించింది. స్నేహ్‌రాణా తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లురెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసారు. విజయంపై హర్మన్‌ప్రీత్‌కౌర్ మాట్లాడుతూ జట్టులోని ప్రతిసభ్యులు శ్రమించారని, ఆసీస్ విజయంతో చరిత్ర సృష్టించామని, సానుకూల ధృక్పథంతో క్రికెట్‌ను ఆడటంవ ల్ల ఇలాంటి ప్రయోజనాలే వస్తాయని అన్నది. మరీ ఆత్మరక్షణధోరణిలోక్రికెట్ ఆడాలని అనుకోలేదని, మంచి భాగస్వామ్యాలను నిర్మించి స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంచాలని భావించామని, అలాగే సాధించామని, టెస్టుమ్యాచ్ అనేది ప్రతి ఒక్కరి కల అని దానిని నెరవేర్చినందుకు బిసిసిఐకి ధనవయవాదాలనితెలిపింది. సెలక్టర్లుమాకు మద్దతుగా నిలిచారు. టెస్టు క్రికెట్ ఆదరించేందుకు వచ్చిన ప్రతి ఒకనకరికి ధన్యవాదాలు అనికెప్టెన్‌హర్మన్‌ప్రీత్ చెప్పింది.

# ఐఎస్‌పిఎల్ హైదరాబాద్ టీమ్ కొనుగోలుచేసిన రామ్‌చరణ్

**హైదరాబాద్:** స్టార్ హీరో రామ్‌చరణ్ క్రికెట్‌రంగంలోకి ప్రవేశించాడు. ఇండియన్‌స్ట్రీట్‌ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ జట్టును కొనుగోలుచేసాడు. టెన్నిస్ బంతితో ఆడే ఈ ఐఎస్‌పిఎల్ భారత క్రికెట్‌లో తొలి టి10 లీగ్. దీనిలో ఆరు ఫ్రాంచైజీలున్నాయి. ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతానత, శ్రీనగర్, చెన్నై జట్లు తలపడుతున్నాయి. వచ్చే ఏడాదిమార్చి రెండునుంచి 9వరకూ ఐఎస్‌పిఎల్‌జరుగుతుంది. మొత్తం 19 మ్యాచ్‌లు ముంబయిలోనే జరుగుతాయి. హైదరాబాద్ జట్టును సొంతంచేసుకున్నట్లు రామ్‌చరణ్ ఎక్స్ వేదికగా వెల్లడించాడు. ఐఎస్‌పిఎల్ లో హైదరాబాద్ జట్టుకు యజమాని కావడం సంతోషంగా ఉందన్నాడు. ట్యాలెంట్‌నుప్రోతనసహించడంతోపాటు సమాజంలో స్ఫూర్తిని పెంపొందించడం స్ట్రీట్ క్రికెట్‌ను సెలబ్రేట్‌చేసుకోవడం కీలకమని అన్నాడు. లీగ్‌లో భాగం అయ్యేవారు రిజిస్టరుచేసుకోవాలని సూచించాడు. రిజిస్ట్రేషన్‌గడువు జనవరి 14వరకూ ఉంది. ఈ లీగ్‌లోఫ్రాంచైజీల యజమానులు అందరూ సినీ అగ్రహీరోలే. ముంబయి జట్టుకు అమితాబ్, బెంగళూరు జట్టుకు హృతిక్‌రోషన్; జమ్ముకాశ్మీర్ టీమ్‌కు అక్షయ్‌కుమార్‌లు ఉన్నారు. బిసిసిఐ కోశాధికారి అశిష్ షెలార్‌మాట్లాడుతూ ఐఎస్‌పిఎల్ లీగ్‌తో




డైనమిక్ వినోదాత్మకక్రికెట్‌ఫారానమట్‌ను తెరపైకి తీసుకురావడమేకాకుండా అసాధారణ ప్రతిభను వెలికితీస్తుందని అన్నాడు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్రినత మాట్లాడుతూ క్రికెటర్లుతమ కలలు నెరవేర్చుకోడానికి ఇది ఒక మంచి వేదిక అన్నాడు.

# ఆలీస్సా హీలీ క్రీడాస్ఫూర్తికి ఫ్యాన్స్ ఫిదా

**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగిన ఏకైక టెస్టుమ్యాచ్‌లో భారతమహిళల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ జట్టుపై భారత మహిళా జట్టుకు మొట్టమొదటి టెస్టు గెలుపు ఇదే కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 219 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత టీమిండియా తన తొలి ఇన్నింగ్స్‌లో 406 చేసింది. దీనితో భారత్




187 పరుగుల కీలకమైన తొలతి ఇన్నింగ్స్ అధిక్యం లభించింది. 74 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన జట్టు రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. టెస్టు మ్యాచ్‌లో ఆసీస్‌జట్టు ఓటమి పాలయినా ఆ జట్టు కెప్టెన్ ఆలీసా హీలీ మాత్రం తన చర్యలతో అభిమానుల మనసు దోచుకుంది. ట్రోఫీని అందుకున్న భారత జట్టు ఛాంపియన్స్ హోర్డింగ్‌వెనక ఉండి ఫోటోలకు ఫోజులిచినచంది. ఈ క్రమంలో ఆలిస్సా హీలీ ఫోటోగ్రాఫర్ అవతారం ఎత్తింది. భారత జట్టు విన్నింగ్ మూవ్‌మెంట్స్‌ను కెమేరాలో బంధించింది. ఇపుడు ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఓటమి చవిచూసినా ఆలిస్సా హీలీ క్రీడాస్ఫూర్తికి అభిమానులు ఫిదా అయిపోయారు. హీలీపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఇంగ్లండ్‌జట్టు అసిస్టెంట్ కోచ్‌గా కీరన్‌పోలార్డ్


**లండన్:** టి20 ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు కీలకనిర్ణయం ప్రకటించింది. తమ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా వెస్టిండీస్ మాజీ కెప్టెన్ కీరన్‌పొలార్డ్‌ను నియమించింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా జరుగుతున్న నేపథ్యంలో ఈసీబీ తాజా మార్పులుచేసింది. ఇంగ్లండ్ పురుషులజట్టు అసిస్టెంట్‌కోచ్‌గా వెస్టిండీస్‌మాజీ కెప్టెన్ కీరన్‌పొలార్డ్ నియమితులయ్యారని ప్రకటించింది. పొలార్డ్‌కు టి20ల్లో అపారమైన అనుభవం ఉంది. టి20 ప్రపంచకప్ 2012 విజయంలో కీరన్ కీలకంగా నిలిచాడు. టి20ల్లో 600 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. అటువంటి లెజెండరీ క్రికెటర్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇంగ్లండ్




వేల్స్ క్రికెట్‌బోర్డు తెలిపింది. గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన పొలార్డ్‌ప్రస్తుతం ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా పనిచేస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో కోచ్‌గా బాధ్యతలు రావడం ఇదే తొలిసారి. 2007లో దక్షిణానరఫికాతోజరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రంచేసిన పొలార్డ్ 15 ఏళ్లపాటు విండీస్‌తో ఉన్నాడు. 123 వన్డేలు, 101 టి20లు ఆడిన పొలార్డ్ వరుసగా 2706 పరుగులు, 1569 పరుగులుచేసాడు. ఆతడి కెరీర్‌లో మూడు అంతర్జాతీయ సెంచరీలున్నాయి.

# మూడునెలలు రెస్ట్‌లో సూర్యభాయ్!

**న్యూఢిల్లీ:** టీమిండియా టి20 స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ దక్షిణాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. చూడటానికి గాయం చిన్నగానే కనిపించినా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తేలింది. చీలమండలో చీలిక రావడంతో ఎక్కువ రోజులు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. సూర్యకుమార్ కనీసం



రెండుమూడునెలలు క్రికెట్‌కు దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆతడి గాయం మళ్లీ భవిషనయత్తులో ఇబ్బందిపెట్టకుండా ఉండాలంటే కోలుకునేంతవరకూ రెస్ట్‌లో ఉండాలని వైద్యులు చెప్పారు. దీనితో వచ్చేనెలలో ఆఫ్ఘన్‌జట్టుతోజరిగే టి20 సిరీస్‌కు సూర్యకుమార్ దూరం అవుతాడు. వన్డేప్రపంచకప్ 2023 తర్వాత భారత జట్టు ఆసీస్‌తో టి20 సిరీస్ ఆడింది. టీమిండియాలోని సూర్యకుమార్‌యాదవ్ కెప్టెన్‌గా ఉన్నాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ పొట్టిఫారానమట్‌లో సూర్యనే కెప్టెన్. చాసీస్‌పై 4-1తో సిరీస్ గెలిచినభారత్ దక్షిణానరఫికాలోమాత్రం 1-1 తోటి 20 సిరీస్‌ను సమంచేసింది. కాలికి పట్టీవేసుకని చేతికర్ర సాయంతో నడక సాధనచేస్తున్న సూర్య విడియో ఇపుడు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నా. త్వరలోనే కోలుకుంటానని, మరింత బలంగా తిరిగొస్తానని తన ఇన్‌స్టాపోస్టులో రాసాడు.

# విద్యా రుణాలపై బహుపరాక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** మనదేశంలో ఉన్నత విద్య కలను సాకారం చేసుకునేందుకు విద్యా రుణాలు బాగా ఉపయోగపడుతున్నాయి. ఇటీవల కాలంలో ఉన్నత విద్య అనేది చాలా ఖర్చుతో కూడుకున్నదిగా మారింది. ముఖ్యంగా విదేశాల్లో ఉన్నత విద్య అంటే శక్తి మించినదిగా పరిణమించింది. అలాంటి సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు పలు ఫైనాన్షియల్ సంస్థలు అందించే విద్యా రుణాలు కూడా బాగా



ఉపకరిస్తున్నాయి. ఈ రుణాలు ఆర్థిక వారధిగా పనిచేస్తున్నాయి. ఈ లోన్లు సాధారణంగా ట్యూషన్ ఫీజులు 9, వసతి ఖర్చులు, స్టడీ మెటీరియల్‌లు, కోర్సు వ్యవధిలో అయ్యే ఇతర సంబంధిత ఖర్చులను కవర్ చేస్తాయి. అయితే ఇవి పలు నిబంధనలకు లోబడిఉంటాయి. అంత సులభంగా ఇవి మంజూరు కావు. అయితే అర్హత ఉండి, విద్యా సంస్థల నుంచి అవసరమైన పత్రాలు సంపాదించగలిగితే రుణం సులభంగా అందుతుంది. మీరు కనుక ఈ విద్యారుణాన్ని తీసుకోవాలి అని భావిస్తే తప్పనిసరిగా కొన్ని అంశాలను ముందుగా తెలుసుకోవాలి. విద్యా రుణాల ప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి వాటి ప్రాప్యత. వివిధ ఆర్థిక నేపథ్యాల విద్యార్థులు భారతదేశంలో లేదా విదేశాల్లో విద్యను అభ్యసించడానికి ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మంజూరైన లోన్‌మొత్తం కోర్సు ఫీజు, ఆ విద్యా సంస్థకు ఉన్న రేటింగ్స్, దరఖాస్తుదారు ఆర్థిక పరిస్థితుల ఆధా రంగా నిర్ణయిస్తారు. విద్యా రుణాలపై వడ్డీరేట్లు రుణదాత, రుణ మొత్తం, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల ఆధారంగా మారవచ్చు. అనేక బ్యాంకులు పోటీ వడ్డీరేట్లను అందిస్తాయి. కొన్ని పథకాలు విద్యార్థులకు సబ్సిడీ వడ్డీరేట్లను అందిస్తాయి. విద్యా రుణాల చెల్లింపు సాధారణంగా కోర్సు పూర్తయిన తర్వాత ప్రారంభమవుతుంది. కొంత మంది రుణదాతలు గ్రేస్ పీరియడ్‌ను అందిస్తారు. రుణ గ్రహీతలు తిరిగి చెల్లింపులు ప్రారంభించే ముందు ఉపాధిని పొందేందుకు వీలు కల్పిస్తారు. రీపేమెంట్ పదవీకాలం అనేక సంవత్సరాల పాటు పొడిగించవచ్చు. విద్యార్థుల విద్య తర్వాత వారి ఆర్థిక నిర్వహణలో సౌలభ్యాన్ని అందిస్తుంది. అలాగే కొంతకాలం మారటోరియం పీరియడ్ కూడా ఉంటుంది. సాధారణంగా విద్యా రుణాన్ని తిరిగిచెల్లించే వ్యవధి 15 యేళ్ల వరకూ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత మరో 12నెలల పాటు మారటోరియం పీరియడ్ ఇస్తారు. ఒకవేళ మీరు కోర్సు పూర్తయిన తర్వాత కూడా సరైన ఉపాధి లభించకపోతే మారటోరియ వ్యవధిని కూడా పొడిగించే అవకాశం ఉంది. కేవలం విద్యార్థి అవసరాలు, ఆర్థిక అవసరాలకు మాత్రమే కాక విద్యా రుణంతో అనేక ప్రయో జనాలు ఉన్నాయి. మీరు మీ ఎడ్యుకేషన్ లోన్‌ని తిరిగి చెల్లించడం కోసం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఇ కింద మినహాయింపు పొందుతారు. మీ ఎడ్యు కేషన్ లోన్‌పై చెల్లించే వడ్డీపై పరిమితి లేకుండా మీరు తిరిగి చెల్లించడం ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. విద్యార్థి తల్లిదండ్రులు రుణం తీసుకున్నట్లయితే, వారు పన్ను మినహాయింపునకు అర్హులు. అయితే బ్యాంకు లేదా నాన్-బ్యాంకు సంస్థ వంటి ధ్రువీకరించబడిన రుణ సంస్థ నుంచి తీసుకున్నరుణాలపై మాత్రమే ఈ మినహాయింపు అందుబాటులో ఉంటుంది. కుటుంబం, స్నేహితులు లేదా కార్యాలయం నుంచి రుణం తీసుకున్నట్లయితే, ఎటువంటి మినహాయింపు ఉండదు.

# జిడిపితో పోలిస్తే అప్పుల్లో కూరుకుపోయిన చైనా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందిన చైనా క్రమంగా అప్పుల్లో కూరుకుపోతోందా అంటే ఎకనమిక్స్ గణాంకాలు అవుననే చెబుతున్నాయి. ఇదే బాటలో పలు స్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక్కడ సంతోషించాల్సి న విషయం ఏంటంటే, వృద్ధి తిరిగి పుంజుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా సగటు ప్రజారుణం కొంతమేర తగ్గింది. ఈ విషయంలో ద్రవ్యోల్బణం కూడా కీలక పాత్ర పోషించిందనే చెప్పాలి. కొన్ని పన్ను రాబడులను పెంచడం ద్వారా రుణం-జిడిపి మధ్య నిష్పత్తిని తగ్గించడంలో సాయపడింది. అంతర్జాతీయద్రవ్యనిధి (ఐఎంఎఫ్), బ్రిటన్, ఇటలీ, స్పెయిన్ వంటి యూరప్‌లోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు 2021 నుంచి తమ రుణ-జిడిపి నిష్పత్తిలో 6 నుంచి 7శాతం క్షీణతను చూపుతున్నాయి. అధ్యయనం నిర్వ

అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉండడం విశేషం. కరోనా మహమ్మారి సంక్షోభం సమయంలో ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా తీసుకున్న చర్యలు ప్రపంచం మొత్తాన్ని అప్పుల్లో పడేశాయి. ప్రభుత్వ రుణాల స్థాయి విపరీతంగా పెరిగింది. అంతేకాకుండా అభివృద్ధి చెందిన అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు 2021 నాటికి వాటి స్థూల జాతీయోత్పత్తిలో 100 శాతానికి పైగా ప్రభుత్వ రుణాలు కలిగి ఉండడం పరి ట్రేడింగ్ ఎకనమిక్స్ గణాంకాల ప్రకారం, 2021లో అమెరికాలో ప్రభుత్వ రుణాల




స్థాయి జిడిపిలో 128 శాతంగా ఉంది. ఈ యేడాది చివరి నాటికి అది 5శాతం పెరిగి జిడిపిలో 133 శాతంగా ఉంటుందని అంచనా. జర్మనీ, హించిన కాలంలో చైనా, ఇండియా, అమెరికా, జపాన్‌లో రుణం-జిడిపి మధ్య నిష్పత్తి పెరిగినట్లు గుర్తించారు. సంక్షేమం, సాంకేతిక పురోగతి పర్యాయపదంగా ఉండే జపాన్ అత్యంత రుణగ్రస్థ దేశమైన వెనిజులా తర్వాతి స్థానంలో నిలిచింది. ఈ యేడాది దాని జిడిపి 263 శాతానికి చేరుతుందని అంచనా. అంటే ఈ పెరుగుదల రెండేళ్లలో మూడు శాతమన్న మాట.

# ఆరేళ్లలో 40శాతం ఈవీలు

**ముంబై, డిసెంబరు 24:** దేశీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్ దిశ మార్చుకోవడానికి సిద్ధంగా ఉందని ఒక నివేదిక వెల్లడించింది. బ్లూమ్ వెంచర్స్ సహకారంతో బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్ రిపోర్టు 2023 ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ గణనీయ వృద్ధికి సిద్ధంగా ఉంది. ఈవీ వాటా ప్రస్తుతం 5శాతం నుంచి 2030 నాటికి 40శాతానికిపైగా చొచ్చుకుపోయే అవకాశం ఉంది. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు రెండింటిలోనూ 45శాతానికిపైగా బలమైన స్వీకరణ ద్వారా ఈవీ రంగం వృద్ధి చెందుతుంది. కార్ల విస్తృతి 20శాతానికిపైగా పెరుగుతుంది. ఈ అంచనాలను చేరుకోవడానికి కొత్త ఉత్పత్తుల అభివృద్ధి, పంపిణీ, కస్టమర్ల సెగ్మెంట్ ప్రాధాన్యత, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ఛార్జింగ్ మౌలిక వసతుల అంశాల్లో అనేక నిర్మాణాత్మక సవాళ్లను పరిష్కరించాల్సి న అవసరం ఉంది' అని వివరించింది. ప్రస్తుతం ఉన్న 5శాతం నుంచి 2030 నాటికి 45శాతానికిపైగా ఎలక్ట్రిక్ టూ వీలర్ మార్కెట్ చొచ్చుకుపోవచ్చు. ఈవీ తయారీ కంపెనీలు మధ్యస్థాయి మోడళ్లను అభివృద్ధి చేయడం ద్వారా స్కూటర్ల విభాగంలో 50శాతానికిపైగా వాటా కైవసం చేసుకోవచ్చు. అలాగే అద్భుతమైన ఎంట్రీ-లెవల్ ఈ-మోటార్ సైకిళ్లను ప్రవేశపెట్టాలి. త్రిచక్ర వాహన మార్కెట్ ఈవీల వైపు స్థిరంగా మారుతున్న ఈ సమయంలో మోడళ్లు సిఎన్‌జి వాహనాలతో సరితూగాల్సి ఉంటుంది.



## వాణిజ్యం

# ఆర్థిక, సైబర్ నేరాల్లో ఈ నగరాలే టాప్

**ముంబై, డిసెంబరు 24:** సాంకేతికత విరివిగా అందుబాటులోకి వస్తున్న కొద్దీ, టెక్నాలజీని ఉపయోగించి మోసాలకు పాల్పడే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల్లో ఈ తరహా ఆర్థిక నేరాలు ఎక్కువగా నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మెట్రో సిటీల్లోని ప్రజలే టార్గెట్‌గా ఆయా ముఠాలు పుట్టుకొస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఫైనాన్షియల్ క్రైమ్స్ విపరీతంగా పెరిగిపోతున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తెలిపింది. 2022లో మొత్తం 6,960 ఆర్థిక నేరాలతో ముంబైలో టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. 2021లో 2,883గా నమోదైన సైబర్ నేరాలు, గతేడాది 4,724కి పెరిగినట్లు ప్రకటించింది. ఇక ముంబై తర్వాత 2022లో అత్యధిక ఆర్థిక నేరాల కేసులు హైదరాబాద్‌లో నమోదైనట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. 6వేల 15 కేసులతో భాగ్యనగరం రెండో స్థానంలో నిలవగా, 5,007తో దేశ రాజధాని ఢిల్లీ మూడో స్థానంలో ఉందని తెలిపింది. ముంబైలో నమోదైన ఆర్థిక నేరాల కేసుల్లో దాదాపు 5 వేలకుపైగా ఫోర్జరీ, చీటింగ్ వంటి విశ్వాస ఉల్లంఘనకు సంబంధించినవే అని నివేదిక స్పష్టం చేసింది. సైబర్ నేరాల విషయా నికి వస్తే మహారాష్ట్ర నాలుగో స్థానానికి




పరిమి తం కాగా, మన తెలుగు రాష్ట్రం తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఒక్క ఆన్‌లైన్ సైబర్ క్రైమ్ విభాగంలోనే 15,297 కేసుల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. 12,556 కేసులతో కర్ణాటక, 10,117తో ఉత్తరప్రదేశ్ తదనంతర స్థానాల్లో ఉన్నాయి.

# సెకండరీ మార్కెట్ మోసాలకు సెబి చెక్..

**ముంబై, డిసెంబరు 24:** ఇన్వెస్టర్ల అనుభవాన్ని మెరుగుపరచేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఎప్పుడూ ముందుంటుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఉన్న నిబంధనలను మారుస్తూ, కొత్త రూల్స్‌ను ప్రవేశపెడుతూ ఉంటుంది. తాజాగా ప్రైమరీ మార్కెట్లోని ఓ కీలక సదుపాయాన్ని సెకండరీ మార్కెట్‌కు కూడా వర్తింపచేసేందుకు సిద్ధమవుతోంది. పెట్టుబడిదారుల సొమ్ము దుర్వినియోగం కాకుండా కాపాడేందుకు సెకండరీ మార్కెట్లో ట్రేడింగ్ కోసం ఎఎస్‌బిఎ సదుపాయాన్ని కల్పించాలని సెబి భావిస్తోంది. జనవరి లేదా ఫిబ్రవరి నుంచి దీన్ని అమలు చేయనున్నట్లు సంస్థ చీఫ్ మధబి పూరీ బుచ్ తెలిపారు. తద్వారా స్టాక్స్ కేటాయింపు పూర్తయినప్పుడు మాత్రమే పెట్టుబడిదారుల ఫండ్ వారి ఖాతా నుంచి బదిలీ అవుతుందన్నారు. దీని ప్రకారం స్టాక్స్ అల్లకేషన్ జరిగే వరకు నిధులు క్లయింట్స్ ఖాతాలోనే ఉంటాయి. క్లియరింగ్ కార్పొరేషన్ సదరు అమౌంట్‌ను బ్లాక్ చేస్తుంది. ట్రాన్సాక్షన్




పూర్తియిన తర్వాతే వాటిని రిలీజ్ చేస్తుంది. తద్వారా నిధులను, సెక్యూరిటీలను క్లయింటే స్వయంగా నిర్వహించుకోవాల్సి న అవసరం ఉండదు. సెక్యూరిటీల మొత్తం క్లియరింగ్ కార్పొరేషన్ హ్యాండిల్ చేస్తుంది. దీంతో మోసాలకు కూడా అడ్డుకట్ట వేసే అవకాశం లభిస్తుంది. ఈ సదుపాయం అమలు వల్ల యేటా పెట్టుబడిదారులకు 3,500 కోట్ల వరకు ఆదా అవుతాయని సెబి చీఫ్ భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు మార్చి 2024 నాటికి అదే రోజు ట్రేడ్ సెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు రెగ్యులేటర్ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే టిప్లస్2గా ఉన్న టైమ్ లైన్‌ను టిప్లస్ 1కు తగ్గించగా, రానున్న రోజుల్లో ట్రేడింగ్ రోజునే సెటిల్‌మెంట్ చేసే పద్ధతిని అమలుచేయనున్నట్లు స్పష్టంచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba,